శ్రీ

భగవద్గీత. రెండవ అధ్యాయము.

సాంఖ్యయోగము

ఇది

బళ్ళారిలోని ఉపాధ్యాయుండగు

బి. ఏ. బ్రహ్మశ్రీ గోటూరు శ్రీనివాసరావుగారిచే

రచియింపఁబడినది.

కె. సుబ్రహ్మణ్యరావుచే

ప్రకటింపఁబడినది.

మొదటికూర్పు.

బళ్ళారి.

ఆంధ్రముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1925.

Registered Copy--Right.

వెల రు. 0—12—0

శ్రీ

భగవద్గీత. రెండవ అధ్యాయము

సాంఖ్యయోగము

మొదటి యధ్యాయములో నర్జునునకు గలిగిన విషాదమున్ను విషాద కారణములున్ను తెలుపబడియున్నవి. అర్జునుడు దుఃఖించిన విషయము ధర్మ సమ్మతముగ నుండలేదని తెలుపుటకు నర్జునుని దుఃఖము దేశక్షేమ భంగమనుటకు గల కారణములు సైతము వివరింపబడినవి. ఈ రెండవ యధ్యాయములో భగవంతుడు అర్జునుని విషాదము పనికిరానిదనిన్ని, యది యజ్ఞాన జనితఫలమనిన్ని తెలుపుచు మనుష్యుడాచరింపతగిన విధ్యుక్తకర్మముల విషయమున్ను, ప్రపంచమునం బుట్టిన ప్రతియొకమనుష్యుడు వహింపదగిన భారమెట్లు దించికొనదగిన విషయ మునుగూర్చిన్ని స్పష్టముగ బోధించుచున్నాడు. విధ్యుక్తకర్మమును బోధించుటలో భగవంతుడు ప్రారంభమునందే వేదాంతమునందుం దెలిసికొనుటకు కష్టతమమగు సాంఖ్యయోగమును బోధించుచున్నాడు. దేహము నశ్వరమనిన్ని, దేహి నిత్యుడనిన్ని, దేహికి పునర్జన్మము కలదనిన్ని, దుర్విజ్ఞేయ విషయములు బోధించినాడు. అర్జునుడు దుఃఖించుచు మనమొంతే కలతచెందియుండినకాలమున భగవంతుడిట్టి దుష్కర వేదాంతవిషయమును బోధించుట చిత్రముగనున్నదని కొందరు తలంతురు కాబోలు. ఇందు చిత్రమేమియును లేదు. స్వాభావిక హింసకు నర్జునుడు భయపడెనుగదా? హింసాకర్మమందేమియును లేదనిన్ని, యెవరును చావరనిన్ని, చచ్చునది మాంసమయ శరీరమగునుగాని యాత్మకాదనిన్ని, యది యన్నటికిన్ని చావదనిన్ని, యట్టిభీతి నందవలదనిన్ని బోధించుట యత్యావశ్యకమయ్యెను గావున నిదియేమి యొకవిచిత్రముకాదు. ఈరీతిగ ప్రాణహింస, యొకహింసకాదని భగవంతుడాచరించిన బోధనవలన జను లొకరినొకరు చంపుటవలని పాతకము లేదనితలంచి హింసాకర్మము స్వేచ్ఛగా నొనరింతురని యాక్షేపణము పొడగును. ఆ యాక్షేపణము వచ్చుటకు మార్గములేదు. ధర్మవిధ్యుక్తకర్మము కడు ప్రాముఖ్యమైయుండి యట్టి కర్మ మొనరించుటయందు గలుగు హింస పాపహేతువు కాదని బోధింపబడినది. గనుక గీతలో భగవంతుడు [illegible]

నీయముగ నున్నది. ఈయధ్యాయమున భగవంతుఁడు "తత్త్వమసి" యను వాక్యములోని "తత్ - త్వం - అసి," యను శబ్దార్థము విమిడించి త్వం పదార్థవివేచన 2లా 6 వఱకు విస్తరించిచెప్పినాడనిన్ని తత్ పదార్థవిచారము 7-లా 12 యధ్యాయములలో విస్తరించినాడనిన్ని అసి, పదార్థవిచారము 13-లా18-వ యధ్యాయములలో విస్తరింపఁబడినదనిన్ని మధుసూదన సరస్వతులవారు తమభాష్యములో వ్రాసినారు. ఇది కేవలకాల్పికము. ఇందుజ్ఞానమూలక భక్తిప్రధాన కర్మయోగమె కృటియేముఖ్యముగఁ దెలుపఁబడినది. కావుననే ప్రారంభమున జ్ఞానవిషయము సూక్ష్మముగ సాంఖ్యయోగ నామమునఁ దెలుపఁబడినది. ఈ యంశములు జ్ఞప్తిలో నుంచికొని మనమీ రెండవయధ్యాయమును గుఱించి ముచ్చటింతము. సంజయుఁడు ప్రథమాధ్యాయమునందలి వార్త ధృతరాష్ట్రునకుఁ దెలిపినపిదప ధృతరాష్ట్రుఁడు ముందేమిజరిగెనని సంజయునిఁ బ్రశ్నించెను. సంజయుఁడు ముందు జరిగినవార్త తెలుపుచున్నాఁడు.

1 " తంతథా కృపయావిష్ట మశ్రుపూర్ణాకులేక్షణమ్,
" విషీద న్త మిదం వాక్య ముమాచ మధుసూదనః.

అట్లు దయతోఁగూడినవాఁడయి కన్నీటితో నిండి వ్యాకులములగు కన్నులుగలవాఁడయి దుఃఖించుచున్న యా యర్జునునితో శ్రీ కృష్ణభగవంతుఁడిట్లనియె.

2 " కుత స్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్,
" అనార్య జుష్ట మస్వర్గ్య మకీర్తి కర మర్జున.

3 " క్లైబ్యం మాస్మ గమః పార్థ నైతత్త్వ య్యుప పద్యతే,
" క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప.

అర్జునా! ఇట్టి విషమమగు సమయములో నజ్ఞానులకుఁ గలుగునట్టిదియు, స్వర్గమునకు దూరమగునదియు, నపకీర్తి హేతువగునదియు నగు నట్టి దుఃఖము నీ కెట్లువచ్చినది? భయపడకుము. తగదీభీతి. నీచమగు హృదయ దౌర్బల్యమును విడిచి యుద్ధమొనరింపలెమ్మా. భగవంతుని పై వచనములకు నర్జునుఁడు సమాధానపడక యీరీతిగఁ బలికెను.

4 " కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణంచ మధుసూదన,
" ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హా వరిసూదన.

27105

మధుసూదనా! పూజార్హులగు భీష్మాచార్యులను, ద్రోణాచార్యులను, యుద్ధమొనరించునపుడు నేనెటు వారిని బాణములతోఁ గొట్టుదును? ఈ శ్లోకార్థమును జక్కఁగాఁ గమనింపుడి. ప్రథమాధ్యాయమున నర్జునుఁడు తాను యుద్ధము వదలుటకు గారణము (1) బంధునాశనానంతరము తాననుభవింపఁదగిన ఐహిక సుఖము లెవ్వియు నుండవనిన్ని (2) స్వజన సంహారము చేఁదనకుఁ బాతకమగు ననిన్ని [3] జనసంహారమునఁగుల క్షయమగుననిన్ని [4] కులక్షయమున వర్ణసంకర మగుననిన్ని తెలిపెను. పై కారణములువిని భగవంతుఁడా కారణములు హృదయదౌర్బల్యమునుండి కలుగు క్షుద్రకారణములని నిందించినదివిని యర్జునుఁడు వేఱొక కారణమీ శ్లోకమునఁ జూపినాఁడు. అది యెద్దియన, భీష్మద్రోణులు గొప్పవారు, పూజార్హులు, గౌరవింపదగినవారు. చిన్నతనమునుండి తన్నుఁ బెంచి పెద్ద చేసినవారు, విద్యాగురువులు. తనకు నీతిగ నుపకృతి యొనర్చినవారికి నపకృతిఁ దలంచి యగౌరవబుద్ధిచే నెదిరించి బాణములతోఁ గొట్టుట ధర్మ[illegible]లగునని ప్రశ్నించి మఱల నీతిగఁ బలుకుచున్నాఁడు.

5. గురూనహత్వాహిమహానుభావాన్। శ్రేయోభోక్తుం భైక్షమపీహలోకే
హత్వార్థకామాంస్తు గురూనిహైవ భుంజీయభోగాన్రుధిర ప్రదిగ్ధాన్ ॥

6. నచైతద్విద్మః కతరన్నోగరీయో యద్వాజయేమ యదివా నో జయేయుః।
యానేవహత్వా నజిజీ విషామస్తేవ స్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః॥

7. కార్పణ్యదోషోపహత స్వభావః।పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢ చేతాః।
యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే శిష్యస్తేఽహం శాధి మాంత్వాం
ప్రపన్నమ్॥

8. నహిప్రపశ్యామిమమాపనుద్యా ద్యచ్ఛోకముచ్ఛోషణ మింద్రియా
ణామ్ । అవాప్యభూమా వసపత్నమృద్ధం । రాజ్యంసురాణామపిచాధి
పత్యం ॥

మహానుభావులయిన గురువులను జంపుటకంటె నీలోకమందు బిచ్చమెత్తికొని భుజించుటయైనను మేలుగదా? అట్లుండఁగా నర్థకామములకుగాను గురువులను జంపి నెత్తురుతోఁ దడిసిన భోగముల ననుభవింపఁగలనా? ఇంతేగాక యుద్ధము చేయుటకు పూని వారిని మనమే జయింతుమో, వారు మనలనే జయింతురో?

క్షించేయుచున్నదియో తెలిసికొనలేకున్నాను. ఎదురుగానుండి ప్రకాశించుచున్న ధార్త
దుర్యోధనాదులు నా యెదుటవచ్చి నిలిచినారు. కృపణత్వదోషముచే నా స్వభావ
మంతయును మారిపోయినది. ధర్మసమ్మూఢచిత్తుండనై నిన్నడుగుచున్నాను. వీరి
నిఁజంపుట మంచిదియా? మానుట మంచిదియా? ఇందేదిమేలో నిశ్చయముగాఁ
జెప్పుము. నేను నీకు శిష్యుఁడను. నిన్ను శరణుఁబొచ్చితిని నన్ను రక్షింపుము. ఈ
భూలోకములో శత్రువులులేనట్టి సమృద్ధియగు రాజ్యమును, దేవలోకాధిపత్య
మును బొందినను నా యింద్రియములను శోషింపఁజేయు దుఃఖమును బోఁగొట్టు
వస్తువు నా కేదియు గనపడలేదు. పై నాలుగుశ్లోకముల యర్థమును యోచింప నర్జు
నుఁడు గురువులనుఁజంపి రాజ్యముసాధించి యా రక్తసిక్త రాజ్యానుభవమును
దానుభవింపఁజాలనని తెలుపుటయగాక తాను సన్న్యాసియై బిచ్చమెత్తుకొని
తినుట సుఖమను ధర్మవిరుద్ధపుమాట పలికెను. ఇంతయగాక జయాపజయముల
నిర్ధారణమైనను తెలియక డోలాయమాన చిత్తుఁడయ్యెను. అర్జునుఁడు మనసునఁ
జీకాకుపడి ధర్మసమ్మూఢ చేతస్కుఁడయి కర్తవ్యంబుదోపక, కృష్ణా! నీకు శిష్యుఁ
డను నీ శరణుఁ జొచ్చితిని, నా మనమేమో దేవేంద్రపదవినైనను కూరింపదు,
నన్నేరీతి నీ కష్టమునుండి రక్షించెదవో నీ భారమని వేఁడికొనెను. ఇచట నర్జు
నుఁడు గురుశిష్యన్యాయమనుసరించినను తన మనమునందుంటిన యభిప్రాయము
వెల్లడించుచువచ్చెను. ఈ విషయముఁ గీతలోఁ జక్కఁగ గనపడును. గురుశిష్య
న్యాయము మనవారనుకొనురీతిగను నంతకఠినముగను నిండులేదు. గురువుల
వారేమి బోధించినను దానికి మాఱుపలుకక యంగీకరింపవలెనను నియమలేదు. ఏ
మనిన శిష్యుఁడగువాఁడు గర్వించి గురువును ధిక్కరింపఁబూని పనికిమాలిన ప్రశ్న
లు వేయఁగూడదని తాత్పర్యము. గీతలో నర్జునుఁడు కృష్ణునిఁ బ్రశ్నించిన దాని
కంటెను హెచ్చుగ వాసిష్ఠరామాయణమున శ్రీ రాములు వసిష్ఠునిఁ బ్రశ్నించినారు.
బోధపడనివిషయము శిష్యుఁడు మరల మరలఁ బ్రశ్నించి గురువులతో సమాధాన
మొందవలెననియే పూర్వాచారము.

9 "ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతప,
"న యోత్స్య ఇతి గోవిన్దముక్త్వా తూష్ణీం బభూవ హ.

ధృతరాష్ట్ర మహీపాలా! అర్జునుఁడీరీతి కృష్ణునితోఁ బలికి యుద్ధము
చేయులేనని మౌనమువహించి యూరకుండెనని సంజయుఁడు తెలిపెను. ముందేమి

జరిగెడి కృష్ణార్జున సంవాదము సంజయుండు చెప్పుచుండెను. వారిరువురికి జరిగిన సంభాషణము వివరముగా తెలుపుచున్నాడు.

10 "తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత,
సేనయోరుభయోర్మధ్యే విషీదంత మిదం వచః."

ధృతరాష్ట్రా! రెండు సేనల నడుమను దుఃఖించుచున్న యర్జునుని జూచి ప్రసన్నవదనుడై భగవంతుండీ రీతిగా పలికెను. అర్జునుని మాటలను వాని దుఃఖమును జూచి ధర్మసూక్ష్మములు తెలియక యర్జునుండీ రీతిగా దుఃఖించుచున్నాడని శ్రీకృష్ణుడెరిగెను. ఆ భగవంతుని శిష్యుడగుదునని యర్జునుడు శరణాగతుడై శ్రీకృష్ణునియుపదేశమును వినుటకు సిద్ధముగ నుండెను. భావము. గురువుల ప్రసన్నముఖభావము శిష్యుని బుద్ధి వికాసమునకు కారణము. గురువు ప్రసన్నముఖము గలిగి శిష్యునకు బోధించుచుండినచో శిష్యుడు తనకున్న సందేహములను గురించి ప్రశ్నించి తెలిసికొనును. అటు కానిచో గురువు ప్రశ్నింపనీయని యెడల సంశయములు తీర్చుకొనక పోవుటయే కాక గురువులు బోధించు విషయము శిష్యునకు బోధపడకయుండును. శ్రీకృష్ణుండట్టి గురువుగాన ప్రసన్నముఖభావముగలవాడై యర్జునుని మనమును తన వైపునకు త్రిప్పుకొని వేదాంతమునందు కష్టతమమగు నాత్మయోగము సాంఖ్యయోగమను నామమున బోధింప మొదలిడెను. ఆత్మయోగములో "తత్త్వమసి" యని యనిపించుకొనునంతటి జ్ఞానమును సాధించుట కష్టతమము. ఆత్మవిచారము, త్వం పదార్థవిచారము.

పరబ్రహ్మవిచారము తత్పదార్థవిచారము

పై రెండు పదార్థముల సంపూర్ణజ్ఞానము గలిగిన పిదప నీగురువు "తత్త్వమసి" యని శిష్యుని నాశీర్వదించును. భగవంతుండిపుడర్జునునకు బోధింపబోవునది త్వంపదార్థ విచారము. త్వంపదార్థము శాశ్వతముగనుండునదనియు చావు లేనిదనియు జావనిమానవులు వ్యవహరించునది మానవదేహమునకు నన్వయించును గాని యాత్మకు నన్వయింపదనియు యాత్మకు శరీరము ఉపాధిగ నుండగా నాశ్రయభూతముగనుండి యొక యాశ్రయము జీర్ణించినచో యాత్మదానిని మాని సిద్ధపడినపుడొక యుపాధిని జేరుననియు నీ సాంఖ్యయోగము యొక్క సారాంశ

తత్పదార్థము సాత్వికమాయాశబలిత బ్రహ్మము. త్వంపదార్థము తామసికావిద్యా సంకలితమగుజీవి. ఈజీవికే స్థూల శరీరమాశ్రయస్థానము.

ఈ రెండవయధ్యాయమంతయు సాంఖ్యము కాదు 11-వ శ్లోకము నుండి "స్వధర్మమపిచావేక్ష్య" యను 31 వ శ్లోకము వఱకు గల శ్లోకార్థములే సాంఖ్యోపదేశములు గలవి. మిగత శ్లోకములు సాంఖ్యమునకు సాధనములగు కర్మోపదేశములు. తత్వనిరూపణమేది భగవంతునిచేఁ జేయఁబడినదో యది సాంఖ్యము; తద్విషయమయినబుద్ధి యనఁగా నాత్మ, యకర్త యనుబుద్ధి సాంఖ్యబుద్ధి. అది యే జ్ఞానులకుపచిత మగునో వారు సాంఖ్యులు. సంఖ్యయనఁగా వేదప్రోక్తమైన సమ్యక్ జ్ఞానము. దానిచే దెలుపఁబడినది, యే తత్వమో యది సాంఖ్యము. ఆత్మ కూటస్థుఁడు. షాడ్భావవికారములు లేనివాఁడని యెన్నుబుద్ధి సాంఖ్యబుద్ధి. ఆబుద్ధియం దాసక్తులగు వారుసాంఖ్యులు. ఈ యర్థము సామాన్యముగ సన్యాసుల కన్వయించునని కొందఱర్థము చేయుదురు. సాంఖ్యబుద్ధి సంపూర్ణముగఁ గుదిరిన వారియందు యోగబుద్ధి సంభవింపదు. యోగబుద్ధ్యాశ్రయమైనది కర్మనిష్ఠ. యోగబుద్ధిని నివర్తించునది సంపూర్ణతమమైనసాంఖ్యబుద్ధి. కావున వట్టి బుద్ధి భ్రాంతి గలుగింపక మునుపే, ఆత్మదేహాది,వ్యతిరిక్తుఁడను విశ్వాసముతో ధర్మాధర్మములను వివేచించి యీశ్వరారాధనరూపమగు కర్మముచే పురుషుఁడాత్మను సంధానము కొఱకు యుక్తుఁడే యోగ్యుఁడగు చున్నాఁడని యోగశబ్దము కొన్ని సమయములందుపయుక్తపడినది. అనగా మోక్షసిద్ధికొఱకు శాస్త్రోక్తధర్మములనుష్ఠించుట యోగమని యర్థము. ఈ యోగశబ్దము గీతలోఁ బ్రతియొకయధ్యాయము విషయమునకు జంటింపఁబడినది ప్రస్తుతోపన్యాసమునకు జ్ఞానకర్మ యోగములే మనకుఁ గావలసినవి. జ్ఞానయోగమనఁగా? జ్ఞానమే యోగము. ఈజ్ఞానయోగమున సాంఖ్యులు బ్రహ్మముతోఁ దాదాత్మ్యతను బొందుచున్నారు, దీనినే "జ్ఞానయోగేనసాంఖ్యానాం" యని భగవంతుఁడు నిరూపించినాఁడు. ఇఁక యోగబుద్ధ్యాశ్రయముకర్మనిష్ఠ. కర్మయోగమనఁగా, కర్మమే యోగము. కర్మమనునది యే యోగము. ఈకర్మము చేఁజిత్తశుద్ధియు యతద్వారా మోక్షహేతు వగు జ్ఞానమునకుఁ బురుషుఁడు యుక్తుఁడే యోగ్యుఁడగుచున్నాఁడు కావుననే "కర్మయోగేనయోగినాం" భగవంతుఁడు నిరూపించినాఁడు. జ్ఞానబుద్ధి కర్మబుద్ధియని విభజింపఁబడినవి. జ్ఞానబుద్ధి కలవాఁడాత్మకు నేకత్వము నకర్తృత్వము నభోక్తృత్వము నాపాదించును. కర్మబుద్ధికలవాఁ

డాత్మకును నేకత్వమును కర్తృత్వ భోక్తృత్వములు నాపాదించును. కావుననీ రెండు బుద్ధులు మనుజునందేక కాలమున సంభవింపవు. భిన్నావస్థలందు సంభవింపనగునని యనేకులమతము. మఱియొక చోట నీ సాంఖ్యశబ్దవిచారము చేయఁబడినది. "బ్రహ్మవిదులగు ఋషులచే సమ్యక్ ఖ్యాయతే" చక్కఁగాఁ బఠింపఁబడినది సాంఖ్యము. సంఖ్య యనఁగాఁ "బరవిద్య" ఆ సంఖ్యచే నిర్విశేషపరబ్రహ్మమును దెలియువారు సాంఖ్యులు. ఈ సాంఖ్యమహామహుఁనకు నాశ్రయణీయముఁగాని యారురుక్షువులకుఁ గాదు. నీవారురుక్షువు కావుననీ కా సాంఖ్యబుద్ధిపనరదు, అని మఱియొకస్థలమునఁ జెప్పఁబడినది. శ్రీమధ్వాచార్యులవారు సాంఖ్యార్థ మీరీతిఁ వచించిరి. "శుద్ధాత్మతత్త్వ విజ్ఞానం సాంఖ్యమిత్యభిధీయతే" యనినాడు యోగమనఁగా నుపాయము శుద్ధాత్మతత్త్వవిజ్ఞానమునందెడి నుపాయము సాంఖ్యయోగము. అయుపాయమే కర్మయోగము. దీనినుండి గ్రహింపఁదగినదేమనఁగా ప్రతిమనుజునందును మోక్షాపేక్ష యనునది సామాన్యము. ఆమోక్షమార్జించుటకు సాంఖ్యులకు జ్ఞానమే సాధనము. యోగులకు జ్ఞానయుక్త కర్మాచరణము సాధనము. యోగులు కర్మాచరణములాచరించి చిత్తశుద్ధిఁగాంచిన పిదపనే సాంఖ్యబుద్ధి వారికిఁ గుదురునది. కర్మాచరణము లాచరింపకనే సాంఖ్యబుద్ధి కలుగుట యదుర్లభము. సనక సనందన సనత్కుమార సనత్సుజాత శుకాదులకుఁ బ్రారంభమునందే సాంఖ్యబుద్ధి కలుగుట దైవమహిమచే నుండును. మరీచ్యాది బ్రహ్మలకు సైతము కర్మాచరణమే మోక్షమందుఁ బ్రథమసోపానము. సర్వకర్మ సన్న్యాసమనునది సాంఖ్యబుద్ధి చక్కఁగఁగుదిరి స్థితప్రజ్ఞులయి తితిక్షుత్వము సాధించినవారికి సాధ్యమగునుగాని యితరులకు నసాధ్యము. ఇఁక యోగులకుఁ గర్మాచరణమే ప్రాముఖ్యమైనయనఁ కర్మాచరణముచేఁ చిత్తశుద్ధిగలుగును. ఎటులనిన:—సకల సంకల్ప వికల్పములకు మానసము మూలస్థానమయినది. ధర్మార్థ కామ మోక్షాపేక్ష ఉద్భవించునది మానసక్షేత్రమునందేను. కామ క్రోధ లోభ మోహ మదమత్సరాదులను శత్రుషడ్వర్గము పుట్టునది యాస్థలమేను. అనఁగా సద్భావనలకును దుష్టభావనలకును స్థానముగ మానసక్షేత్ర మేర్పడినది. సద్విషయ దుర్విషయము లింద్రియప్రేరితములయి సుఖదుఃఖములు కలిగించుచుండు కారణంబున బుద్ధికిఁ జాంచల్యమొనఁగూడును. అటులుండునపుడు కర్మాచరణము లెటుల చిత్తస్థైర్యములకుఁ గారణములగునని యడుగ

నగును. మనుజుఁడైహికసుఖములనుగాని స్వర్గసుఖములనుగాని పొందవలెనను స్థిరసంకల్పుఁడయి కర్మాచరణము లొనర్చునపుడు మానసమును, దదాచరణ విషయమునందేయుంచి, బిగఁబట్టి, యితరవిషయములదారిఁ బ్రోకనివ్వఁడు. ఇదియే దీక్షయని మనము వాడికొనునది. స్థిరసంకల్పుఁడయి కర్మాచరణము లాచరించినపుడరిషడ్వర్గముల ప్రాబల్యము తగ్గును. అటులనే కొంతకాల మలవాటయినపిదపఁ గామక్రోధలోభాదుల శక్తితగ్గి మఱికొంతకాలమునకు నగపడకపోవును. అపుడు మానసము పవిత్రతఁగాంచి ధర్మక్షేత్రమగును. బుద్ధివికసించును. సాంఖ్యబుద్ధియను బీజంబు స్థాపింపఁదగినదియగును. జయమార్జింపవలెనని స్థిరసంకల్పుఁడయి యొక కార్య మొనర్పఁబూనినపుడు మానస మక్కార్యమునందే లీనమయి బాహ్యప్రపంచమేమఱచిపోవును. మఱియేవిషయముఁ దన్నంటనీయదు. స్వానుభవవిషయ మొకటి దృష్టాంతముగఁ జూపెద. నే నొకానొకకాలమునఁ జతురంగమాడునపుడు నా మానసమంతయు నా యాటయందే లీనమయి సమస్తప్రపంచమును మఱచుచుంటిని. అక్కాలమున నా కొమారు లెవరయినను వచ్చి నా నడుమున్న జెక్కికొనిన పైకమును గుంజి తీసికొనినను నాకు హెచ్చరిక కలుగుచుండలేదు. కావున మానసమును మనుజుఁడు ధర్మకర్మాచరణములందు లీనమగులాగొనర్చుచుండినచో నది మానవునివశమయి కామక్రోధాదులకు లొగ్గదు. అరిషడ్వర్గము బలహీనతఁ జిక్కి నశించును. ఇది కలుగుటకుఁగూడ నించుక యాత్మజ్ఞానముండవలెను.

గీతలో నిష్కామ కర్మానుష్ఠానము విశేషముగఁ బలుకఁబడినది. ప్రారంభమున నట్టి కర్మాచరణ మసాధ్యము. "ప్రయోజనమనుద్దిశ్య నమందోపి ప్రవర్తతే" ప్రయోజనము నుద్దేశింపక మూఢుఁడుగూడ ప్రవర్తింపఁడు. కావున సామాన్యమనుజుఁడు ఫలమునపేక్షించియయినను ధర్మబుద్ధినిఁ గర్మాచరణములొనర్చి ఫలసంపూర్ణుఁడయినపిదప ఫలాపేక్షలేక ధర్మకర్మము లొనరింపవలెననియే, భగవంతుని యుద్దేశ్యముండనగును. ఇదియ నిష్కామకర్మము. ఇట్టికర్మ మొనర్చుట చిత్తశుద్ధిక వారికి సాధ్యముకాని సామాన్యులకు సాధ్యముకాదు. కడుపునిండ భుజించి తృప్తలగువారు భోజనమునం దుదాసీనభావము చూపినటులఁ గామ్యకర్మఫలములఁ దృప్తలగువారు, ముముక్షువులయి నిష్కామ కర్మములొనర్ప సాధ్యమగును. ఏది యెటలయిననుండనీ "ఆత్మస్థితి" యందు నిశ్చయజ్ఞానముకలుగుట ముఖ్యము కావున భగవంతుఁడు సాంఖ్యయోగ ముపదేశించుచున్నాఁడు. అర్జునుఁడు తన్నెదిరింప

బూనిన భీష్మాదులనుంజూచి.

" కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణంచ మధుసూదన,
" ఇషుభిః ప్రతియోత్స్యామి, పూజార్హౌ పరిసూదన "

మధుసూదనా! పూజచేయుటకుదగిన భీష్మాచార్య ద్రోణాచార్యాదులను యుద్ధములో నే నెటు బాణముల నొప్పింతును?

గురూనహత్వాహిమహానుభావాన్ । శ్రేయోభోక్తుం భైక్షమపీహలోకే॥
హత్వార్థకామాంస్తు గురూనిహైవ భుఞ్జీయ భోగాన్రుధిరప్రదిగ్ధాన్ ॥

మహానుభావులైన గురువులను జంపకుండ నీ లోకమందు బిచ్చమెత్తుకొని భుజించుట మేలుగాదా? గురువులనువధించి నెత్తురుతగిలిన యర్థకామరూప భోగముల, నీ లోకమున ననుభవింప నగునుగాని స్వర్గమునకుఁ బనికిరావు.

పైరీతిగఁ బలికిన యర్జునునిఁజూచి " తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత " భగవంతుఁ డర్జునునిఁ బరిహాసము చేయువానింబలెఁ, బలికెనఁట.

అర్జునా! నీవు మూఢుఁడవు, సంసార బీజ భూతములైన శోకమోహములకుఁ జిక్కితివి. కావున నీ వివేకము మాసిపోయినది. దీనులు ననాథులను జంపు విషయమునఁ గలుగనగు విషాదము దుర్మార్గులగు శత్రువులయందుఁ బ్రసరింపఁజేసితివి. ధర్మము నందధర్మబుద్ధియు నధర్మమునందు ధర్మబుద్ధియు నుంచితివి. కులధర్మమునం, దలత్యభావముంచితివి. నేను జంపువాఁడనను నహంకారబుద్ధియు, వారను భేదబుద్ధియును నావారను మమకారబుద్ధియు నీయందు గలిగినవి. ధీరుఁడును శూరుఁడునునైన నీవు భీరుఁడవైతివి. నీకు మఱల క్లీబత్వమువచ్చెను. ఇన్ని దుర్గుణములు నీకుఁగలిగియుండినను బండితునివలె ధర్మాధర్మ సూక్ష్మములనుగుఱించి మాటలాడితివి. నీకుధర్మంబుకానట్టి సన్న్యాసంబు గోరితివి. భైక్ష్యవృత్తిని జీవింప నిశ్చయించితివి. ఔరా నీ సాహసమని యర్జునునకు లజ్జగలుగులాగునఁ బరిహసించి యీరీతిఁ బలికెను.

11 " అశోచ్యా నన్వశోచ స్త్వం, ప్రజ్ఞా వాదాంశ్చ భాషసే,
" గతాసూ నగతాసూంశ్చ, నాను శోచన్తి పణ్డితాః,

అర్జునా! నీవు దుఃఖింపఁదగనివారికిఁగాను దుఃఖించుచున్నావు. ప్రాజ్ఞులు చెప్పవలసిన ప్రజ్ఞావాదములు పలుకుచున్నావు. పండితులగువారు చచ్చినవారి

తను జావనివారికొఱకును దుఃఖింపవని పలికెను.

అర్జునా! నీకు శోకమునిండినది కావుననే మోహముకలిగినది. అందుల ఫలముగ వివేకము చెడినది. పండితునిబలె నటించుచు భాషించెదవు. నిజముగ నీవు పండితుఁడవుకావు. పండితుఁడవయి యుండినయెడల శోకింపఁదగనివారియందు శోకము పుట్టుచుండ లేదు. పండితుఁడవయి యుండినచో శోకమోహాదులు సుఖదుఃఖ బాధితమగు సంసారమునకు బీజభూతములయిన దోషములని తెలిసికొనుచుంటివి. దానినుండి యహంకార మమకారములు పుట్టునని యెఱుంగుచుంటివి; "సత్త్వ శుద్ధయే కర్మ కుర్వంతి" చిత్తశుద్ధికొఱకు కర్మము చేయుచున్నారను శాస్త్రవచనముఁ దెలియుచుంటివి. 'పండితాః' యను శబ్దార్థమైనను గ్రహించుచుంటివి. "పండ" యనఁగా ఆత్మవిషయమయిన జ్ఞానము. అది యెవరికిఁగలదో వారు గదా పండితులు. ఎవనికి సజ్ఞానముకలదో వానికి భ్రాంతికలుగును ఎవనికి భ్రాంతి కలదో వానికి "త్వం" పదార్థవిచారముండదు. ఎవనికి "త్వం" పదార్థ విచారము లేదో వాఁడు పండితుఁడు కానేరఁడు. కావున అర్జునా! నీవు పండి తుఁడవుగావు. నీవు చింతించునది భీష్మాదుల నామములు పోవుననియా? వారిదేహములు పోవుననియా? వారియాత్మ పోవుననియా? ఈ ప్రశ్నలకు బదులిడుము. నామములు వ్యవహారవాచకములు. చచ్చునవి కావు. ధ్వనియుండు నంతవఱకు నుండునవి. శరీరముపోవునని చింతించెదవా? పుట్టుకగలవానికి గిట్టుట తప్పదు. "మఘవన్ మర్త్యంవా ఇదంశరీరం మాత్తంమృత్యునా" ఇంద్రుఁడా! ఈ శరీరము మర్త్యము. మృత్యువుచేతఁ బొందఁబడినది యనియును "దుర్లభో మానుషో దేహో దేహినాం క్షణభంగురః" ప్రాణులకు మనుష్యదేహము దుర్లభము క్షణములో నశించుననియును, శ్రుత్యాదుల ప్రమాణముల బలముచేతను లోకానుభవముచేతను శరీరములు నిత్యములుకావు. ఎపుడయినను నొకతూరి పోవునట్టివి యనునది స్థిరపడును కావున శరీరము లనిత్యములయ్యెను. వానికిఁ జింతింప నవసరములేదు. ఇఁక యాత్మయంటివో; ఆత్మ జన్మము లేనివాఁడు, కావునఁ బుట్టఁడు. పుట్టుక లేనివాఁడగుటవలనఁ జావఁడు. చావులేని వాఁడగుటవలన నిత్యుఁడు, "అజో నిత్యః శాశ్వతః నిత్యోనిత్యానాం" అని శ్రుతులున్నవి. నిత్యుఁడుగనుండు వానియందు దుఃఖమేల? బ్రదికినవారినిఁజూచి, చచ్చితివేయని యేడ్చు పిచ్చివారే జ్ఞానము గలవారని తెలిసెను. సకలప్రాణులకు దుఃఖభూయిష్ఠ సంసారము గలిగింపు

ప్రవృత్తి శోకమోహాదిరూపదోషములకుఁ గారణమయినది యహంకారమనియు, నా యహంకారమునకుఁ గారణమైనది యవిద్యయనియును తెలియుము. అర్జునుఁడు యుద్ధమధ్యమున స్వజనులనందఱినిఁ జూచి "నేను వీరివాఁడను. వీరునావారు." అను భ్రమచేతఁ గలిగిన స్నేహము, తద్వియోగము, తన్నాశము, దానినుండికలుగు పాపము, దానినుండివచ్చు లోకనింద, యీ మొదలగువానికి నిమిత్తములైన శోకమోహములు తనకునున్నట్లుగాఁ బలికెను. అర్జునుఁడెంత వివేకజ్ఞానము గలవాఁడైనను నవి యిపుడు వానికిఁగలిగిన శోకమోహములచే నశింపఁబడి స్వధర్మమైన యుద్ధమును వదలెదననియు బ్రాహ్మణ ధర్మమైన భిక్షాజీవనమును బూనెదననియు, సర్వకర్మములు విడిచెదననియు బలికెను. ప్రసిద్ధమహిమగల యర్జునుఁడేయీరీతి స్వధర్మమును విడువఁదలఁచి యన్యధర్మమవలంబింప నుద్యుక్తుఁడై యుండఁగా, సామాన్యజనులు నటులనే యొనరింతురనియు నపుడుసాంఘిక శాసనములొక కట్టులోనిలువవనియు, నటుసాంఘిక శాసనములు, నియతముగ నిలువనియెడల జనులుతమకు నిష్టమువచ్చినరీతినిఁ జేయుదు సాంఘిక శాసనము, సాంఘికనీతి, సాంఘికాభివృద్ధి చెడుతురని భగవంతుఁ డాలోచించి యర్జునునకు స్వధర్మయుద్ధమునందు గలిగినయుదాసీన బుద్ధినిఁదొలఁచివేయఁ బ్రయత్నపడెను. అటులొనరింపఁ బ్రారంభమున నర్జునునకు శోకమోహాదులు సంసార బీజ భూతములుగనుండు కారణంబున వానినిఁదొలఁచి వేయు నుపాయము సాంఖ్యశాస్త్రజ్ఞానమని తలంచి సాంఖ్యయోగ ముపదేశింపనారంభించెను. సంసార బీజభూతములాత్మ జ్ఞానమువలననే నివర్తించును గాని మఱిదేనివలననివర్తింపదు. అర్జునుఁడు యుద్ధమునువదలి వైరాగ్యము బూనెదననెను. స్వజననాశనమగునే యనిదుఃఖించెను. భగవంతుఁడు వానిదుఃఖముమాన్చి యుద్ధమునకుఁ బ్రేరేపవలసివచ్చెను. దుఃఖముమాన్చుటకునై యాత్మానాత్మ వివేకమును గలుగఁ జేయు సాంఖ్యమును బోధించి సాంఖ్యమునందు శాస్త్రజన్య జ్ఞానమునుఁగలిగించెను. పిదపదాని నాచరణమునకుఁ దెచ్చుటకునై కర్మయోగమవశ్యానుష్ఠేయంబని యుపదేశించెను. బ్రాహ్మణులకు శ్రౌతకర్మము బలెక్షత్రియులకు యుద్ధమొనర్చుట స్వార్థకర్మమని బోధించి, చిత్తశుద్ధికలుగని వానికినిజమగు నాత్మానాత్మ వివేకజ్ఞానము కలుగదనియు, చిత్తశుద్ధికలుగుటకు నిష్కామకర్మాచరణ మవశ్యకమనియు బోధించెను. ఆత్మానాత్మనుగుఱించిన సాంఖ్యవిచారముల్లు భగవంతుఁ డర్జునునకు బో

ధింప కుండినచో నర్జునునకు స్వజననాశనమును గుఱించి కలిగినశోకమోహ [illegible] లువదలు చుండలేదు. కావుననే సాంఖ్యబోధన మిచటనవశ్యకమయ్యెను. ఇంకనర్జునుఁడు వైరాగ్యము సర్వకర్మము సన్న్యసించెదనని పట్టినపట్టుదల విడిపించుటకునై అర్జునా: నీవింకను సర్వకర్మములు త్యజించునంతటి జ్ఞానవంతుఁడవు కావనిన్ని యట్టిజ్ఞాన మార్జించుటకుఁ జిత్తశుద్ధి యవశ్యకమనిన్ని, చిత్తశుద్ధికలుగుటకు నిష్కామకర్మాచరణ మవశ్యకమనిన్ని తెలియఁజేసెను. నిష్కామకర్మము లాచరించుట ద్వారా చిత్త శుద్ధికలిగినపిదప నాత్మజ్ఞానము కలుగుననిన్ని, యాత్మజ్ఞానము కలిగినవానికి ముక్తికలుగును. కావున, అర్జునా! నీవుముక్తిఁగోరితివేని నాత్మజ్ఞానమార్జింపుము. అదిచిత్తశుద్ధి ద్వారానీకుఁ గలుగును. చిత్తశుద్ధి నిష్కామకర్మము లాచరించుటచేఁ గలుగును.

అర్జునా! ఎవనికిన్నజ్ఞానముండునో వానికిభ్రమముండును. ఎవనికిభ్రమముండునో వానికిపదార్థ పరిశోధన పూర్వకమగు జ్ఞానముండదు. కావున నీవుసజ్ఞానాధికారివగుటకుఁ బదార్థపరిశోధన పూర్వకమగు జ్ఞానమార్జింపుము. భీష్మాదిప దార్థములకు నర్థమేమో యదినీవు తెలిసితివేని నీకునాత్మ స్వరూపమిట్టిదని తెలియును. ఆత్మస్వరూపము నీవు తెలిసితివేని నీకుఁగలిగినశోకమోహాదులునివర్తించును. కావున నాత్మస్వరూప విషయమీ శ్లోకార్థమును నీవుచక్కఁగ నెఱింగితివేని నీకుఁ దెలియును.

కొందఱాత్మ సర్వాంతర్యామియనిన్ని నిత్యుఁడనిన్ని తెలియకయతఁడు శరీరమును వదలినపుడు తమయజ్ఞానముచేత, దారపుత్రత్వాది సంబంధములు గల్పించుకొని వారుచచ్చిరేయని దుఃఖించుచున్నారుగాని శవముగనున్న దేహమునుగూర్చి కాదు. అటుదేహమునుఁ గూర్చియేదుఃఖించునది నిజమైనచో నాదేహమునింటఁ బెట్టికొని రక్షింపరేల? దానినేలకాల్చు చున్నారు? ఈకారణమునుఁ బట్టియాత్మను గూర్చియే జనులు దుఃఖించుచున్నారని తెలియవలెను. అటుదుఃఖించుట యుక్తముకాదు. అదిజననమరణములు లేనివస్తువు. నిత్యమైనది.

ఆక్షేపణ:—కుందేటి కొమ్ములుగూడ జననమరణములు లేనివగుటచేత నవిగూడ నాత్మవలె నిత్యమగును గదా? కాదు, ఏలయన

సమాధానము:— ఆత్మ "యున్నవాఁడయి జననమరణములు లేనివాఁడు, కుందేటికొమ్ములట్టివి కావు. అభావరూపములైనవి, ఆత్మరూపభావము,

కావుననే " అజోనిత్యశ్శాశ్వతోయం పురాణః " యనియున్నది.

అజ్ఞానదశయందుండు వారాత్మను అనాత్మనుగా భావించి శోకమోహాదులను బొందుచున్నారు. జ్ఞానదశయందుండువారు ఆత్మ నాత్మగనే దెలిసికొని శోకమోహాదులను బొందరు. ఈ శ్లోకములో నాత్మనిత్యుఁడు కావున దుఃఖింపఁ దగినవాఁడుకాడని బోధించి మఱల లోకులెల్లరు నెప్పటికిని నుండువారనుటకుఁ గారణములు దెలియఁజేయుచున్నాఁడు. అనాత్మయనఁగా శరీరము.

12 న త్వేవాహం జాతునాసం న త్వం నేమే జనాధిపాః ।
న చైవ నభవిష్యామ, సర్వే వయ మతః పరమ్ ॥

అర్జునా! సర్వేశ్వరుఁడగు నే నొకప్పుడును లేనివాఁడనుగాను. అనఁగా సర్వకాలములందుండు వాఁడను. నావలెనే నీవు నీ భీష్మాదులును స్థిరముగ నుండు వారలేకాని యేకాలమందును లేనివారలుగారు. కాఁబట్టి మనమందఱమును మూఁడుకాలములయందును నుండువారమేయని తాత్పర్యము.

భీష్మాదిశబ్దములకు లక్ష్యార్థమైన జీవి నిత్యముగ నుండువాఁడుగాని నశించువాఁడుగాఁడు. నిత్యుఁడని తెలిసినపిమ్మట వ్యసనమును బొందనక్కఱ లేదుగదా? కావున వ్యసనమును బొందకుమనియును, నిత్యత్వబుద్ధి వ్యసనమును బొందకుండుటకుఁ గారణమనియును భగవంతుఁడీ వాక్యముచేతఁ దెలియఁజేయుచున్నాఁడు. నిత్యత్వమునకుఁ బ్రమాణములేదుగనుక యది సంభవింపదని తెలియఁగూడదు. మూఁడు కాలములందును లేని కుందేటికొమ్ము పుట్టినట్లు మూఁడుకాలములందు నుండునట్టి యాత్మపుట్టఁడు. ఆత్మ మునుపు లేక యిప్పుడుకలిగెనేని పుట్టునని చెప్పవచ్చునుగాని మూఁడుకాలములయందుండునది పుట్టునని చెప్పఁగూడదు. మూఁడుకాలములందుండు వాఁడయినట్టి తత్పదార్థవాచ్యుఁడ నయినట్టిన్ని నే నిదివఱకుఁ గలిగి నశించిన శరీరములయందు, ఘటములందాకాశముండిన విధముగ నిత్యుఁడనై సర్వకాలములందు నుంటిని, నావలె త్వం పదార్థమునకు లక్ష్యార్థమైన నీవునుంటివి. ఈ భీష్మాదులు నుండిరి. కావున దేహజనన మరణాదులతో నాత్మ జనన మరణాదులు గలుగునని తలంపఁగూడదు. జనన మరణాదులు కలుగునది దేహములకుఁగాని దేహికిఁగాదు. జీవి ప్రళయమందును, జనన మరణము లందదనుటకు " నాత్మాశ్రుతేః " యను ప్రమాణమున్నది. నేను నీవు భీష్మాదులని దేహభేదము ననుసరించి చెప్పితినిగాని

ప్రత్యేకములతోఁ జెప్పినవాఁడనుకాను. సకల శరీరోపాధులయందును నుండు నట్టి యాత్మ యొక్కఁడే యని గ్రహింపుము. సర్వులయందును నాత్మ యొక్కఁడే యని యెడి యద్వైతవాదమును పలుమతములవారొప్పక యున్నవారు. ఆత్మలకు భేదములేదని చెప్పుట సరికాదనియును, నాత్మతత్త్వము విచారించినయెడల ప్రత్యక్ష అనుమాన, ఉపమాన, శబ్ద, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవ, ఐతిహ్యాది ప్రమాణము లకు విరుద్ధమగుననియు వారివాదము. అయితే యీవాదములు విమర్శింపక మున్ను ప్రమాణములెట్టివియన్న విషయ మించుక వ్రాసెద.

1 ప్రత్యక్షప్రమాణము:—తాను స్వయముగాఁగాని, యితరులు చూపినఁగాని చూచి యిది యిట్టిపదార్థమని తెలిసికొనుట.

2 అనుమానప్రమాణము:-ఒకవస్తువుతో సంబంధించిన మఱియొక వస్తువునుఁజూచి యట్టిపదార్థముగూడ నచ్చటనున్నదని యూహించి తెలిసికొనుట. అగ్నితో సంబంధముఁగలపొగనింటిమీఁదఁ జూచి యింటిలో నిప్పున్నదని యూహించుట.

3 ఉపమానప్రమాణము:--ఒకవస్తువునుఁబోలు మఱియొక వస్తువునుఁజూచి యావస్తువుగూడ నిట్లేయుండునని తెలిసికొనుట. చంద్రునివలె ముఖమున్నదని విని, చంద్రునిఁజూచి యిటులనే ముఖము నాహ్లాదకరముగ నుండునని తెలిసికొనుట.

4 శబ్దప్రమాణము:— మఱియొక ప్రమాణమువలనఁ దెలియఁబడుటకు వీలులేని వస్తువిట్టిదని తెలియఁజేయు ప్రాజ్ఞుని వాక్యమునుఁబట్టి యట్టివస్తువును దెలిసికొనుట. ఇతర ప్రమాణాగోచరమగు బ్రహ్మవస్తుస్వరూపమును బ్రహ్మసాక్షాత్కారముఁ గల ఋషుల వాక్యమునుఁ బట్టియు, వేదవచనములఁ బట్టియును దెలిసికొనుట.

5 అర్థాపత్తిప్రమాణము:--పై లక్షణములఁబట్టి యీ యంశమిట్లుండవచ్చునని నిర్ణయించి తెలిసికొనుట. ఒకఁడు పగలన్నముఁ దినఁడుగాని బలిసియున్నాఁడు. ఈ వాక్యలక్షణమునుఁబట్టి యన్నముఁ దినని యెడ బలియుట ఘటింపదు. కావున వాఁడు రాత్రి తిని యుండవలెనని నిర్ణయించుట.

వేఱువేఱుగా నుండుటవలనను నాత్మలు వేఱువేఱని యనుమాన ప్రమాణముచేతఁగూడ నిర్ధరింపనగును. దేవతలు, దానవులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులని శ్రుతిస్మృతులయందు వేఱువేఱుగఁ జెప్పఁబడుటవలన శబ్ద ప్రమాణముచేతఁగూడ నాత్మలు భిన్నములని గ్రహింపవలెను. ప్రమాణములేగాక యుక్తిచేతనైన నాత్మలకు భేదము కనఁబడుచున్నది. ఆత్మలకు భేదములేనియెడల నొకమానవుఁడు దుఃఖము పొందుచున్నపుడు, లోకులెల్లరును దుఃఖమును బొందవలెనుగదా? ఒకఁడు సంతోషించినపుడు లోకులెల్లరు సంతసింపవలెనుగదా? దేవశరీరములయందలి యాత్మలకును మానవశరీరములందలి యాత్మలకును భేదములేనియెడల నందఱును సర్వజ్ఞులు కావలసివచ్చునుగదా? అట్లయ్యెనేని విధి నిషేధశాస్త్రములు వ్యర్థమై పోవునుగదా? ఒక్కఁడు మోక్షమందెనేని సకలజనులు ముక్తులు కావలసివచ్చునుగదా? ఒక్కఁడు బద్ధుఁడైనచో నందఱును బద్ధులు గావలసివచ్చునుగదా? ఇట్టివి తటస్థించుట యసంభవముకావున నాత్మలకు భేదముండియే తీరవలెను. భేదనుట సరికాదు.

సమాధానము:— బాల్యకౌమార జరాద్యవస్థల యందవస్థలు భిన్నించినను నహంప్రత్యయము భిన్నింపదు. నేను పసివాఁడుగనుంటిని నేను పయసువాఁడుగనుంటిని ఇపుడు నేను ముసలివాఁడుగ నున్నానని పలికిన నేననెడు అహంప్రత్యయమునందే భేదమునులేదు. అవస్థలుమాత్రము భిన్నములయినవి. నేను నేనని తలఁచినంతమాత్రముననే యాత్మలకు భేదమున్నదను ప్రత్యక్షప్రమాణము సరికాదు.

అవస్థలకు భేదముకలుగుటవలన నవస్థలుగలవానికిఁగూడ భేదముకలుగునని చెప్పినయెడల నట్టిభేదము బాల్యాద్యవస్థలయందు నభిమానముఁగల యహంకారమునందే పర్యవసించునుగాని నిత్యమగు నాత్మయందుఁ బర్యవసింపదు. అదికాదని యాభేదము నిత్యమగు నాత్మయందే పర్యవసించునని చెప్పినయెడల వేఱొకఁడు చేసినకార్యము వేఱొకనికి జ్ఞప్తికి రానట్లు నేను బాల్యమున బంతులాడితిని చదివితిని అనునట్టి సంగతులు జ్ఞప్తికి రాఁగూడదుగదా? అట్లుగాక బాల్యమునందుఁ జేసిన చేతలు ముసలితనమునందుఁ దలంచుచున్నాఁడు. కావున నేను నేనని తలంచిన

మాత్రముచేతనే యాత్మలకు భేదముకలదని యనుటసరికాదు.

శరీరములకు భేదముండుటచేత నాత్మలకుఁగూడ భేదముగలదని యను మానప్రమాణముచేతఁ జెప్పుటకూడ సరికాదు. ఎటులనిన, స్థూలసూక్ష్మ కారణ దేహములకును, జాగ్రత్స్వప్న దేహములకును, భేదమున్నను నాత్మకుమాత్రము భేదములేదు. ఈ యన్నిదేహములందును దేహావస్థలు భేదమగుచుండినను ననుమానప్రమాణముచేత నాత్మలకు భేదముకల్పించుట న్యాయముకాదు.

శబ్దప్రమాణముచేత నాత్మలకు భేదమున్నదని చెప్పినవాదముఁగూడ సరియయినదికాదు. సర్వదేహములందుండునట్టి చైతన్య మొక్కవిధమైన రూపమే గలది. కావున దేవమనుష్య గంధర్వాది దేహములన్నియును జాగ్రత్స్వప్న దేహములంబలె నాత్మకు నుపాధులగుటవలన దేవతలు, దానవులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, మానవులు, అని శ్రుతిస్మృతులలోఁ జెప్పినమాట దేహభేదములకు నన్వయించునుగాని యాత్మలు భిన్నములని సాధింపనేరవు. మఱియు దేహధర్మములందు రూపము, తేజస్సు, స్వభావము భిన్నించినను నాభేదము దేహములకు నన్వయించునుగాని యాత్మకు నన్వయింపదు. నేనను జ్ఞానము సర్వులకును సామాన్యము కాఁబట్టి శ్రుతిస్మృతులు దేహభేదమును మాత్రమే చెప్పుచున్నవని గ్రహింపవలెను.

ఆత్మకు భేదమేలేదని చెప్పునెడల నేను, నీవు వీఁడు, వాఁడు, అను భేదము సిద్ధింపదు. కావున నాత్మకు భేదముకలదని యర్థాపత్తి ప్రమాణముచేతఁ జెప్పిన వాదమున్ను సరికాదు; ఏలయన:—ఒక్క దేహమునందే శిరస్సు, చేయి, కాలు, మొదలగు నవయవములనుబట్టి వేఱుగా వ్యవహారమేవిధముగఁ గలుగుచున్నదో యటులనే దేహభేదములనుబట్టి నీవు, నేను, వీఁడు, వాఁడని వ్యవహరించుటమాత్రముచేత నాత్మలకు భేదముండవలసిన యావశ్యకత లేదని గ్రహింపవలెను.

ఆత్మకు భేదమేలేనపు డొక్కఁడు దుఃఖముఁబొందుచున్న డందఱును దుఃఖమునుఁ బొందవలసివచ్చుననియును నొక్కఁడు సుఖమును బొందునప్పు డందఱును సుఖముఁ బొందవలసి వచ్చుననియును చెప్పిన పలుకు నొప్పుఁదగినదిగ లేదు. ఎందుకనిన: ఒక్క దేహమునందే పూర్వజన్మమునందలి పుణ్యపాప కర్మానుసారముగ నొకయవయవమునకు దుఃఖమును మఱియొక యవయవమునకు సుఖమును నొ

కాలమునందే గలుగుచున్న విధముగఁ బూర్వజన్మమునందలి పుణ్య పాపానుసారముగఁ బ్రతిశరీరమునందును వేఱువేఱగుచుండును. అటులయినపు డొకదేహమునందే యుపయవా వయవములకు నాత్మలు భిన్నములని తెలియవలెనుగదా? అది యెవరివాదమునగాదు కావున నీ వాదమునందు నాత్మలు భేదమనుటకురాదు. దేవాది సర్వదేహములందును నుండునట్టి యాత్మ యొక్కఁడయ్యెనేని నందఱును సర్వజ్ఞులు కావలసినదా? యని చెప్పిన మాటగూడ సరికాదని యెఱుంగవలయును. ఎట్లనిన:-ఆత్మయే సర్వదేహములందును సర్వకాలములందును తెలిసికొనుచున్నాఁడు. ఏ మూలకమున? ఆయా దేహములందలి యన్యోన్యబుద్ధుల నవలంబించి తాను దెలిసికొనుచున్నాడు. బుద్ధుల నవలంబింపక కాదు. దేహభేదములవలెనే బుద్ధులలోను భేదములున్నవి. ప్రతిదేహమందును బుద్ధివృత్తియనఁగా జ్ఞానము వేఱువేఱుగానున్నదనియును, దనయెదుటనుండు వస్తువులను దెలిసికొనునంతటి శక్తిగల నేత్రమునకు సకలపదార్థములఁ దెలిసికొనునట్టి శక్తి చాలనివిధమున బుద్ధివృత్తికి సైతము సర్వమును దెలిసికొనునంతటి సర్వజ్ఞత్వశక్తి కలగదని గ్రహింపవలెను. బుద్ధివృత్తికి సకలపదార్థ సంబంధములు గలుగదు. అటుకలిగెనేని సర్వజ్ఞత్వము రానగును. ఆత్మ సర్వవ్యాపకమైనప్పటికిని నెక్కడ బుద్ధివృత్తికిఁ బదార్థముయొక్క సంబంధము కలుగుచున్నదియో యక్కడనే జ్ఞానము కలుగుచున్నదనియును, బుద్ధివృత్తు లనేకములయి సర్వవ్యాపకములు కానందున నందఱు సర్వజ్ఞులు కానేరరనియును దెలియవలెను.

విధినిషేధవాక్యములు వ్యర్థములయిపోవుననునది పై యాక్షేపణములలో నొకటిగనున్నది. కించిత్ జ్ఞులను సత్కార్యములందుఁ బ్రవేశపెట్టుటకును దుష్కార్యములనుండి మఱలించుటకును శాస్త్రములు చెప్పఁబడినవగుటచేత నవి సార్థకములగునుగాని వ్యర్థములుగావు. సకలప్రాణులకును సర్వజ్ఞత్వము లేక పోవుటవలన, వేదాంతవాక్యములు వినవలయుననియును, నటు వినుటచేఁగలిగిన జ్ఞానమువలన శ్రుతిప్రమాణానుసారముగ నెవ్వఁడు పరమాత్మకును జీవాత్మకును భేదములేదని తెలిసికొనుచున్నాఁడో యట్టివానికే ముక్తికలుగుననియును నితరునకుఁ గలుగదనియును దెలియవలెను.

మఱియు నాత్మ లనేకులనియును, పరిపూర్ణులనియును, చెప్పినవారి మతమునందే పైనఁ జెప్పఁబడిన దోషములన్నియును సంప్రాప్తము లగుచున్నవి

యద్వైత వాదముతో భిన్నించుచున్నారు. "జనాధిపాః" యనునది రాజత్వమును వహించిన దేహములందున్న "ఆత్మ" యని శ్రీ శంకరాచార్యులవారి సిద్ధాంతము. దేహములనుగుఱించి బహువచన మువయోగించినపుడది యాత్మకుఁగూడ నన్వయించుననుట సమంజసముగాదు. వ్యావహారిక భాషలో "నేను, నీవు, వీరు, మనము" యనినమాత్రమున హరిలోనుండు నాత్మలు వేఱ్వేరని నిర్ధరించుట న్యాయలోపంబని నాకుఁదోచుచున్నది.

ఆత్మకుఁ బరిపూర్ణత్వము విశిష్టాద్వైతులును ద్వైతులు నొప్పరు. ఆత్మలనేకములనియు; యవి యణుస్వరూపములనియు, వారిమతము.

"దేహినోస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా
తథా దేహాంతర ప్రాప్తి ర్ధీర స్తత్ర న ముహ్యతి.

బాల్యయౌవన వృద్ధత్వములుగల స్థూలదేహమాత్మకు నుపాధిగ నెటులున్నదియో యటులనే స్థూలదేహము పడిపోయినపిదప, నాత్మ మఱియొక నూతన స్థూలదేహ ముపాధిగఁ జేరును. కావున పండితుఁడు దేహనాశనమునకు దుఃఖింపఁడని తాత్పర్యము. ... బాల్య, కౌమార, యౌవన, జరావ్యవస్థలయందు నాత్మ [illegible] మగపడుచుండును. అవస్థలు మాఱినను నాత్మమారదు. అటులనే జరావస్థ [illegible] రప నాత్మ మఱియొక నూతనదేహ ముపాధిగఁ జేసికొనును కాని మరణ [illegible] జాగ్రత్స్వప్న దేహములకు, సుషుప్తియందు నాశముగలిగినపుడు ఆత్మ [illegible] ఁడు. ఆరీతిగ నుండినను నిద్రించి లేచినవాఁడు తానెవ్వఁడని ప్రత్య [illegible] ప్రస్మరణచేఁ దెలిసికొని యెటుల నాత్మనిత్యత్వము నెఱుఁగుచున్నాఁడో య[illegible] నీదేహము నశించినపిదపఁగూడ నాత్మ యున్నాఁడనియును నిత్యుఁడనియును [illegible] విద్వాంసుఁడు త్వం పదార్థమగు నాత్మయందు మోహమందఁడని స్థాపింప[illegible] [illegible]ప్రమయనఁగా నాత్మ యథార్థజ్ఞానముఁగల విద్వాంసుఁడు మోహమందఁడు. [illegible]ంపకమున్నె యాత్మయొక్క నిత్యానిత్య వాదములు ప్రబలియుండెను, అం[illegible] [illegible]శేషిక మతమువారు [illegible]త్మయొక్క యేకత్వమొప్పుచుండలేదు. "ఆత్మలు, [illegible] [illegible]ఖదుఃఖములు, ఇచ్ఛాద్వేషములు, ప్రయత్నము, ధర్మము, అధర్మము, భావన [illegible] తొమ్మిది విశేషగుణములు కలది యనియును, ప్రతిదేహమునందును [illegible] నాత్మలు [illegible]న్నలేయనియును వాదించుచుం[illegible] [illegible] మీమాంస[illegible]లు విశేషభాగ మంగీకరించి

మునకును, ముసలి తనమునకును మనుష్యుడనుభవించుచున్నాడు. బాల్య మునందలి సంగతులు ముసలితనమున జ్ఞప్తికివచ్చినట్లును, పూర్వ యలవాటు చేతనే స్తన్యపానాది ప్రవర్తనము కలిగినను యుక్తి చేతను, గూడ నాత్మ నిత్యుడని తోచుచున్నది.

మఱియును. ప్రతిమనుష్యునకును దేహమునందుఁబరస్పరవిరుద్ధములగు బాల్యకౌమార వృద్ధత్వములు వచ్చుచున్నవిగదా? ఈమూడవస్థలు నొకటిపోయిననఁగాని మఱియొకటిరాదు. అట్టిమూడవస్థలలోఁబ్రతియవస్థయందును శరీరము మారిపోవుచున్నది. శరీరముమారిపోయినను నాత్మమాత్రమారకయున్నాఁడు కావుననే బాల్యమునందలి సంగతులను ముసలితనమునందుస్మరించుచున్నాఁడు, ఈవిధముగ నాత్మమఱియొక దేహమునందుఁబ్రవేశించునపుడుగూడవికారము లేనివాఁడయి యున్నాఁడనుటకు సందేహము లేదు వికారము లేక పోవుటచేత నిత్యత్వము గూడలభించుచున్నది. కావుననాత్మనశించునను దుఃఖమును బొందకుండుమని బోధించినది సమంజసము.

ఆక్షేపణ:— పైనఁజెప్పినదివాస్తవమైనచో దేహముపేఱనియును, దేహమునశించు నాత్మపేఱనియును జెప్పినట్లగును. అట్లు చెప్పుటసరికాదు. ఎట్లనిన చైతన్యముతోఁగూడిన దేహముమాత్రమేయాత్మ. దేహవ్యతిరిక్తుఁడగు యాత్మ వేఱొకఁడు లేడు. "నేనుమిగులబలసియున్నాఁడను నేనెట్లునిన్నాఁడు ను. నేను బోవుచున్నాఁడను" అని ప్రతిమానవుఁడును శరీరమునుగుఱించియే చెప్పుచున్నాఁడు. అనుభవము గూడనదేవిధముగనున్నది. ఆత్మవేఱుగనున్న యెడల శరీరవ్యవహారము లేకయే తానువ్యవహరింపవలసి వచ్చును. ఒకవేళనాత్మవ్యతిరిక్తుఁడని యంగీకరించి నను జననమరణములు లేనివాఁడెట్లగును? ఆత్మ దేహము కంటెను భిన్నుఁడయినను దేహముపుట్టినపుడు పుట్టును. చచ్చినపుడు చచ్చును. కావున నాత్మకుఁగూడ జననమరణములు సంభవించుచున్న వనవలసివచ్చును దీ జననమరణములు కలుగుటచేత సంతోషదుఃఖము లవశ్యముగా వచ్చుచున్నవి. కావున బంధువులను జంపవలసెనేయని యర్జునుఁడు దుఃఖించినది యుచితమేయని యాక్షేపణమువచ్చెను.

సమాధానము—పై యాక్షేపణము సరికాదు. దేహమే యాత్మయనఁగూడదు.
బాల్యమునందలి దేహమునకును ముసలితనమునందలి దేహమున
కును, మహాభేదము కలిగియున్నను నాత్మకుమాత్ర మీయవస్థ
లందు భేదములేదు. కావుననే బాల్యమునందు దేవదత్తునకుఁ
బుత్రుఁడనగునే నిప్పుడు యజ్ఞదత్తునకుఁ దాతనైతినని దృఢమగు
ప్రత్యభిజ్ఞ కలవాఁడగుచున్నాఁడు. ఇది యోగులకు విశదముగాఁ
దెలియును. ఒకవేళ దేహమే యాత్మయైనయెడల దేహమునకు
మార్పుగలిగినటులనే, యాత్మకుఁగూడ మార్పుగలుగవలసియుండును
గదా? అట్లు కలుగుటలేదని యిదివఱకే పలుకఁబడినది. కావున
దేహముకంటె నాత్మభిన్నుఁడు. దేహమే యాత్మయైనయెడల
స్వప్నమునందలి దేహము చైతన్యవిశిష్టమైన యీదేహముకాదు
గదా? ఆ దేహమునందును చైతన్యమున్నది కదా? ఆ చైతన్య
మున్ను నీ చైతన్యమున్ను నొకటిగానియెడల నొకఁడనుభవించి
నది మఱియొకనికి జ్ఞప్తికిరానట్లు కలలోనిసంగతి జ్ఞప్తికి రాఁగూ
డదు. అయితే వచ్చుచుండును. అక్కారణముచేతనాత్మ దేహ
ముకాదనియును, దేహమునకంటె భిన్నుఁడనియును నిశ్చయ
మగుచున్నది. చైతన్యవిశిష్టమైన దేహమే యాత్మయయ్యేనేని
యోగసిద్ధులు పరకాయప్రవేశము నెట్లుచేయుదురు? ఈ కార
ణముచేతఁగూడ నాత్మ దేహమునకంటె భిన్నుఁడని తెలియ
వచ్చుచున్నది. కావున నేను బలసినాను నే నెండినవాఁడనను
ప్రతీతు లెండమావులం దుదకభ్రాంతి కలుగునట్లు భ్రమచే
గుచున్నవని యెఱుఁగవలెను. కావున నాత్మకు వికారములేదని
యును నిర్వికారుఁడైన యాత్మకు దేహమునందలి యౌవన
వృద్ధత్వములవలె దేహాంతరముఁగూడ వచ్చుననియును, దేహమే
యాత్మయైనయెడల పుణ్యపాపములు లేక పోవలసివచ్చుననియు
ను మఱియు ననేకానర్థములు కలుగునని విచారించి యాత్మ
నిత్యుఁడని తెలిసికొనిన బుద్ధిమంతుఁడు జననమరణముల విషయ

[illegible]

ఈ శ్లోకమునకు భాష్యకారులు తెలిపిన కారణములచే, ఈ వాదమును చెప్పినది.

(అ) ఆత్మయొక్క ఏకత్వమనియును, సంపూర్ణత్వముగలది యనియును, అద్వైతుల వాదము.

(ఇ) ఆత్మలు అనేకములనియు, సుఖదుఃఖములనియు, వానికి సంపూర్ణ స్వరూపము లేదనియు, ద్వైతుల వాదము. ఈ వాదములనుండి మతములు భేదించెను.

14 “ మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః,
“ ఆగమాపాయినోఽనిత్యాస్తాంస్తితిక్షస్వ భారత.

15 “ యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ,
“ సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే.

శ్రోత్రాదీంద్రియములకు శబ్దాదివిషయములచే శీతోష్ణసుఖదుఃఖాది ద్వంద్వములు కల్గును. వానికి రాకపోకలున్నవి. నిత్యములు కావు. కావున వానిని సహింపవలెను. వానిని సమానముగఁ జూడవలెను. అట్టివాఁడు ముక్తుఁడగును. మోక్షమునకు తితిక్షుత్వము సాధనము. తితిక్షుత్వమునకు శమదమాదులు సాధనములు. అతితిక్షుత్వ మెటులుండవలెననిన:—

“ వృక్ష ఇవ తిష్ఠాసేత్ఛిద్యమానో నకుప్యేత, నకంపేత; ఉపల ఇవ తిష్ఠాసేత్ఛిద్యమానో నకుప్యేత నకంపేత ”. యను శ్రుత్యర్థ మనుసరించి యుండవలెను. చెట్టువలె నుండవలెను. ఛేదింపఁబడుచున్నను కోపింపఁగూడదు, చలింపఁగూడదు, ఱాయివలె నుండవలెను. ఛేదింపఁబడుచున్నను కోపింపఁగూడదు. చలింపఁగూడదు. “ సమదుఃఖ సుఖంధీరం ” యను వాక్యములో నీ యర్థమున్నది. “ధీరం” యను శబ్దమునకు “ ధియం రాతీతి ” యని విగ్రహము కొందఱు చేసినారు. అనఁగా బుద్ధియెట్లులను బోనట్లు నిగ్రహించువారని యర్థమగును. “ ధియం ఈరయతో ” యని మఱికొందఱు విగ్రహము చేసినారు. బుద్ధినిఁ బ్రేరించువాఁడని యర్థమగును. శబ్దార్థమెటులయిన నుండనిండు, సుఖదుఃఖములు సమముగఁ జూచు శక్తికలవాఁడుగ నుండవలెనని భావము. అట్టివాఁడు ఆధ్యాత్మికాది త్రివిధదుఃఖములు సహించుచుండును. వానికి బ్రహ్మానుసంధానమార్గము దొరకును,

లేనిదానికి నునికిలేదు, కలదానికి లేమిలేదు. ఈ రెంటినిశ్చయమును బ్రహ్మవేత్తలచేత జూడఁబడెను.

సుఖదుఃఖములను శీతోష్ణములను సహింపఁగల తితిక్షుత్వము బ్రహ్మవేత్తకునెటు సంభవించుననఁగా, శీతోష్ణాది ద్వంద్వము లనిత్యములని బ్రహ్మవేత్త తెలియును కావున వానిని సహింప నలవియగును. లేనిపగు శీతోష్ణాదులు సహించుటకష్టము కాదు.

ఆక్షేపణ:—లేనివానికి నున్నదియను ప్రసక్తియేయుండదు. ఇఁక సహించుటకు వీలగునని చెప్పుటచే "అప్రసక్తప్రతిషేధ" మను దోషముగాదా?

సమాధానము:—లేనిదానికి నునికిలేదని చెప్పఁబడిన వచనము నరుఁ గుంచేటికొమ్ము వలె లేదనియర్థముకాదు. వ్యవహారదశలోని ప్రత్యక్షప్రమాణము మొదలగు ప్రమాణముల చేతనున్నట్లు గనఁబడుచుండినను త్రా డునందు భ్రాంతిచేఁ గలిగిన పామువంటివని తెలియవలెను. వ్యావహారికదశయందుఁ గనఁబడు పదార్థముల యొక్క తాత్త్వికయదార్థస్థితినిఁ దెలుపఁజాలని ప్రమాణములు ప్రమాణములుకావు.

"వాచారంభణం వికారోనామధేయం" నామరూపములు వాగా[illegible] మాత్రమని తెలియవలెను. కావున ప్రపంచమంతయు మిథ్యయని పండితుఁ [illegible]ను. కుండయంతయును మన్నేయని విమర్శవలన మనమెటు తెలియంగఁ [illegible]టులనే తత్వవేత్త ప్రపంచమంతయును బ్రహ్మమేయని తెలియంగును. [illegible]వలెను, [illegible]పంచమంతయును మిథ్యయగును. మిథ్యయనఁగా లేనిదనికాదు. మగువదికాదు [illegible]నిదనియర్థము. స్వాప్నిక ప్రపంచమువలెను, గారడివానిపని బ్రహ్మమే ప్రపంచ[illegible] [illegible]ందులేక నడుమంత్రమున నున్నట్లగపడుచుండునుగాని నిజ యును, లేనిదానివలె[illegible] మిథ్య కార్యకారణ విభాగములేని బ్రహ్మమేసత్యము. [illegible]మేసర్వము. అయితే సద్రూపమగు బ్రహ్మముండి యయినను నున్నదానివలె[illegible]పోవుటకును, నసద్రూపమగు ప్రపంచము మిథ్య యాథార్థ్యమును దెలిసికొనుటకు[illegible]టకును గారణమేమన బ్రహ్మము యొక్క వలయును. తత్త్వవేత్తలు సత్తుసత్తేయని[illegible]జ్ఞానము లేకపోవుటయేయని తెలియంగ [illegible]అసత్తు అసత్తేయనియును తెలి

[illegible] మధుసూదనాది భాష్యకారులు [illegible]పాదించినారు. వీనిని [illegible] వ్యాఖ్యానము వ్రాసినారు

౹. [illegible] ప్రమాణమగు నాత్మ యాకాశమువలెం బరిపూర్ణమగుట వలన నిత్యమని [illegible] ప్రమాణముచేం దెలియును.

సకల పదార్థములున్ను సర్వస్థలము లందుం గనంబడుచుండుట లేదు, [illegible] ప్రకాశకమగు నాత్మ యున్నదనియును, సర్వప్రకాశకమగు [illegible] పదార్థములు కనంబడక పోవలసి వచ్చుననియు. [illegible] ప్రమాణము చేతం గూడ నాత్మ నిత్యముగా నుండునదని తెలియవలెను.

ఆత్మకు నాశము కలుగుననిన నా నాశ మెట్టిది? స్వరూప నాశమా? [illegible] వలన నాశమా? తనంతట నే కలుగునా? ఆధారము నశించుట వలనం గలుగునా? సంబంధము నశించుట వలనం గలుగునా? కారణము నశించుట వలనం గలుగునా? మఱి దేనివలనం గలుగును?

ఆత్మ నిరవయవము కావున [illegible] దేహమువలె నశింపదు. [illegible] స్వరూపనాశంబు గలుగదు. ఆత్మ [illegible] సకల పదార్థములను [illegible] పోవుట వలనను; సర్వమును దానే [illegible] వలనను, తానే కర్తయును కర్మమును నగుటకు వీలు లేదు గనుకను, [illegible] నేగాని [illegible] నేగాని యాత్మకు [illegible] ము కలుగదు. "స్వే మహిమ్ని" యను "శ్రుతిప్రమాణాను సారముగ" నాత్మ తన మహిమ యందే యున్నది. అన్యమగు నాధారము లేదు. కావున నాధారనాశము [illegible] యాత్మకు నాశము కలుగుచున్నదని పలుకుటకు రాదు.

[illegible] మఱియు నాత్మ యవయవములు లేని కారణంబున ద్రవ్యగుణక్రియాదుల వలెను [illegible] గలుగుటకున్ను వీలు లేదు. కావున సంబంధము నశించుట వలన [illegible] మగునది కాదు [illegible] లేదు.

బ్రహ్మమే ప్రపంచ[illegible]వ్వాండు లేడను శ్రుత్యర్థ ప్రమాణమును బట్టి కారణ[illegible]యును, లేనిదాని వలెనే [illegible] కలుగుననుటకున్ను వీలు లేదు.

[illegible]యయినను ఉన్నదాని వలెనే [illegible] కే విధమగు నాశము లేదని చక్కని విమర్శచే యాథార్థ్యమును దెలిసికొనుటకు[illegible] వాండు నేను లేదని తనకే యభావము [illegible]యును. తత్త్వవేత్తలు సత్తును సత్తే యని[illegible]

తత్త్వజ్ఞానముచేత భ్రాంతివదలినతోడనె శరీరములున్నైతము పోవుననియును దెలియవలెను. ఇంక నాత్మయ ప్రమేయమనియున్నది. ఎలయన; ప్రత్యక్షాది ప్రమాణములు నాత్మపదార్థములను దెలుపునుగాని యాత్మను దెలుపవు. అయితే వేదాంతవేద్యుడని యున్నదికదా? ఆ వాక్యము తప్పాయనినచో, తప్పుకాదని పలుకవలెను. ఏలయన; వేదాంతమాత్మయొక్క యనాత్మధర్మముల యారోపణమును మాత్రము పోగొట్టఁగలుగునుగాని కేవలాత్మను దెలుప ప్రమాణముకాదు. అనఁగా; అన్యధర్మములు కాని కర్తృత్వము భోక్తృత్వము మొదలగునవి యాత్మయందున్నట్లు కనఁబడుచుండినను నవి యాత్మధర్మములు కావనుటకు వేదము ప్రమాణమగునుగాని కేవలాత్మకుఁ బ్రమాణముగాదు. ఆత్మయప్రమేయమేను, ఆత్మశబ్దరహితుఁడు స్పర్శరహితుఁడు కావునఁ బ్రత్యక్షప్రమాణమునఁ దెలియఁబడఁడు, ఆత్మకు లింగము (చిహ్నం) లేదు కావున ననుమానప్రమాణముచేఁ దెలియఁబడఁడు, హేతుస సాదృశ్యము లేనివాఁడగుటచే నుపమానప్రమాణముచేతఁ దెలియఁబడఁడు. ఆగోచరుఁడును నగ్రాహ్యుఁడుగను, నగోత్రజుఁడు నగుటచే నామరూప జాత్యాదులు లేనందున శబ్దప్రమాణముచేతఁ దెలియఁబడఁడు. ఒకటి కుదరకపోవుటచేత వేఱొకటియున్నదన్నట్లు, ఆత్మవిషయమై యట్టిదేదియును లేకపోవుటవలన అర్థాపత్తిప్రమాణముచేతఁ దెలియఁబడఁడు. సత్పదార్థమగుటచేత " అనుపలబ్ధి " ప్రమాణముచేతను దెలియఁబడఁడు. వాక్కుచేతఁ దెలియ శక్యము కానివాఁడగుటచేత "ఐతిహ్య " ప్రమాణముచేఁ దెలియఁబడఁడు. ఏబ్రహ్మ మన్యాపేక్షలేకయే జ్ఞానా[illegible]యున్నదియో, యేబ్రహ్మము సర్వవస్తు సాధకమగుటవలన నన్నిటికిఁ [illegible], యాబ్రహ్మము ప్రమాణాపేక్షలేకయే ప్రకాశించుచున్నదని తెలియవలెను.

న[illegible]

[illegible]వ్రాయఁబడిన మూడుశ్లోకములచేత భగవంతుఁడు బోధించిన యంశముల ఫలితార్థ[illegible]

" త్వం " ప[illegible]మయిన శరీరము జన్మాదులు కలదగుటచే నని[illegible]పున దుఃఖింపఁదగినది[illegible]

" సదసత్వ్యార్థ[illegible]త్మయో జన్మము లేదగుటచే నిత్యుఁడు, [illegible]కాఁడు,

యింకను పెక్కు కారణములున్నవైన దేహముగాని, యాత్మగాని దుఃఖింపఁదగిన విషయ భూతులు కారు.

"సంకరో నరకాయైవ కులఘ్నానాం" అనియును

"కథం భీష్మ మహం సంఖ్యే" యనియును,

నీవు పలికితివి. పాపక్రియకును దత్ఫలానుభవమునకును ... నకును నాత్మ కారణంబని నీవు తలంచి మాటలాడితివి. ఆత్మతత్త్వము నీకుఁ దెలిసి యుండినచో నీవిటు మాటలాడుచుండవలదు.

పదునారవ శ్లోకంబున "ఉండునదియున్నది. లేనిది లేదు" అను తెలుపఁదగినమాట మహానుభావుండగు భగవంతుఁడాడియుండునాయని కొందఱు పలికెదరు కాఁబోలు. నిజమగు నర్థమది కాదు. దేహాత్మకు దేహము నశించుగల భేదము బోధించువాక్యమది. దేహమెప్పుడైనను నశించునది కావున నది యిప్పుడగపడు చుండినను లేనిదనియేయని అర్థమనియు, ఆత్మ నిత్యవస్తువు కావున నది యగపడకయున్నను నుండునదియేయనియు నర్థము. పదునేడవ శ్లోకమున "ప్రపంచమంతయు నాత్మ నిండియున్నదనియు నది నాశమొనరింప నలవి కాదనియును బలుకఁబడి నది. ప్రపంచము నశించునదని పలుకఁబడినది కదా? ప్రపంచమునందుఁగల యేవస్తువ యినను లేకపోవునట్టిస్థితి యెప్పుడైనను గలిగియుండినదియా? ఉండునా? ఉండఁబోవునా? ఎప్పుడైనా యొక రూపమున నుండును గాని, యది లేమి కలుగదు గదా? వస్తువు యొక్క రూపము నశించినను నా వస్తుసంబంధిక పరమాణువులు వేఱు రూపమున నుండును గదా? అవి యెప్పటికిఁబోవును? నశించునను పదమునకు బొత్తిగ లేకపోవునని యర్థము చేయుట సమంజసము కాదు, కావున "ఆత్మ" ప్రపంచమంతయును వ్యాపించియున్నదని భగవంతుఁడు పలికినది నిజము. ఆత్మకు విశేషణము లుపయోగించు నపుడు "అవినాశి" "అవ్యయ" యని యేకవచనంబునఁ బలుకఁబడినది కావున "నాత్మ" యొకటియని యద్వైతులు వాదించుచున్నారు. ఆ శబ్దములు జాత్యైకవచనములుగఁ గొనఁదగినవని యద్వైతులు కానివారు వాదించుచున్నారు. ఈ వాదము లెట్లున్నను మనకు నే ప్రయోజనమున్ను లేదు. మనకు వలయు నది యాత్మ చరాచర ప్రపంచమంతయును నిండియున్నదను నంశమొక్కటియును.

“ ఆత్మయనవెద్ది? ” చైతన్యమా? జ్ఞానమా? ఉభయమా? ఈ ప్రశ్నలకు సమాధా
నములు వేదాంతగ్రంథములలో ననేకములున్నవి. వానిని వ్రాయఁబూనినచో
నుపన్యాసంబు గొప్పదియయి ముఖ్యాంశము లందులో మునిఁగిపోవును కావు
మనమిపుడు దెలుపవలసినదేమన “ ఆత్మ, యుపాధిభేదములచే ననేకనామములఁ
గొనినదని చెప్పినఁజాలును. ఆత్మకు సర్వవ్యాపకత్వ మారోపించినపుడు ప్రాణము
లేకపడిన స్థాణువులయందు సైత మాత్మయుండునా? అటులయిన నవియు మన
లెనే సజీవ వస్తువులయి యుండవలెనుగదా? అని ప్రశ్నింపవచ్చును. స్థాణువుల
సైతము సజీవవస్తువులేను. అయితే వానికి మనవలె జ్ఞానేంద్రియ మనోబుద్ధ
హంకారములు లేనందున నవి స్థాణువులుగఁ బడినవి. ఇంతకుముందు మనలో
నొకరు జీవాత్మనుగుఱించి యుపన్యసించుటలోఁ బాశ్చాత్యగ్రంథము లనేకముల
పరిశోధించి వాళ్లకుసైతము ప్రాణమున్నదని బహుప్రమాణములతో నిర్ధరించినార
ఆవిషయము మఱల నిచటవ్రాయనేలయని వదలితిని. ఆత్మకుఁ గర్తృత్వముగాని
భోక్తృత్వముగాని లేదని ముందుశ్లోకమున భగవంతుఁడు పలుకుచున్నాఁడు. ఈ
శ్లోకములను జదివి చక్కఁగ విమర్శించినచో నిరీశ్వర పరిణామవాదములిందు ఖ
డింపఁబడినవని తెలియఁబడును.

[ఎ] సర్వతః వ్యాపించినది పరబ్రహ్మమని ద్వైతార్థము.

[బి] ఆత్మలేక,పరబ్రహ్మమనియద్వైతార్థము.

[ఎ] పరబ్రహ్మము తెలియఁదగినవాఁడని ద్వైతార్థము.

[బి] తెలియనశక్యుఁడని యద్వైతార్థమనఁగా

వ్యతిరేక గుణములచేఁ దెలియఁదగినవాఁడుగాని స్వగుణములచేఁ దె
లుపఁదగినవాఁడుకాఁడని తెలియవలెను.

2. 19. : “ య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్.
ఉభౌ తౌ న విజానీతో, నాయం హన్తి న హన్యతే”.

ఈ యాత్మచంపునని తలఁచువాఁడును, చంపఁబడునని తలఁచువాఁడు
దెలిసినవారుగారు. ఆత్మచంపునట్టిదియును గాదు. చంపఁబడునదియుఁగాదు.

ఈ శ్లోకార్థమిదేరీతిగ కఠోపనిషత్తులోఁ బలుకఁబడినది. “ నతదశా
తికించన? “ నతదశ్నాతికశ్చన ” ఈ యాత్మ దేనినిఁబొందదు . ఈ యాత్మ నెవ

ను నపహరింపఁడు. ఆత్మ, యవయవములు లేనిది, క్రియాహీనమైనది, శాంతమైనది, ఆత్మ సకలప్రాణకర్మములను జూచును. చిత్స్వరూపమనఁబడును; దృశ్యము లేనిది, గుణము లేనిది. వృక్షము చలించినను దానిలోపలనుండునట్టి యాకాశమవయవములు లేనిదగుటచేఁ జలింపక యుండునటుల, దేహేంద్రియాదులు చలించినను వానిలోపలనుండునట్టి యాత్మచలింపదు. ఆత్మకుఁగర్తృత్వముగలదని తార్కికులును, నాత్మనశించునను చార్వాకులునుఁ దెలియని వారనియిందుఁ జెప్పఁబడినది.

[ఎ] ఆత్మనిష్క్రియుఁడని యద్వైతార్థము.

[బి] పరమాత్మనిష్క్రియుఁడగునుగాని యాత్మక్రియాశక్తికలవాఁడని ద్వైతార్థము.

2. 20. "నజాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః।
అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో నహన్యతే హన్యమానే శరీరే"

అర్జునా! ఈయాత్మ యెప్పటికినిఁ బుట్టువాఁడును, మరణమును బొందువాఁడునుగాఁడు. పరియును కొంతకాలముండి పిమ్మట లేకపోవువాఁడునుగాఁడు. కొంతకాలము లేక పిమ్మట నుండు వాఁడునుగాఁడు, కావునఁ బుట్టువులేనివాఁడనియును నాశములేనివాఁడనియును సర్వకాలములయందును నొక్కవిధముగానే యుండువాఁడనియును; ననాదిసిద్ధమైన వాఁడనియును తెలియుము కావుననే యాత్మ యాత్మశరీరము మాఱిపోవుచున్నప్పటికిని మాఱిపోవువాఁడు కాఁడని తాత్పర్యము.

ఈ శ్లోకార్థమున్ను కఠోపనిషత్తులోనిది. ఆత్మకువికారములు లేవు. వికారములెవ్వనగా "పుట్టుట, ఉండుట, వృద్ధినిఁబొందుట, మాఱురూపమందుట, కృశించుట, నశించుట, ఇవియేషడ్భావ, వికారములని సాంఖ్యులు మొదలగువారు చెప్పినవి. ఈశరీరము ఖడ్గాదులచేతఁగొట్టఁబడుచుండినను; కుండనుబగులఁగొట్టినపుడు కుండలోని యాకాశము గొట్టఁబడనట్లు దేహమునందలి దేహమునందలి యాత్మకొట్టఁబడదు. మరణమునందదు.

(ఎ) సంపూర్ణముగా శాశ్వతుఁడైనవాఁడు పరబ్రహ్మయనిన్ని జీవుఁడల్పనికి పోఁబడినవాఁడనిన్ని ద్వైతులు.

(బి) ఉభయములొక్కటేయనిన్ని "ఆత్మ" యనుశాధి యుక్తుఁడనిన్ని నద్వైతులు.

2. 21 " వేదావినాశినం నిత్యం య ఏన మజ మవ్యయం ।
" కథం స పురుషః పార్థ కం ఘాతయతి హంతి కం ॥

అర్జునా! అంతటను సత్తారూపముగనుండునట్టి యీ యాత్మ షడ్భావవికారము లేనివాఁడయి సదా కాల మేకవిధముగ నుండువాఁడని యాత్మస్వరూపము నెవ్వఁడెఱుంగునో వానికి నాత్మకంటెను వేఱు పదార్థ మేదియును లేదు. అర్జునా! నీవు యుద్ధమం దెవరినిఁ జంపినను జంపించినను నీవు చంపువాఁడవును, జంపించువాఁడవును, గానేరవు గనుక సంకోచింపక యుద్ధమొనర్పుము.

దేహము వికారములందుచుండినను దేహిమాత్రము కూటస్థుఁడై యే వికారమునుం బొందకయుండునని తాత్పర్యము. అది యెట్టు లనఁగా:-కూటమనఁగా గాఁచిన బంగారమును గొట్టుటకుఁ జోటయినదియును బైన నలుచదరముగ నేర్పరుపఁబడినదియునైన యినుపముద్ద. దీనిని దాగర లేక అట్టెడయని పిలుతురు. ఆకూటమందు సాగగొట్టఁబడి పెక్కు నగలై పెక్కు వికారములను బంగారమందును గాని యాకూటముమాత్రమే వికారమును బొందక యెప్పటికి నొక్క రీతిగానే యుండును. ఆవిధముగానే యాత్మ, యధిష్ఠానమైన తనయందుఁ బ్రపంచ మనేక వికారములను బొందినను తానుమాత్రమే వికారమును బొందనివాఁడై యున్నాఁడు. దీని నెఱింగిన విద్వాంసుఁ డవిక్రియుఁడే యగును. లోకమందు చైతన్యమనఁగా జ్ఞానరూపమైన బ్రహ్మమంతటను నిండియున్నది. ఆ చైతన్యము మనుష్యాదులందు మాత్రము ఇంద్రియాదులనెడి తగినసాధనము లుండుటవలన వస్తుజ్ఞానముఁ గలిగించుచున్నది. ఘటాది జడవస్తువులందు నా చైతన్యముండినప్పటికిన్ని ఇంద్రియాదులనెడి తగిన వస్తువులు లేకుండుటచేత వస్తుజ్ఞానము కలిగింపకున్నది. వస్తుజ్ఞానమెటు కలుగు ననఁగా:- అంతఃకరణము దీపకాంతివలె విషయములను బొందినపుడు బుద్ధివృత్తియనఁబడును. ఆ బుద్ధివృత్తియే విషయములను దెలియఁబఱచునట్టిది. ఆ బుద్ధివృత్తియు నజ్ఞానమనఁగా అవిద్యచేతియుండును. కావున విషయజ్ఞానమందు సైత మజ్ఞానము చేరి, వ్యవహరింపఁబడుచున్నది. అట్టి వ్యవహారముచేత నుపలబ్ధియయిన యాత్మ, యవిద్యాప్రయుక్త మిథ్యాసంబంధ కారణంబునఁ గల్పింపఁబడుచున్నది. అవిద్యాప్రయుక్త మిథ్యాసంబంధము వదలినతోడనె " అహంబ్రహ్మాస్మి " యను నిజమగు జ్ఞానము సిద్ధించును; అట్టి జ్ఞానమందిన విద్వాంసుఁడే, ఆత్మ యని వ్యవహరింపఁబడుచున్నాఁడు, అజ్ఞానప్రయుక్త మిథ్యాసంబంధ జ్ఞానమెంతవఱకు నుండునో

యంతవఱకు బుద్ధివృత్తియుండును. అవిద్యోపాధి సంబంధించినదివరకు నుండదు. అసత్యమైన యవిద్యోపాధిచేతఁ గలిగినది యసత్యమేయగును. ఆత్మస్వరూపుఁడగు విద్వాంసుఁ డవికారముననుండును.

పై శ్లోకమునందాత్మను తెలిసినవిద్వాంసుఁ డాత్మయే యగునని యును నట్టివాఁడెవరిని జంపును? ఎవరినిఁ జంపించునని యర్థమిచ్చుచుండును.

ఆక్షేపణ ప్రశ్న:—పై శ్లోకమునందెవ్వఁడీ యాత్మను షడ్భావ వికారములు లేనిదని తెలిసికొనునో వాఁడు కర్తయునుగాఁడు, ప్రేరకుఁడునుగాఁడని చెప్పబడినదికదా? దీనిని నేను తెలిసికొనుచున్నానని ప్రతిమానవుఁడును బ్రతివిషయమందును చెప్పుచున్నాఁడుగదా! తెలిసికొనునట్టిది యెద్ది? దేహమా? ప్రాణమా? ఇంద్రియములా? మనస్సా? అహంకారమా? విశ్వుఁడా (జాగ్రదవస్థాభిమానియా!) తైజసుఁడా (స్వప్నావస్థాభిమానియా?) ప్రాజ్ఞుఁడా (నిద్రావస్థాభిమానియా?) దేహమేయైనయెడల స్వప్నకాలమునందలి దేహమా? జాగ్రదవస్థయందలి దేహమా? రెండుదేహములునా? వీరన్నిటికంటెను వేఱైనవాఁడా?

సమాధానము:—తెలిసికొనుచున్నవాఁడు పైవారెవ్వరునుగాఁడు. దేహాదులకంటెను వేఱగు నాత్మయె తెలిసికొనువాఁడని తెలియుము. అది యెటులనిన:- నేనను శబ్దమున కర్థమైనది స్వప్నావస్థయందలి దేహమయ్యెనేని, నది, జాగ్రదవస్థయందు లేకపోవుటవలనను, జాగ్రదవస్థయందుఁగూడ నేనను వ్యవహారముండుటవల్లనున్ను, స్వప్నావస్థతోఁగూడ నేనను వ్యవహారము నశింపకయుండుటవల్లను, నేనను శబ్దమునకు నర్థమైన జ్ఞాత స్వప్నావస్థయందలి దేహముకాదని యెఱుంగవలెను. ఇటులనే జాగ్రదవస్థయందలి దేహమే నేనను శబ్దమున కర్థమైనయెడల స్వప్నావస్థయందిదేహము లేకపోవుటవలనను, ఆ స్వప్నావస్థయందు నేనను వ్యవహారముకలిగి యుండుటవలనను, జాగ్రదవస్థయందలి దేహముకూడ కాదని యెఱుంగవలయును.

అయితే నేను బోవుచున్నానని చెప్పినతోడనే పోవుచున్నది దేహమే గనుక నేనను శబ్దమున కర్థమైనది జాగ్రద్దేహమేయని యనఁగూడదు. నేను దేవతలకుఁ బ్రీతిగలుగునట్లు యాగాది పుణ్యకర్మములాచరించి స్వర్గమునకుఁబోవుదునని చెప్పినపిమ్మట స్వర్గమునకుఁ బోవునట్టిది యీదేహము కాకపోవుటవల్లనున్ను మరణమునందిన దేహమునందు నేనను వ్యవహారము లేకపోవుటవల్లనున్ను జాగ్రద్దేహమునకు నేనను వ్యవహారము సంభవించుటకు వీలులేదు. మఱియు నొకటియుండునపుడు వేఱొకటియుండుట సంభవింపదుగనుక జాగ్రద్దేహ స్వప్నదేహములు రెండును నేనను శబ్దమున కర్థమగుట విరుద్ధము.

ఇఁకఁ బ్రాణమంటిమా ప్రాణము జడపదార్థము. జ్ఞానములేనివస్తువు, కావున తన్నుఁగాని తనకంటె వేఱయినదానినిఁగాని తెలిసికొనుటకుఁదగిన శక్తి కలుగదుగనుక నేననునది ప్రాణముకూడఁగాదని యెఱుంగవలెను. మఱియు సకల విషయములు గ్రహించునది యొక యింద్రియమేకాదు. ఒక్కొకవిషయము నొక్కొకయింద్రియము గ్రహించుచుండున్ను కావున నొక్కయింద్రియము నేననుటకుఁగాని, సకలేంద్రియములు నేననుటకుఁగాని వీలులేదుగనుక నింద్రియములుకూడ నేననుటకువీలులేదు. ఇఁక నేనను శబ్దమున కర్థమైనది వికారములేనిది యగుటవల్లను, అహంకారము వికారసహితమయిన దగుటవల్లను నహంకారముకూడ నేనుగాదని తెలియవలెను.

అయితే "నేఁ దెలిసికొనుచున్నాను" అని చెప్పునపుడు తెలిసికొనుచున్నది యహంకారమే కావచ్చునని యనఁగూడదు. ఎందుకనః-అహంకారము స్వాయముగా జడమగుటవలన నేనని తెలియునది యహంకారముకాదని తెలియవలెను. బాల్యాది వికారనాశనమువలన నహంకారనాశమున్ను గలుగుచున్నది. అయినను బాల్యమునందనుభవించినది ముసలితనమున జ్ఞప్తికివచ్చుచున్నది ఈ యనుభవమునుబట్టి చూడఁగ వికారముఁగలదియునయ్యె వికారములతోఁగూడ నశించునదియును నైన యహంకారమునకుఁ దెలిసికొనునట్టి శక్తిగలుగుటకు వీలులేదుగనుక యహంకారము "నేను" గాదని తెలియవలెను దహనశక్తి యగ్నికి సహజమైనరీతిగఁ దెలిసికొనుశక్తి యాత్మకొక్కదానికేఁదప్ప మఱియొకదానికి లేదనుట సిద్ధాంతము. మఱియును నాకీ యహంకారము దుష్టమైనదని చెప్పునపుడు అహంకారము తెలియఁబడునదియును, దాను తెలిసికొనుచున్నవాఁడును నగుటవలనఁ

గూఢ సహంకారార్థము నేనుగావని యెఱుంగవలెను. మఱియును విశ్వ, తైజస, ప్రాజ్ఞులు ముగ్గురను తెలిసికొనువానికంటె భిన్నులగుటవలన నేనుగావని తెలి యవలయును.

"కంఘాతయతిహన్తికం" యనియున్నది. ఆత్మ తన్నుఁదానే చంపు కొనుననుట్టిదియు నొకయాత్మ మఱియొకయాత్మను జంపించుననుటదియును కేవల విరుద్ధధర్మములు. ఊహించుటకునైన నలవి కానివి, ప్రామాణికవిషయములు కావు. తార్కికుఁడాత్మకుఁ గర్తృత్వ మారోపించుచుండెను. చార్వాకుఁడాత్మకు వినాశమారోపించుచుండెను కావున "ఉభౌతౌనవిజానీతో నాయంహన్తి నహన్యతే" యని సిద్ధాంత మొనర్పఁబడినది. నతదశ్నాతికించన, నతదశ్నాతికశ్చన" (అది దేనిని భుజింపదు. దానినెవఁడును భుజింపఁడు) అని పలుకఁబడినది. పైన వ్రాయఁబడిన మూఁడుశ్లోకములున్ను కొన్నిశబ్దములుమాత్రము మార్చి కఠోపనిష త్తులోనున్నవి. అవి యెవ్వియన,

"నజాయతే న మ్రియతే వావిపశ్చిన్నాయం కుతశ్చనబభూవకశ్చిత్,
"అజోనిత్యశ్శాశ్వతోయం పురాణోనహన్యతే హన్యమానేశరీరే.
"హన్తాచేన్మన్యతేహంతుం, హతశ్చేన్మన్యతేహతం
"ఉభౌతౌనవిజానీతో, నాయంహన్తి నహన్యతే.
"అశరీరంశరీరేషు అనవస్థేష్వవస్థితం
"మహాన్తంవిభుమాత్మానం మత్వాధీరోనశోచ్యతి.

వధింపఁడు వధింపఁబడఁడను వాక్యమునకు శ్రీ మధ్వాచార్యుల వారొన రించిన కారణములెవ్వియన జీవుఁడు నిత్యుఁడగుటచే వధింపఁబడఁడు; ప్రతిబింబ మగుటవలన నతనికి స్వాతంత్రముగఁ గర్తృత్వములేదు కావున వధింపఁడు.

"తత్త్వమసి" యనెడి యద్వైతవాక్యములోని "అసి" యను బ్రహ్మాత్మైక్య భావమీ శ్లోకమునం దిమిడియున్నదనిన్ని యీ యర్థమునే 13నుండి 18-వ యధ్యాయములలో విస్తరింపఁబడినదనిన్ని మధుసూదన సరస్వతీగారు తమ భాష్యములో వ్రాసినారు.

22 వాసాంసి జీర్ణానియథా విహాయ
నవాని గృహ్ణాతి నరోపరాణి,

" తథా శరీరాణి విహాయ జీర్ణా
" న్యన్యాని సంయాతి నవాని దేహీ।

లోకమునందుఁ బురుషుఁడు చినిఁగిన [illegible] నూతనవస్త్రములను గ్రహించునపుడు తాను నిర్వికారుఁడయి యెటులుండునో యటులనే యాత్మ జీర్ణదేహములను వదలి నూతనదేహములను బొందునపుడు నిర్వికారుఁడై యుండును. అనఁగా నరుఁడు చినిఁగినవస్త్రములనువదలి నూతనవస్త్రములెటు ధరించునో యటులనే యాత్మ జీర్ణదేహములనువదలి సర్వోత్కృష్టమగు నూతనదేహమును బ్రవేశించును. కావున భీష్మాదులకు నీవు హెచ్చుగ నుపకార మొనర్చినవాఁడవగుదువు. ఇట్టి మేలగు కర్మమునందు నపకారమొనర్తు నేమని శోకించుట యనవసరము. జీవి యొక్క దేహానంతరమున పునర్జన్మమందుననునంశ మీ శ్లోకమున స్థిరపఱచుచున్నది. కర్మబంధమునుండి ముక్తినందుటకై జీవి, యనేకజన్మము లెత్తుచుండునని ఫలితార్థము. చెట్టు నశించినను దానివిత్తునుండి మఱియొకచెట్టు పుట్టునట్లు శరీరము నశించినను కర్మబద్ధుఁడైన జీవి వేఱొక శరీరములో దాగియుండును. ఇదివఱకు నాత్మకు వినాశములేదని పలుమార్లు పలికియుండెను. ఇపుడు దృష్టాంతపూర్వకముగ నావిషయము నిర్ధరించి పలుకఁబడినది. అనేకపుణ్యము లార్జించుటకు సాధనము దేహము. అట్టి పవిత్రములగు భీష్మాదుల దేహములు నశింపఁజేసినచో పాపమువచ్చునని యర్జునుఁడు భీతిల్లునేమోయని భగవంతుఁడు శంకించి యీశ్లోకార్థమును బోధించెను. అది యెటులనిన, మానవుఁడు జీర్ణమగు తనవస్త్రమును వదలి నవీనవస్త్రమెటు ధరించునో యటులనే భీష్మాదులు తపస్సుచేతను వయస్సుచేతను క్షీణించు తమ లోకశరీరములను వదలి గాంధర్వాది దివ్యశరీరములంది సుఖపడుదురు. నీవు వారిదేహమునకిపుడు నాశముకలిగించుటచే వారికి శాశ్వతోపకార మొనర్చినవాఁడ వగుదువుగాని మఱియొకటికాదు. దీనికి సంతసింపవలెనుగాని వ్యసనపడుటకుఁ గారణమెద్దియు లేదని భగవంతుఁడు బోధించెను.

23. " నైనం ఛిందంతి శస్త్రాణి, నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయంత్యాపో, న శోషయతి మారుతః ॥

ఆత్మను శస్త్రములు ఛేదింపలేవు. అగ్నిహోత్రుఁడీ యాత్మను గాల్పఁ
గ యాత్మనుఁ దడపి చంపఁజాలవు. వాయువీ దేహము నెండించి

లోకములోఁ బ్రతివస్తువునకును పృథివ్యప్తేజోవాయువులను నాలుగు భూతములలో నేదియేని యొకదానిచేత నాశము కలుగుచున్నది. దానివలన నాత్మకు మాత్రము నాశము కలుగదు. ఆత్మ యవయవములు లేనిదగుటచే, దాని నెద్దియు నేమియును జేయఁజాలదు. పంచభూతములలో నాలుగుమాత్రము పలికి యాకాశభూతమును మాత్రము పలుకక యుండుటకుఁ గారణం బేమనిన నాకాశమునకు నాశము కలుగఁజేయు శక్తిలేనందున దానిని గుఱించి పలుకఁబడలేదు.

24. " అచ్ఛేద్యోయ మదాహ్యోయ మక్లేద్యోశోష్య ఏవచ ।
" నిత్య స్సర్వ గతస్స్థాణు, రచలోయం సనాతనః ॥
" అవ్యక్తోయ మచింత్యోయ మవికార్యోయ ముచ్యతే ॥

" నిత్యస్సర్వగతస్స్థాణు " యనునది సమస్త పదమనిన్ని నిత్యుఁడును సర్వగతుఁడుగను నుండు పరమాత్మయందు దృఢముగ వర్తించు జీవాత్మయని స్వామితు లక్ష్యము చేసినారు. " నిత్యః సర్వగతః స్థాణుః " అని వ్యస్తపదములుగ నద్వైతుల యర్థము.

అర్జునా! ఈ యాత్మ శస్త్రములు మొదలగు సాధనములచేత ఛేదింపఁబడగినవాఁడు గాఁడు. అగ్నిచేతఁ గాల్పఁబడగినవాఁడు కాఁడు. ఉదకముచేతఁ దడుపఁబడగినవాఁడు గాఁడు. వాయువుచేత శోషింపఁబడగినవాఁడు గాఁడు. ఈ యాత్మ మూఁడుకాలములందు నుండువాఁడనియును, సర్వవ్యాపకుఁడనియును మునుపటి యవస్థను వదలి వేఱొకయవస్థను బొందనివాఁడనియును, చలనాదిక్రియలులేని వాఁడనియును, సనాదియైనవాఁడనియును శ్రోత్రములు మొదలుగాఁగల యింద్రియములచేతఁ దెలియ శక్యముగానివాఁడనియును, వికారములేనివాఁడనియును మనస్సుచేతఁగూడఁ దెలియ శక్యముకానివాఁడనియును జెప్పఁబడుచున్నాఁడు. కావున దేహము నశించుటచేత నాత్మ నశింపదు. కాఁబట్టి వ్యసన మందకుము. ఆత్మసూక్ష్మత్వకారణం శరీరములకంటెను భిన్నుఁడని తెలియఁబడుచుటకునై యవ్యక్తుఁడని వచింపఁబడి యుండెను.

24.25. శ్లోకములు:— ఆత్మ నెటియను వ్యతిరేక గుణములచేఁ దెలుపఁబడినవాఁడుగాని భావార్థగుణములచే నెఱుఁగఁజాలనివాఁడని తెలియవలెను

ఎందుకన నాత్మ అవ్యక్తుడు అచింత్యుడు అవికారుడు, ఛేద్యుడు ... ... ములచే నొంతమాత్రమైనను నెఱుంగుటకు సాధ్యుడని శ్రీమధ్వాచార్యుల వారి తాత్పర్యము. సనాతనశబ్దమునకు వేదములచే దెలియంబడువాడని ... ర్థము. అనాదియైనవాడని మిగతవారియర్థము.

25. తస్మా దేవం విదిత్వైనం, నా ను శోచితు మర్హసి॥

అందువలన నీచెప్పంబడిన ప్రకారముగా నీయాత్మను దెలిసికొని దుఃఖించుటకొఱకు దగవు.

ఈ శ్లోకములోని ప్రారంభార్థ శ్లోక ... ... శ్లోకముల ... డినది. ఇప్పటి యర్ధశ్లోకములో దెలుపున దేమనగా అర్జునా! నేనిదివరకు ... చిన యాత్మతత్త్వమును జక్కగ నెఱింగితివేని ... ... శోకింప కారణములేదు. పదునొకండవ శ్లోకమునుండియు ... ... నాత్మయొక్క నిత్యత్వమును గుఱించిన్ని దేహ... యొక్క ... నిత్యత్వమును గుఱించిన్ని తెలుపుచు నావిషయము నర్జునునకు ... ... కారణములు భగవంతుడు పలికినాడు. ఆ... ... ... వ్యసనమునకే కారణంబును లేదని యీయర్ధ శ్లోకమున ముగింపబడినది. తరతి శోక మాత్మవిత్" అను శ్రుతిప్రమాణాను సారముగ నాత్మను దెలిసికొనినవాడు దుఃఖమును తరించునని భగవంతుడీసాంఖ్యయోగ ముపదేశించెనని తెలియవలెను. ఈకష్టతమమగు సాంఖ్యోపదేశ మర్జునునకు జక్కగబోధ... ... లేదోయని భగవంతుడు సందియించి కాబోలు సాంఖ్యబోధనమును ... ... మఱియొకవిధముగ లోకానుభవము రీతిగ బోధింప నుద్యుక్తుడయ్యెను.

26. అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతం॥
తథాపి త్వం మహాబాహో, నైనం శోచితు మర్హసి॥

అర్జునా! ఒకవేళ నీవీయాత్మ సర్వకాలములయందును బుట్టుచుండునని యును మరణమును బొందుననియును దలంతువేని నట్లైనను మానవునకు జనన మరణములు గలుగుట సహజమే గనుక నీవు వ్యసనమును బొందుటతగదు.—

[౧] ఆత్మ నిత్యుడైనను దేహము పుట్టినపుడు పుట్టును, మరణముతో ... ...లవాదము.

[2] ఆత్మ జ్ఞానస్వరూపుఁడైనను ప్రతిక్షణము నశించు చుండునని సౌగతులనఁగా బౌద్ధులవాదము.

[3] దేహమే యాత్మ. అది స్థిరముండనందువలన, ప్రతిక్షణమునఁ బరిణామము గలది. జనన నాశములు బొందునని చార్వాకుల మతము.

[4] ఆత్మ దేహమునకంటె భిన్నుఁడయినను దేహముతోఁ బుట్టును దేహముతో నశించునని కొందఱి వాదము.

[5] ఆత్మ సృష్టికిముందు మొదటి కాలమునందే [illegible] బు [illegible] నొక దేహము పోయినపుడు మఱియొక దేహమునందుఁ బ్రవేశించు [illegible] ప్రళయకాలమునందు [illegible] మఱికొందఱు చెప్పుచున్నారు.

(6) ఆత్మకు నాశము [illegible] వాస్తవముగ జనన మరణములు లేవని [illegible] దేహసంబంధముచేత జనన మరణములు కలుగుచున్నవనియును, కొందఱు పలుకుచున్నారు.

అర్జునా! పైమతములలోపల నీవేమతము ననుసరించినను, వ్యసనపడు [illegible] బుద్ధి. ఏలయన మానవులకు జననమరణములు సహజములు. [illegible] మతమువారు [illegible] పరలోకమున్నదని యంగీకరింపరు. కావున సహజముగ గలుగు జననమరణములకుఁ జింతిపనేల?

27. జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ
తస్మా దపరి హార్యేర్థే నత్వం శోచితు మర్హసి.

[illegible] జావు, చచ్చినవానికిఁ బుట్టుకయును గలుగుట [illegible] యున్నది. కావున నవశ్యకముగాఁ గలుగుచున్న జనన మరణముల [illegible] నీవు వ్యసనమును బొందుట యుచితముగాదు.

[illegible] దేహమునకుంబలె స్వాభావికములని నీవెం [illegible] నెవ [illegible]ము గాదు. ఏదిస్వాభావికమో యదియు [illegible] గాను వ్యసనపడనేల? ఇంకఁ బుత్ర మిత్రాది [illegible] విషయమున విషాదముండెనా [illegible] దానికిసమాధానము విని [illegible]

" అనివార్యములగు విషయములందు మానవుఁడు చేయఁదగినదియు
" ఏమియును లేదు. అవి యెవ్వియన:—

(1) జననమరణము లందఱికిఁ దప్పినవి కావు.

(2) యుద్ధము నీవు చేయకున్నను భీష్మాదులు చావక నిలువరు.

(3) నీవును నెన్నఁడో యొకదినము చావవలసిన వాఁడవు,

(4) యుద్ధములోఁ జావు నిజము. అటులని యోధుఁడు యుద్ధము వదలఁడు. వదలినఁ బాపము వచ్చును.

(5) నీవు చంపుట తప్పినది కాదు. దైవశాసనమది.

28 అవ్యక్తాదీని భూతాని, వ్యక్తమధ్యాని భారత,
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా

ఆ పుత్రమిత్రాదు లుత్పత్తినొందుటకు మున్ను వ్యక్తములు కావు. అనఁగా కనఁబడునవి కావు, మరణము నొందినపిదపఁ గనఁబడవు. మధ్యకాలమున మాత్రము గనఁబడును. భ్రాంతిచేఁ దోఁచునట్టి యింద్రజాలరూపముల దృశ్యమయ్యెనే యని చింతింప నగునా? యథాస్వప్న ప్రపంచోఽయం, మయి మాయావిజృంభితః తథాజాగ్రత్ప్రపంచోఽయం మయిమాయావిజృంభితః. ఎట్లు స్వప్న ప్రపంచము నాయందు మాయచే విజృంభించునో యటులనే యీ జాగ్రత్ప్రపంచము గూడ నాయందు మాయచే విజృంభించు చున్నదని తాత్పర్యము. అర్జునా: స్వప్నమునఁ బుట్టిన శోకమునకు జాగ్రత్తయే ప్రతీకారమయినటుల నజ్ఞానమునఁ గలిగిన శోకమునకు జ్ఞానమే ప్రతీకారమని తెలియుము.

ఇదే యర్థము నిచ్చునట్టిన్ని యించుమించుగ నిదే పదము లున్నట్టిన్ని శ్లోకము స్త్రీ పర్వములోనున్నది.

" అభావాదీని భూతాని, భావమధ్యాని భారత
" అభావనిధనాన్యేవ, తత్రకాపరిదేవనా ॥ప॥

స్థూలసూక్ష్మ భూతముయొక్క సముదాయమే స్వరూపముగల శరీరములు పుట్టకమునుపు కనఁబడవనియును పుట్టినపిదప మరణమువఱకు నగపడుచుండుననియును బలుకునది "దృష్టిసృష్టి" న్యాయ మనిపించుకొనును. శక్తిని జూచుట

...గలుగునట్టి రజతస్ఫూర్తి దృష్టిదోషముచేఁ గలిగిన భ్రాంతి. నిజమెఱింగినపిదప రజతభ్రాంతి పోయి యది శుక్తియే రజతముగాదను తెలివివచ్చును. అవిద్యాప్రాబల్యమున దేహమే యాత్మయను భ్రాంతికలుగును. ఆత్మ తత్త్వజ్ఞానమును నవిద్యాసంబంధిభ్రాంతి నవలంబించికొనువానికిఁ దత్త్వజ్ఞానోదయమై శోకమోహాదులంటవని భావము. ఆత్మ తత్త్వ మెఱింగనట్టివే యని నిన్నొకని దూషింపనేల? ఆత్మ తత్త్వ మెఱింగక పెద్దలుభ్రాంతి నందుచున్నారు.

29 " ఆశ్చర్యవత్ పశ్యతి కశ్చిదేన, మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః॥
" ఆశ్చర్యవచ్చైన మన్యః శృణోతి, శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్

ఈశ్లోక మన్వయక్రమ మిథ్యావాదమును బలపఱచుచున్నది. ఇందుఁగల యాశ్చర్యశబ్దమునకు మాయ యర్థమని కొందఱు తలఁచిరి. ప్రళయకాలమున సర్వభూతములు బ్రహ్మమునందైక్యమగును కావున నవ్యక్తములు, సృష్టిసమయమున నైంద్రజాలికుని మాయాసృష్టివలె సర్వభూతములు వ్యక్తమగును; మఱల లయకాలమున బ్రహ్మమునందడఁగి సర్వభూతములవ్యక్తములగును కావుననె శ్లోకార్థ మన్వయించునని భావింతురు.

అర్జునా: ఈయాత్మను నొకానొకఁడు మహాదాశ్చర్యముఁ జూచుచున్నాఁడు. ఆరీతిగనే మఱియొకఁ డద్భుతమునొందుచుఁ బలుకుచున్నాఁడు. మఱియొకఁడా ప్రకారముగనే యచ్చెరువందుచు వినుచున్నాఁడు. చూచియును, చెప్పియును, వినియును నీయాత్మను తెలిసికొనలేకయే యున్నాఁడని యర్థము.

ఈయాత్మ సులభముగఁ దెలియశక్యుఁడుగాఁడు. కావుననే యనేకులు తెలియలేక చీకాకుపడుచున్నారు. నిన్నొకని దూషింపనేల? ఉపాధిసహితుఁడగునట్టి నిన్ను, నేననుతలంపునకు విషయుఁడగునట్టి నిన్ను ప్రత్యగాత్మను గష్టపడి యెవఁడయిన నొకఁడు తెలిసికొనినప్పటికిని కేవలాత్మను తెలిసికొనుట కష్టతమమని యెఱుంగుము. ఆత్మదర్శనము దుర్లభమని శ్లోకముయొక్క ప్రథమపాదముననే పలుకఁబడినది. అట్టియాత్మ విషయమును గుఱించి పలుకుటయు, వినుటయు, విని నది తెలిసికొనుటయుఁ గేవలదుర్లభములని వచింపఁబడినది. ఆకారణంబుననే యాత్మ విషయము పలుకువాఁడును వినువాఁడును నరుదని తెలియవలెను. ఒకవేళ, ననఁగా యొకమహానుభావునకు నాత్మదర్శన మయినను, నట్టివాఁడే యొకఁడు పలి

—తీసను, మఱియొకట్టివాఁడే యొకఁడు వినినను, నెట్టివానికిని నాత్మసాక్షాత్కారము కలుగుట కడుదుర్లభమని నాల్గవపాదంబున వచింపఁబడినది.

భగవంతుఁడు తాను సెలవిచ్చిన సాంఖ్యోపదేశవాక్యమునకుఁ జక్కఁగ బోధ పడినదో లేదోయని సందియించి యొకవేళ బోధపడనిచో “వక్తృదేవహిత ప్రాప్య శ్రోతా యత్ర న బుధ్యతే” యను న్యాయానుసారముగఁ దాఁ బలికినపలుకు లర్జును నకు నర్థముకాక యుండినయెడల బోధకవక్తలపలుకునది బాధించుటకాని యత్యంత మేయని యర్జునుఁడు తన్ను దూషించునేమోయని సందియించి యాత్మవిషయ మును గుఱించి పలుకుటయుఁ దెలిసికొనుటయుఁ గడుకష్టంబని యనుజ్ఞాపనకై యీశ్లోక మును బట్టి యర్థము సేయనగును.

ఈశ్లోకమునందలి ‘“ఆశ్చర్య” శబ్దమునకుఁ బూర్వమెన్నఁడు జూడఁబడ నట్టియు నద్భుతమైనదియు నిప్పుడు క్రొత్తగఁ గనఁబడినట్టిదియును బలుకఁబడినట్టి యును వినఁబడినట్టిదియు నగు విషయమని యర్థము. ఆత్మయనునది యేదో యొకవిధ ముగ నున్నదని గ్రహింపఁబడినదిగదా? దానిదర్శనముగాని, దానివిషయముఁ బలుకుటఁగాని, దానినివినుటయుఁగాని, దానిసాక్షాత్కారముగాని యేల కష్ట మగునని ప్రశ్నించినచో నది విచిత్రవిరుద్ధమహిమలచే నవిద్యాసాంబంధికదోషా వరణములచే నాచ్ఛాదింపఁబడినందున నిజమెఱుంగుట కష్టముగఁ దోఁచుచున్నది. అది యెట్లనిన:—

ఆత్మ, యవిద్యవలనఁ గలిగినట్టిన్ని, నానావిధములైనట్టిన్ని, శీతోష్ణముల వలెఁ బరస్పర విరుద్ధములైనట్టిన్ని ధర్మములు గలదికావున, త్రికాలములందుండియు లేనిదానింబలెనగపడుచుండును.

(2) స్వయముగఁ బ్రకాశించునట్టి చిత్తే స్వరూపముగఁ గలదయి యుండి నను జ్ఞానశూన్యమైన దానింబలెఁ గనిపించుచుండును.

(3) ఆనందమే స్వరూపముగలదయ్యును, దుఃఖముఁగల దానింబలె నగ పడును.

(4) వికారములెవ్వియు నేమాత్రము లేనిదయ్యును, సర్వవికారములున్న దానింబలెఁ జూపట్టుచుండును.

(5) నాశరహితమైనను నాశసహితమైనట్టగపడును.

(6) ప్రకాశరూపుఁడుగను దేజరిల్లుచుండినను బ్రకాశము లేనివానివలెఁ గనిపించుచుండును.

(7) బ్రహ్మమునకంటె నన్యముగాని యాత్మ బ్రహ్మమునకంటె భిన్నమునుగఁ దోఁచుచుండును.

(8) ముక్తికినాలవాలమైయున్నను బంధింపఁబడినవానివలెఁ గనిపించుచుండును.

(9) తనకంటె నన్యమగు పదార్థము కించిత్తైనను లేకయున్నను, దనకు భిన్నములగు పదార్థములనేకములున్నవని తోఁచుచుండును.

ఈరీతి విరుద్ధధర్మములు గనఁబడుచుండుటకు కారణంబైన నాత్మనెఱుంగుట కష్టము. ఆత్మకూటస్థుఁడని యనేకశ్రుతులు చెప్పుచున్నవి. ఈరీతిగ విరుద్ధధర్మములు గనఁబడిన మానవులు మానసములు చికాకుఁ జెందునని యనుకొనఁగును. ఆత్మకూటస్థుఁడగుట సత్యము. సందేహమేమియు లేదు. అయితే యనాదిగ వచ్చిన యజ్ఞానంబునకుఁ జిక్కి జనులు మోసపోవుచుందురు. ఇది యాత్మయొక్క కార్యము గాదు. ఈరీతిగనుండునట్టి యజ్ఞానమును గాల్చువిధమెట్టిదనఁ: శాస్త్రజ్ఞానము చేతను, సద్గురూపదేశము చేతను, నవివేకమువలనఁ గలిగిన భేదములు పోవుటవల్లను శుద్ధమగు బుద్ధివృత్తియందుఁ బ్రతిబింబించిన యాత్మను, సమాధి పరిపాకముచేత శమదమాది గుణసంపదగల యొకానొక మహానుభావుఁ డాయజ్ఞానమునుగాల్చి బ్రహ్మసాక్షాత్కారమును జేసికొనుచున్నాఁడు అట్టివాఁడే యైనఁ బలిసినట్టి యజ్ఞానమును గాల్చివేయ సమర్థుఁడని తెలియుము ఆరీతి బ్రహ్మసాక్షాత్కారమును జేసికొనినవాఁడు దుర్లభుఁడగును. అట్టివాఁ డాత్మనుగుఱించి పలుకుటయు నాశ్చర్యకరము. అట్టివానిపలుకులు విని తెలిసికొనుటయు నాశ్చర్యకరము. ఎటులనిన:— సమాధి పరిపాకమందినవాఁడు నిర్వికల్ప సమాధియోగమున నుండును. అట్టివాఁ డాత్మనుగుఱించి పలుకఁడు. కావున వినువాఁడు నుండఁడు. ప్రారబ్ధకర్మబలము చేత నట్టివాఁడు సమాధివదలి లేచినను లేచినపిమ్మట మరల సమాధినిష్ఠుఁడగు నంతవఱకు నజ్ఞానమయునివలె సంచరించును కావున నట్టివాఁ డాత్మనుగుఱించి పలుకఁ జాలఁడు. అట్టివాఁడు పామరజనులవలెనే దేహేంద్రియవ్యాపారాదులుగలవాఁడయి యుండును. గనుక యట్టివాఁ డాత్మవేత్తయని తెలిసికొనుట దుర్లభము.

ఒకవేళ నట్టివాఁడు తెలిసియుండినను, వానికి లాభమునుగాని పూజ్యతనుగాని యుండవలెనని కోరికయుండదు కావున నాత్మవిషయమును బోధింపఁబూనఁడు. ఒక వేళ విపరీతమార్గుఁడయి చెప్పిన యెడల నట్టివాఁడు పరమేశ్వరునిబలె దుర్లభుఁడే యగును.

౨. ౩౦. "దేహీనిత్య మవధ్యోయం దేహేసర్వస్య భారత ।
"తస్మాత్సర్వాణి భూతాని, నత్వం శోచితు మర్హసి ॥

అర్జునా! సమస్త ప్రాణులయొక్క దేహములు సంహరింపఁబడినప్పటికిని, యా శరీరములయొక్క లోపలనుండునట్టి యాత్మ, చంపఁబడఁడు. కాఁబట్టి నీవు సమస్తమైనభీష్మాది శత్రువులకు ప్రాప్తమైన చావునిగురించి దుఃఖ మందవలదు. సకలశరీరములందును నుండునట్టి యాత్మ, వికారరహితుఁడగుటవలన. ఘటములు నష్టమైనప్పటికిని ఘటములలోని యాకాశము నష్టముకానివిధముగ శరీరములు నశించినప్పటికిన్ని యాత్మకు నాశములేదని యెఱుఁగవలయును. స్థూలదేహము పెక్కు విధములచేతఁ బ్రయత్నించినను నిలుచునట్టిది కాదు. కావున దానినిగురించి వ్యసనమువలదు. లింగదేహ మాత్మవలె వధింప శక్యముకానిదగుటవలన దానినిగురించికూడ వ్యసనముండుటకుఁ గారణములేదు. స్థూలలింగదేహములకంటెను నాత్మ భిన్నుఁడుగనుకను నిత్యుఁడుగనుకను దానినిగురించి వ్యసనముండుట యనుచితము. ఇట్టి సాంఖ్యోపదేశంబున భగవంతుఁ డర్జునుని శోకమోహాదులను బోఁగొట్ట ప్రయత్నించి దానికిఁ బిమ్మట కులధర్మ మవశ్యాచరణీయంబనియును దానిని విడిచినచో సకలానర్థములకుఁ గారణంబగునని బోధింప ముందు వ్రాయఁబోవు కొన్ని శ్లోకార్థము లర్జునునకు నుపదేశించువాఁడాయెను.

11 నుండి ౩౦-వ శ్లోకాంత్యమువఱకు నాత్మయొక్క నిత్యత్వవిచారమే యని యద్వైత విశిష్టాద్వైతుల మతము. ఆత్మ పరమాత్మల యుభయుల పరమని శ్రీ మధ్వాచార్యులవారు నిర్ధరించి యిట్లర్థముచేయుటకుఁ దమపాండిత్య నైపుణ్యమును చక్కఁగఁజూపినారు. ఆత్మ లనేకములని విశిష్టాద్వైతులు, ద్వైతులతో నేకీభవించినను, నాత్మల స్వభావానందాదులందు భేదములేదని, ద్వైతవాదముతో భిన్నించుచున్నారు. ఆత్మలనేకులైనను నందఱు సమానులని విశిష్టాద్వైతవాదము. ఆత్మలలో భేదము లున్నవని ద్వైతులవాదము. ఆత్మలనేకములుకావు, ఒక్కటే, యని యద్వైతవాదము.

2 31. "స్వధర్మమపి చావేక్ష్య నవికమ్పితుమర్హసి।
"ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్, క్షత్రియస్య న విద్యతే॥

శోక మోహములను విడుచుటకు నిదివఱకుఁ జెప్పఁబడిన కారణములే గాదు మఱియొక కారణమున్ను గలదు. తెలిపెదనని భగవంతుఁడీ శ్లోకార్థమును బోధించు చున్నాఁడు. ఏమనఁగా క్షత్రియులకు ధర్మశాస్త్రోక్తమయిన యుద్ధము కంటె నితరమగు ధర్మ మేదియును లేదు. మఱియును కుల ధర్మమును వదలఁ గూడదు. కాఁబట్టి క్షత్రియుఁడవగు నీవు నీ కులధర్మమిదికదాయని యాలోచించి యుద్ధమునుండి తొలఁగి పోకుమని పలికెను.

క్షత్రియులకు యుద్ధము సహజమైనదనిన్ని, వర్ణాశ్రమములకుఁ దగినదనియును, శాస్త్రములందుఁ బలుకఁబడిన ధర్మకార్యము. యజ్ఞములయందుఁ బశువధ యెట్లు క్రూర కృత్యముగాదో యట్లనే క్షత్రియునకు యుద్ధమునందు ప్రాణహింస క్రూరకృత్యముగాదు. కులధర్మమని క్రూరకృత్యము జేయవగునాయని తలఁపఁగూడదు. యుద్ధమువలన జయము గలుగును. జయమువలన రాజ్యము లభించును. రాజ్యమువలన ధనముగలుగును. ధనమువలన యాగాది ధర్మకార్యములొనరింప వీలగును. ప్రజాపరిపాలనమునకు ననుకూల మార్గమగును. యుద్ధమొనరించుటయం దిట్టి సుగుణ సంపదలు క్షత్రియునిఁ జేరి మోక్షము లభించును. క్షత్రియుఁడు మోక్ష మొందుటకు యుద్ధము తప్ప నితర సాధన మెద్దియును లేదు. "క్షత్రియోహి ప్రజారక్షన్ శస్త్రపాణిః ప్రదండవాన్। నిర్జిత్యపరసైన్యాని, క్షితింధర్మేణ పాలయేత్" అని ధర్మశాస్త్రము. అర్జునుఁడు ధర్మ శాస్త్రజ్ఞానము లేకయో, మఱచియో బంధు నాశమునకు శోక మోహాదులందినది, జ్ఞాన విహీనతయనియే పలుకవలెను. క్షత్రియులకు యుద్ధము తప్ప నితరమగు మోక్షసాధన ధర్మములేదని చెప్పఁబడి యుండుటచే నెల్లవారు నిర్నిమిత్తముగ యుద్ధమొనర్చుచు నితరులను జంపుచుఁ దాముచచ్చుట యుచితముగాదు. ధర్మముచెడి జనుల నెమ్మదికి భంగము గలిగినపుడు ధర్మరక్షణమునకును ప్రజాపరిపాలనమునకును క్షత్రియుఁడగువాఁడు యుద్ధమొనర్పవలెనని పలుకఁబడినది [illegible] స్వార్థపరుఁడై ప్రాణహింసమొనర్చినచోఁ బాపముగలుగుననుట నిస్సందేహము. ఇపుడర్జునుఁడొనరింపఁ బూనినది ధర్మయుద్ధము. అధర్మ

యుద్ధముకాదు. కావున పాపము వచ్చునని యుద్ధమునుండి మానినది యనుచితము.

మఱియును:—

ఈ శ్లోకమునందు “ధర్మ్య ధర్మ్యం”యని శబ్దములున్నవి ” ధర్మ్యయనఁగా (1) జాతిధర్మము (2) కులధర్మము (3) యోధధర్మము (4) రాజధర్మము (5) ధర్మరాజునకిచ్చిన ప్రతిజ్ఞాధర్మము (6) అర్జునుని గాండీవము దానినిగుఱించి చేసిన యర్జునుని శపథధర్మము (7) అధర్మమునుండి ప్రజలను రక్షించుధర్మము (8) దేవధర్మము. ఈ యన్నిధర్మములను గుఱించినన్ని యాలోచింపుమని పలుకఁబడినది.

2. 32. “యదృచ్ఛయా చో పపన్నం స్వర్గ ద్వార మపావృతం॥
“సుఖినః క్షత్రియాః పార్థ లభం తే యుద్ధ మీదృశం॥

అర్జునా! కోరకయే వచ్చినదియును, తెఱవఁబడిన స్వర్గద్వారము వంటిదియును, నగునిటువంటి యుద్ధమునేరాజులు పొందుచున్నారో యారాజులు సుఖవంతులగుచున్నారు.

అర్జునా! “అహింసాపరమోధర్మః” అనునట్టి శాస్త్రమునకు నీవు విరుద్ధమాచరింతునేయని చింతించెదవు కాఁబోలు. అదితప్పు. ధర్మయుద్ధము క్షత్రియునకు విరుద్ధమైనచో నగ్నిష్టోమమునందలి పశువధసైతము విరుద్ధ ధర్మమగును. “యావేద విహితాహింసా, నసాహింసేతి కథ్యతే” వేదమునం దంగీకరింపఁబడిన హింస, హింసకాదు. అను విశేషస్మృతి ప్రమాణమున్నది కావునసామాన్య శాస్త్ర ప్రమాణమగు “అహింసా పరమోధర్మః” యనునది కొట్టఁబడినదయ్యెను. యజ్ఞమొనర్చు వారికి స్వర్గప్రాప్తి చిరకాలమునకు నగును. ధర్మయుద్ధ మొనర్చు క్షత్రియునకు, రణమున మడిసెనేని, వెంటనే స్వర్గసుఖము సిద్ధించును. అట్టియుద్ధములో జయమందెనేని భూలోకరాజ్యమును, ప్రజాపరిపాలన మొనరించిన పుణ్యమును, నైహిక సుఖానుభవమును, ధర్మరక్షణమునుండి గలుగు స్వర్గాది సుఖములును గలుగును. ఫలాభిలాషను వదలి యీలోకమునందు కాఁదగిన ప్రయోజనము నపేక్షింపక, కులోచితమును, వేదబోధితమునునగు యుద్ధమొనర్చుమని భగవంతుఁడు పలికిన హితము సర్వశాస్త్ర సమ్మతమని తాత్పర్యము.

2. 33. “అథచే త్త్వం ధర్మ్య, మిమం సంగ్రామం నకరిష్యసి।
“తత స్స్వ ధర్మం కీర్తించ హిత్వా పాప మవాప్స్యసి॥

27102
2-3-73

అర్జునా! అట్లుగాక నీవు ధర్మయుక్తమైన యుద్ధమును జేయక యూరకుంటివేని కులధర్మమును విడిచిన వాడవగుదువు. నీవిదివరలో సాధించిన కీర్తికి భంగము కలుగును. ఇట్లు ధర్మము కీర్తియు రెండును వదలికొనుటచే బాపము గలుగును. కావున యుద్ధమొనర్పుము. ఈ శ్లోకము మొదలుకొని ఐదు శ్లోకములం దర్జునుడు యుద్ధమొనర్ప వలెననిన్ని యుద్ధమువలన దోషము లేదనిన్ని భగవంతుడు ప్రోత్సాహపరచుచున్నాడు. యుద్ధము వదలినచో ధర్మమును వదలిన వాడవగుదువనిన్ని, అనేకయుద్ధములో నరించి శూలాయుధుని గెలచి పాశుపతాస్త్రము సాధించిన గొప్పకీర్తి నశించుననిన్ని యదియునుగాక వేదబోధితవచనములు ధిక్కరించి వేదములను వదలిన వాడవగుదువనిన్ని, వేదోక్తధర్మములు వదలినవానికి మోక్షము సిద్ధించదనిన్ని ఈ శ్లోకమందే నుపదేశించెను.

2. 34. " అకీర్తించాపి భూతాని, కథయిష్యంతి తేఽవ్యయాం|
" సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే ||

అర్జునా! నీవు యుద్ధమును జేయకపోతివేని, దేవతలు, ఋషులు, మనుష్యులు మొదలగు వారందఱును నొకరితో నొకరు మాటలాడునప్పుడు, ధర్మాత్ముడు శూరుడును గాని పోరాటచేత నష్టుడు స్వధర్మత్యాగ మొనర్చెనని చిరకాలము నిన్ను నిందింతురు. నీయంతటివాడింతటి యపకీర్తి బొందుట యుక్తము కాదు. మఱియును శూరుడనియును ధర్మాత్ముడనియును, ననేక సుగుణములు గలవాడనియును గౌరవింపబడినవానికి నపకీర్తి, మరణముకంటె నధికమగు దుఃఖమును గలుగజేయును. కాబట్టి నీ వపకీర్తినిబొందక యుద్ధమొనర్పుము.

మరణము క్షణమాత్రము దుఃఖము కలుగజేయునది. అపకీర్తి చిరకాలము దుఃఖము కలుగజేయును. అక్కారణంబున మాన్యులగువారికి మరణమునకంటె నపకీర్తియే మిగుల దుఃఖకారియగుటచేత సహింప శక్యముగాదని తెలియవలెను. ఎప్పుడో సుఖమును గలుగజేయునట్టి కీర్తిధర్మములు నశించిపోవుటయుగాక యీ లోకమునందిప్పుడే దుఃఖమును గలుగ జేయునట్టి యపకీర్తికూడ వచ్చునని యీ శ్లోకమునందు బలుకబడినది.

2. 35. " భయా ద్రణా దుపరతం, మంస్యంతే త్వాం మహారథాః |
" యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ||

అర్జునా! ఇపుడు నీవు యుద్ధము వదలి పోయినయెడల పూర్వమే దుర్యోధనాదులు నిన్ను శూరునిగాను గుణవంతునిగాను తలంచిరో యా దుర్యోధనాదులే యిప్పుడు కర్ణాదులతో యుద్ధముచేసినయెడల చచ్చిపోదునను భయముచేత నర్జునుఁడు యుద్ధమును వదలిపోయినాఁడుగాని బంధువులను జంపవలసివచ్చెనేయని దయచేత వదలిపోయినవాఁడు గాఁడని తలంతురు. అందువలన నీకు నగౌరవము గలుగును కావున నీవు యుద్ధమును వదలుట యుచితముగాదు.

ఇంతకుముందు పలికిన శ్లోకములో నపకీర్తివచ్చునను కారణంబుఁ దెలుపఁబడినది. ఇపుడున్సైత మదే యర్థమునిచ్చు శ్లోకముఁ బలుకఁబడినది. అయితే యీ రెండుశ్లోకములలో నించుక భేదమున్నది. ప్రారంభ శ్లోకమునందలి యపకీర్తి యెచటనో యెవరో పరోక్షముగ నాడికొనుటవలనఁ గలుగు తిరస్కృతి. ఈ శ్లోకమునందలి తిరస్కృతి యట్టిదికాదు. నీ యెదుటనే నీకుఁ గానివారు, నిన్నుఁ జూచి భయపడుచుండినవారు ముఖ్యముగ నీ రాజ్యమపహరించి నీ భార్య నవమానపఱచి నిన్ను వనవాసమునకుఁ బంపిన దుర్యోధన కర్ణాదులు నిన్నవమానపఱతురని పలుకఁబడినది. ఈ రీతిగఁ బలికి యుద్ధమొనర్ప నర్జునునకు రోషముద్భవింపఁ జేయఁబడినది.

2. 36. " అవాచ్య వాదాంశ్చ బహూ న్వదిష్యన్తి త వాహితాః।
" నిన్దన్త స్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥

అర్జునా! నీవిపుడు యుద్ధమును జేయక యూరకుంటివేని దుర్యోధనుఁడు మొదలగువారు నీవు సామర్థ్యము లేనివాఁడవని చెప్పుటయగాక నోటఁ బట్టఁగూడని తిట్లను దిట్టుదురు. కావున నీవు యుద్ధమును వదలుట యుచితముగాదు. ప్రసిద్ధుఁడవగు నీకు నితరులు నిందించుట వలనఁ గలిగెడు దుఃఖముకంటె నధిక దుఃఖము కలుగఁజేయునట్టిది మఱియేదికలదు?

2. 37. " హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్।
" తస్మా దుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృత నిశ్చయః ॥

అర్జునా! యుద్ధమునందు నీవు శత్రువులచేత జయింపఁ బడితివేని స్వర్గలోక సుఖముల ననుభవింపఁగలవు. అట్లుగాక నీవే శత్రువులను జయించిన యెడల భూలోకరాజ్యము ననుభవింపఁగలవు. కాబట్టి నీవు మరణము బొందినను జయించినను నీకు లాభముగలదు కావున యుద్ధముఁ జేయుటకు నిశ్చయించుకొని లెమ్ము.

యుద్ధము వేదోక్త ధర్మమగుటచేత యుద్ధమునందలి భీష్మాదుల వధ యాగపశువధను బోలినది గనుక శిష్టులు నిందింపరు. శత్రువులను జంపుటచేత వారి నిందనైనఁ బడరాదు. నీవు మరణమందితివేని స్వర్గలోకప్రాప్తి గెలిచితివేని భూలోక రాజ్యము ప్రాప్తిల్లును. పిదప స్వర్గమునైనను లభించును. వీనినెల్ల నీవు చక్కఁగ నాలోచించితివేని జయ పరాజయములలో నీకు నేది లభించినను లాభము కలదు గాని నష్టములేదు. నిందరాదు. కావున యుద్ధమునర్చుటయే శ్రేయమని భగవంతుఁడు బోధించెను.

ఇఁక దీనినుండి పాపము వచ్చునని భీతిల్లెదవా? పాపము రాని మార్గమును దెలిపెద వినుము.

2. 38. ‹‹ సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
‹‹ తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ॥

అర్జునా! సుఖమునందును దుఃఖమునందును సమాన బుద్ధిగలవాఁడ వగుము. ఆ సుఖదుఃఖములకుఁ గారణములైన లాభనష్టములు గలిగినపుడుకూడ సంతోష వ్యసనములు పొందకుండుము. లాభనష్టములకుఁ గారణములైన జయాపజయములందుఁగూడ సమబుద్ధి కలవాఁడవయి యుండుము. ఈ విధముగ సర్వవిషయములందును సుఖదుఃఖములను రాగద్వేషములను వదలి యుద్ధముఁ జేయఁబూనుము. ఇట్లు సర్వమునందును సమబుద్ధి కలవాఁడవయి యుద్ధమునందుఁ బ్రవర్తించినయెడల నీకుఁ బాపమురాదు. సుఖదుఃఖములకు మూలము రాగద్వేషములు. రాగద్వేషములు వదలినచో లాభనష్టములు జయాపజయములు సమానములగును. లాభాదులు సిద్ధించినను సిద్ధింపక పోయినను హర్షవిషాదములు వదలికొని భగవంతునియందు భక్తికలవాఁడవయి వేదోక్తకర్మముల నీశ్వరార్పణ బుద్ధితోఁ జేయవలెను. నరమేధమునందు బ్రాహ్మణుని వధింపవలెనను శ్రుతి ప్రమాణానుసారముగ బ్రాహ్మణవధవలనఁ బాపమురాని విధముగ స్వకులోచితకర్మము క్రూరకర్మమైనను పాపముఁ గలుగఁజేయదు.

ఫలితార్థము:— ఈ యధ్యాయములోఁ బదునొకండవ శ్లోకార్థము నుండియును ముప్పదియవ శ్లోకాంత్యము వఱకు భగవంతుఁ డర్జునునకు సాంఖ్య యోగమును బోధించుచు నాత్మ నిత్యత్వమనిన్ని దే మూర్ఖు

లెప్పుడును దేనినుండియు నంటదని పలికెను. మరణము దేహిని నేవిధముగను బాధింపక యుండుటయేగాక కర్మబద్ధుండయిన జీవి, తన కర్మబంధ విమోచనమునకుఁ గ్రొత్తక్రొత్తమార్గములు కలిగించుకొనుననిన్ని, దీనికిఁగాను నరుఁడెవ్వఁడును దుఃఖింపఁ గారణము లేదనిన్ని తెలిపెను. సాంఖ్య బోధనముచే నర్జునుని మానసము నాత్మనిత్యమును గుఱించి స్థిరపఱచి యర్జునుని యుద్ధమునకుఁ బ్రేరేపింప మఱియొక విధమగు లౌక్యవాదమును ముప్పదొకటవ శ్లోకమునుండి ముప్పదెనిమిదవ శ్లోకాంత్యమువఱకు నొనర్చెను. క్షత్రియుఁడని పుట్టినవాఁడంతయును ధర్మస్థాపనమునకు తనయాయువు కోరుపెట్టుచుండవలెను. ధర్మమును స్థాపించు విషయమునఁ బ్రాణముపైన సైతము లక్ష్యముంపఁగూడదు. ధర్మవిరుద్ధ మొకటైన జరిగినచో దానినిఁ ద్రోలఁ జుటకు నెంతటి సాహసకర్మమునుగాని యొనర్ప వలయును. యోధుఁడగు క్షత్రియుఁడు యుద్ధమొనర్చినచో ధర్మస్థాపన మొనర్చినవాఁడౌటయేగాక కీర్తి నార్జించిన వాఁడగును. యుద్ధమునఁ జచ్చినచో నట్టివీరునకు స్వర్గసుఖము సంభవిల్లును గాని పాపము రాదని హిందూమతము. ఇఁక ధర్మాధర్మ సూక్ష్మములు నిర్ధరించుట రాజుల పని యగునుగాని యోధుల పని గాదు. రాజభృత్యన్యాయమనుసరించి ప్రతియోధుఁడును యుద్ధమొనర్పక తప్పదు. అట్టి యుద్ధమునుండి తప్పించుకొనిన పంద మహాపాతకమొనరించిన వాఁడయి రౌరవాది నరకముల పాల్పడును. అర్జునుఁడొనరించునది ధర్మయుద్ధము. అర్జునుని సాహస విక్రమములో దశదిశలందు వ్యాపించియుండెను. అట్టి వీరుఁడు యుద్ధభీరువైనచో దేహానంతరమున నరకప్రాప్తియును బ్రాణమున నుండునపు డపకీర్తికిని, నవహాస్యమునకును లక్ష్యభూతుఁడయి జీవచ్ఛవత్వమును గాఁగలదని భగవంతుఁ డర్జునునకు నొక్కి యొత్తి చెప్పెను. యుద్ధమొనర్చినచో స్వజన సంహారమునుండి తనకుఁ బాపము వచ్చునని యర్జునుఁడు భీతిల్లెను. యుద్ధము వదలినచో మహాపాతక మొనర్చినవాఁడవగుదువని భగవంతుఁడు బోధించెను. పైరీతిగ నర్జునుని మానస

వ్యాకులచిత్తునింబోకార్చి, కులధర్మాచరణ మవశ్య కర్తవ్యమని యొత్తి చెప్పి క్షాత్రపులదూషణ, మానవునకు మరణమార్గమని తెలిపి యర్జునుని మానసమునందుఁ బౌరుషమునించి యుద్ధకర్మ మాచరింపుమని కర్మయోగోపదేశమునకుఁ బీఠికగా ముందు గొన్నివిధము లుపదేశించుచున్నాఁడు.

2\. 39. ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబన్ధం ప్రహాస్యసి ॥

అర్జునా! నే నిదివఱకుఁ దెలిపినది యాత్మతత్త్వ విషయమగు సాంఖ్య బుద్ధి. ముందు నీవుఁ దెలుపఁదగినది యేమియనఁ:-ఏ బుద్ధితోఁ గూడినవాఁడవై కర్మ ఫలములవలనఁ గలిగెడి బంధములను బొందవో యట్టి యోగవిషయకమయిన బుద్ధిని జెప్పెదవినుము. ఈ శ్లోకము ముప్పది శ్లోకానంతరమే యుండదగినది. ఎటుల నెనిమిది శ్లోకములు మధ్యన దూరి యిది ముప్పది తొమ్మిదవ శ్లోకమయ్యెనో తెలియదు. సాంఖ్యయోగ మనునది శాస్త్రజన్య జ్ఞాన ముపదేశించుటకునై బోధింపఁ బడినది. కర్మయోగ మనునది యాచరణ విధానమును దెలుపునట్టిది. (Theory and practice) అర్జునా! ఈ కర్మయోగమును దెలిసిన త్రింభువేనిఁ బరమార్థ జ్ఞానమునొంది సంసారమునుండి విముక్తుఁడ వయ్యెదవు. సాంఖ్యబుద్ధికి నంతరంగ సాధనమగు శ్రవణాది యోగ్యత నీకు లేదు. నీ వత్యంత మలినమయమగు నంతఃకరణము గలిగియున్నావు. కావున నీవు బహిరంగ సాధనమయిన కర్మమును బ్రారంభమున ననుష్ఠింపవలెను.

1\. 12-30 శ్లోకములలోని సాంఖ్యము జీవాత్మనే బోధించునుగాని పరమాత్మను గుఱించి బోధింపదని విశిష్టాద్వైతుల వాదము.

2\. పరమాత్మను గుఱించిన్ని జీవాత్మను గుఱించిన్ని బోధించునని ద్వైత వాదము.

3\. జీవాత్మ పరమాత్మ లొక్కటైనందున పరమాత్మకే నన్వయించునని యద్వైతులవాదము.

ఈ శ్లోకమునందలి "యోగపదమునకర్థము" పాతంజలి సూత్రము లోని "యోగశ్చిత్తవృత్తి నిరోధః" చిత్తవృత్తిని నిరోధించుట యోగార్థమని

కాదు. కర్మానుష్ఠానమని యర్థము. విద్యాదవస్థయందు జ్ఞానోపదేశము జేయుటయు నవిద్యా దవస్థయందు కర్మోపదేశమును జేయుటయును దగునవియును దెలుపఁబడెను. జ్ఞానమునొకవేళ నుపదేశించినను బ్రహ్మవిషయమైన బుద్ధికలుగనియెడలఁ జిత్తదోషము గలిగియున్నదని తలంచి యా చిత్తదోషము పోవుట కొఱకును నాత్మ తత్త్వ సాక్షాత్కారము కలుగుటకును కారణమగు వేదోక్తకర్మమును ఫలాభిలాషను వదలి సుఖదుఃఖములందు సమానబుద్ధి కలవాఁడవయి చేయవలసినదని బోధింపఁబడినది. దీనినిఁబట్టి నిర్మలాంతఃకరణము గలవారికి జ్ఞానోపదేశము తగినదనియు మలినాంతఃకరణము గలవారికి కర్మోపదేశము తగినదనియు మనమెఱుంగనగును. అయితే కర్తయును గర్మమును గరణమును సర్వము మిథ్యయని తలంచి సకలకర్మములను సన్న్యసించి యూరకయుంట సుఖముగా నుండునని యర్జునుఁడాక్షేపించునని సందియించి భగవంతుఁడు పలికినదేమనః- నిజము, కర్త, కర్మ, కరణములు సర్వములు మిథ్యలు. అది తెలియుటయే జ్ఞానము. అహంకార మమకారములతోఁ గూడిన సంసార భ్రమమును, బోఁగొట్టునదదియేను. అయితే యట్టిజ్ఞాన మారూఢుని అనఁగా బ్రహ్మనిష్ఠను బొందినవాని విషయమగునుగాని బ్రహ్మనిష్ఠను బొందవలెనను తలంపుగల యారురుక్షువు విషయముగ నుండదు. ముముక్షువగువాఁడు కర్మముయొక్కయుఁ గర్మసన్న్యాసముయొక్కయు మార్గములు తెలియుట యత్యావశ్యకము. కావుననే ప్రారంభమునఁ గర్మానుష్ఠాన విధానమును బోధించుట కొఱకు భగవంతుఁడీ శ్లోకమును బలికెను.

ఆక్షేపణము:—ఈశ్వరుఁడే చేయువాఁడనియును, చేయించువాఁడనియును, ఫలము ననుభవించువాఁడనియును నిశ్చయముగాఁ దలంచి ప్రవర్తించిన యెడల సంసారబంధ నివర్తియగును గదా? అట్లగుచుండఁగా నాత్మజ్ఞానముచేత ఁ కర్మబంధము తెగునని చెప్పనేల?

సమాధానము:—అయ్యా! కర్మబంధము దేనివలనఁ బోవును. ఈశ్వరార్పణ బుద్ధి చేతఁ గర్మములు చేయుటవలనఁ గర్మబంధము తెగునా? లేక ఈశ్వరుఁడే చేయువాఁడనియును చేయించువాఁడనియును, కర్మములయొక్క ఫలము లనుభవించు వాఁడనియును చెప్పుటమాత్రముచేతఁ గర్మబంధములు తెగునా? అని విచారించి చూచిన యెడల నా రెంటిలో నేదియును యుక్తముగ నుండలేదు, ఏల

యనః- పరమేశ్వరుఁడు లోకములో నెవరియొక్కయు సుకృత దుష్కృతములను గ్రహింపఁడు. గనుక కర్మముల నీశ్వరార్పణ ముగఁ జేయుట మాత్రముచేతఁ గర్మరాహిత్యము సంభవింపదు. ఒకవేళఁ గర్మము లీశ్వరార్పణముగఁ జేయుట మాత్రముచేత నైష్కర్మ్యము సంభవించునని యంగీకరించినను ననేకకోటిబ్రహ్మ కల్పములందుఁ జేయఁబడినవియును నీశ్వరార్పితములు గానివియును నగు సుకృతాదికర్మములకు నివృత్తి సంభవింపనేరదు. మఱియును, పరమేశ్వరునియందలి భక్తి యీ జన్మమునందలి నగుటవలనఁగూడ పూర్వజన్మమునందలికర్మమున కర్పణము సంభవింపనేరదు.

జన్మ మెప్పుడు కలిగినదో యది మొదలుకొని భక్తి కలిగినదని చెప్పినయెడల పూర్వజన్మమునందే ముక్తుఁడు కావలసి యుండును. కావున నేవిధముగఁ జూచినను కర్మముల నీశ్వరార్పణము చేయుట మాత్రము చేతనే నైష్కర్మ్యము కలుగునని చెప్పుట యుక్తముగాదు. తనచేతఁ జేయఁబడిన కర్మము ఫలము కలుగఁ జేయక పోనేరదు. కావున నీశ్వరుఁడే చేయు వాఁడనియును, జేయించు వాఁడనియును, బలుకుటచేఁ గర్మబంధము నివర్తించి పోనేరదు. అయితే, యోగబుద్ధితో ననఁగా గర్మమార్గబుద్ధితోఁ గూడుకొనిన వాఁడయినయెడలఁ గర్మబంధము వదలఁగలఁడు. అనఁగా ఫలాభిలాషను వదలి కర్మమును జేసినయెడల నట్టి కర్మము బంధమును గలుగఁ జేయఁ జాలదు. కావున మోక్షమును గోరువాఁడు నిష్కాముఁడై చిత్తశుద్ధి కొఱకు గర్మమునుఁ జేయవలసినది. ఎటులాలోచించినను నిర్వికార శుద్ధాత్మ జ్ఞానమువలననే కర్మబంధము నివర్తించి పోవునని తెలియవలెను. భగవంతుఁ డిదివరకు నుపదేశించిన జ్ఞానయోగమును ముగించి యాజ్ఞానయోగమునకు సాధనమైన కర్మయోగమును నీ శ్లోకముచేఁ గొనియాడుచున్నాఁడు.

2. 40. " నేహాభిక్రమ నాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే, ।
" స్వల్ప మప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్. ॥

అర్జునా! ఫలాభిలాషను వదలి కర్మమును జేయుటకుఁ బ్రారంభించి

యంత్రటితోఁ జాలించి కొనుట చేతగూడ ఫలము కలదు. మఱియును, ప్రారంభించిన పిదప ముగియుటకుఁ బూర్వమనఁగా మధ్యకాలమునందు స్వల్పదోషము లేవియైనను గలిగినప్పటికిని దోషము లేదు. మఱియును మోక్షమార్గరూపమయిన యీ నిష్కామకర్మమును కొంచెముగాఁ జేసినను, మిగుల గొప్పదయినట్టిన్ని జనన మరణ ప్రవాహ రూపమైనట్టిన్ని సంసారము వలనఁ గలిగిన భయమునుఁ దొలఁగఁజేయును.

కామ్యకర్మము లొనరించునపుడు మంత్ర వర్ణాద్యవయవములలో నేలోపము కలిగినను దోషము కలుగును. నిష్కామ కర్మమొనరించునపుడట్టి లోపములు కలిగినను దోషమురాదు. ఏ ఫలము నభిలషింపక చిత్తశుద్ధికొఱకు యజ్ఞాది కర్మములను నారంభించి పూర్తిగఁ జేయలేక శక్త్యానుసారముగఁ గొంచెముగఁ జేసినను నా యజ్ఞాది పుణ్యకర్మములు గొప్ప సంసార భయమునుఁ బోఁగొట్టును. నిష్కామ కర్మము లెవ్వియొనర్చినను నెంతమాత్ర మొనరించుచు వదలినను చిత్తశుద్ధి పూర్వకమగు ఫలమున్నదిగాని దోషమేమాత్రములేదని నిష్కామ కర్మయోగమును భగవంతుఁ డీశ్లోకమునఁ గొనియాడినాఁడు. కామ్యకర్మమునకును నిష్కామకర్మమునకునుగల భేదమగపఱచినాఁడు. ఇట్టి కర్మమొనరించుటచే యమునిభయముసైతముండదని యర్థమగుచున్నది.

2. 41. " వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునన్దన !
" బహు శాఖా హ్యనన్తాశ్చ బుద్ధయో వ్యవసాయినామ్ ॥

అర్జునా! ఈ విధానమునందు నిశ్చయాత్మకమగు బుద్ధియొక్కటియే ముఖ్యము. నిశ్చయము లేనివారి బుద్ధులు లెక్కలేనివియును గర్మాపేక్షనుబట్టి యనేకశాఖలుగలిగినవిగాను నుండును. ప్రతిమనుజుఁడును నాత్మ నిత్యమను బుద్ధి గలిగి యుండవలెను. ఆ బుద్ధియందెట్టి చాంచల్యమును గూడదు. మఱియొక్క ముఖ్యమైన హితోపదేశ మేమనినఁ బ్రతిమానవుఁడును గర్మ మాచరింపవలెను. ఆ రీతిగ నాచరించుటలో నందునుండి తనకే ఫలము నపేక్షింపరాదు. ఇట్టి కర్మాచరణము లభ్యసించుచు వచ్చినయెడల మానసక్షేత్రము శుద్ధిపడి యాత్మతత్త్వ మెఱుంగుటకుఁ గారణమగును. ఈ కర్మాచరణమునుండి మానవుఁ డేకాగ్ర చిత్తుఁడగుటకుఁ గారణమగును. ఫల మపేక్షించుచుఁ గర్మము లాచరించు చుండినచో ఫలము లనేక విధములగుటచే మనస్సు ననేకమార్గములు ద్రొక్కుచుండును. దానినుండి చిత్తస్థై

ర్యము కలుగదు. చిత్తస్థైర్యము కలుగక యాత్మతత్త్వమెఱుఁగుట సాధ్యముకాదు. కావునఁ జిత్తస్థిరత్వ మభ్యాసయోగమున నార్జింపవలెను. నిష్కామ కర్మాచరణమున నట్టి యభ్యాసయోగము లభించును. కర్మ ప్రాముఖ్య మింతగనున్నది. జీవునకు బంధహేతువు కర్మమేను. బంధవిమోచన కారణముఁ గర్మమేను. ఇట్టికర్మమేమి? ఇదియెప్పుడు వచ్చినది? యని ప్రశ్నలడుగవచ్చునుగాని సమాధాన మిచ్చుట కష్టము. శాస్త్రకారులెల్లరు గర్మమనాదియని నిర్ధరించినారు. అనఁగా నాదిలేనిది. అయితే దానికి నంత్యము కలదు. దానికి నంత్యము కలిగించుట మానవయత్నసాధ్యము. ఆత్మైకత్వము గలిగినపుడు కర్మమునకు నంత్యము గలుగును. అంతవఱకును నిష్కామ కర్మమొనర్పక తప్పదని భగవంతుఁ డుపదేశించెను. మనస్సు రెండువిధములుగ నుండును. శుద్ధము. అశుద్ధము,

" మనో హిద్వివిధం ప్రోక్తం శుద్ధంచా శుద్ధమేవచ!
" అశుద్ధం కామసంకల్పం శుద్ధం కామవివర్జితం ॥

కామసంకల్పమును వదలి, యీశ్వరార్పణముగ నొనర్పఁబడు వ్యవసాయాత్మక కర్మఫలము సంసార తరణమని భగవంతుఁడు కర్మయోగమును బోధింప నుపక్రమించుచున్నాఁడు.

పై శ్లోకమునందు భగవంతుఁడు సాంఖ్య బుద్ధి యనియును యోగబుద్ధి యనియును రెండుబుద్ధులు మాత్రము వచించెనుగాని, మిగతవియగు తార్కిక, వైయాకరణ, మీమాంసక, బౌద్ధ, నాస్తికాదిబుద్ధు లెవ్వియును నుడువలేదాయెను. కారణమేమనినః-జ్ఞానము గలుగుటకు సాధనమైన యోగమును, సాధ్యమైన సాంఖ్యమును నను రెండు బుద్ధులు మాత్రమే సంసార నివర్తకములును, మోక్షమునకు సాధనములును, వేదాదిప్రమాణ సిద్ధములును నగుటవలన నీ రెండుబుద్ధులుమాత్ర ముపదేశించెను. ఈ రెండుబుద్ధు లెవరికిఁ గలుగునో వారికి నితరములైన విపరీతబుద్ధులు కలుగవు. ఇతరములైన బుద్ధులు మోక్ష ప్రతిబంధకములును సంసారవృద్ధికి హేతువులు నగుచున్నవి. కావున విపరీతబుద్ధులు గలవారికి నానావిధ మనోరథములు కలుగుచుండును. దానికిఁగాను వారు కామ్యకర్మము లొనర్తురు. వారికి భగవదర్పణ బుద్ధియుండదు. కావున నట్టివారు సంసార సాగరమున మునిఁగి నశింతురు.

మోక్షకారణసాధనము బుద్ధియెటులగును? బుద్ధిజడమాయెనే జడమునకు మోక్షము కలిగించు శక్తి యెటులవచ్చెను. ఇకనాత్మకార్యము మోక్షమందు మాయాత్మనిర్గుణము నిష్క్రియాకారియని తెలుపఁబడినది. కావున నాత్మకు స్వాతంత్ర్యము లేదయ్యె. ఆత్మయు, బుద్ధియు, రెండు నస్వాతంత్ర్యశక్తులైనపుడు, క్రియాకారిత్వ మెటుల సిద్ధించును? ఈ యాక్షేపణము స్వాభావికముగ సిద్ధించును. సమాధాన మేమనిన:- నాత్మమూలమున నిర్గుణ శుద్ధ బుద్ధ ముక్త స్వరూపమైనను కర్మవాసనా ద్యుపాధులచేఁ జుట్టబడినపుడు దానిలో నిలువఁజాలని కారణమ్మున నాత్మకు నట్టి కాలంబున మాత్ర మాగంతుక ప్రేరణ శక్తి కలుగుననిన్ని యాబలముచే బుద్ధికి వివేకజ్ఞానము కలుగుననిన్ని దానిచే జ్ఞానముద్భవించుననిన్ని, బుద్ధియాజ్ఞలను దిరస్కరించిన యింద్రియములకార్యములవలన నజ్ఞానము సంభవించు ననిన్ని తెలుపఁబడినది. దీనినిఁబట్టిచూడ నుపాధిబలమున నాత్మ కొన్ని కాలములం దుపగుణమగునని యేర్పడును.

సంసారమెట్లు నశించును? అది నశింపదేని మోక్షము కలుగదుకదా? అని ప్రశ్నింతువేని తెలిపెదను వినుము:-

అన్వయ వ్యతిరేకమను ప్రమాణముచేతను, పదార్థపరిశోధకమైన వేదాంతశాస్త్రముచేతను నాలోచింపఁగా ననేక జన్మములందుఁ బుణ్యకర్మములు చేయుటవలనఁ జిత్తశుద్ధి గలవారికి వివేకరూపమైన బుద్ధి గలుగుచున్నది. ఆ వివేకరూపబుద్ధిచేత నిర్మలమైన మంచిజ్ఞానము కలుగుచున్నది. ఆ నిర్మలజ్ఞానముచేత పైన వివరించిన విపరీత బుద్ధులు నశించుచున్నవి. ఆవిపరీతబుద్ధులు నశింపగా సంసారమనునది తనకు నాధారముగు నజ్ఞానము లేకపోవుటచేత నుండుటకు శక్తిలేనిదయి నశించును. అజ్ఞానముండినపుడే సంసారమున్నది. అజ్ఞానము లేకున్న సంసారముండదు. పూర్వోక్తమైన నిర్మలజ్ఞానమునుండి మోక్షము కలుగుచున్నది. ఆ నిర్మలజ్ఞానము లేకున్న మోక్షము సంభవింపదు. ఇట్టి యన్వయ వ్యతిరేకప్రమాణముచేతఁ గలిగిన జ్ఞానము సంసారమును నశింపఁజేసి, మోక్షము కలిగించుటకు హేతువగును. వ్యవసాయాత్మిక బుద్ధి లేనివారికి విపరీతబుద్ధులు కలుగుచుండును. ఇకఁ బదార్థ పరిశోధకమైన వేదాంతశాస్త్ర మెట్టిదియన "భీష్మాదులు నశించుదురనిన చోట" భీష్మాది పదములకు వాచ్యార్థములైన శరీరములు నశించుచున్నవనియా? లేక భీష్మాది పదములకు లక్ష్యార్థములైన యాత్మలు నశించుచున్నవియా? అని

విచారించి లక్ష్యార్థమైన యాత్మ నిత్యముగనుక నశింపనది యనియును, వాచ్యార్థములైన శరీరము లనిత్యములు గనుక నశించుచున్నవనియును యుక్తియుక్తముగ యాథార్థ్యమునుఁ దెలుపు శాస్త్రము. పై రెండు ప్రమాణములనుఁబట్టి జనించిన యాత్మ తత్త్వజ్ఞానమునందు వ్యవసాయాత్మికబుద్ధి కలిగినవానిసంసారము తొలంగును.

42. " యామిమాం పుష్పితాం వాచం ప్రవద న్త్యవిపశ్చితః
" వేద వాద రతాః పార్థ, నాన్య దస్తీతి వాదినః

వేదమునందనేక భాగములు కర్మకాండమును జెప్పునట్టివి. స్వల్పభాగములు జ్ఞానకాండమును దెలుపునవి. అందుఁగర్మములను జెప్పునట్టిభాగము లాకర్మములందు మిగులయాసక్తిగలుగుటకు గాను క్రతువులను జేసినయెడల నఖండసుఖమును గలుగఁజేయునని ఫలస్తుతులు పలుకుచుండును. అట్టివేదవాక్యములన్నియు నర్థవాదవాక్యములు. అట్టివేదవాక్యములను స్వల్పజ్ఞానముగలవారు వేదార్థతత్త్వమునుఁ దెలిసికొనఁజాలక నమ్మి కార్యాకార్య విచారములేక స్వర్గాదిఫలమె యుత్తమ ఫలమనియును దానికంటె నన్యమైనవస్తువు లేదనియును బలుకుచున్నవారు. అట్టి వారికి వ్యవసాయాత్మకబుద్ధి జనింపదు.

పూచిన మోదుగచెట్టు సాధారణముగాఁ జూచుటకు రమ్యమై యుండును. అటులనే విఫలతయు నుండును. ఆయందమునకుఁ దగిన ఫలము లేమాత్రమును లేవు. రుచికరములు గావు ప్రాణాపాయ కరములుగ నున్నవి. అర్థవాదములుగల వేదము లట్టివేను. ఆవాక్యములనిత్యఫల ప్రతిపాదకములు. అర్థవాదములందు మానసముంచి తత్ఫలాభిలాషచేఁ జేయంబడు కర్మములు బంధములై పరిణమించును. అట్టివారు వేదార్థ తాత్పర్యజ్ఞానములేని యవివేకులని తెలియవలెను. స్వర్గాదికమే పరమపురుషార్థమని తలఁచునట్టివారికి నంతఃకరణములందు యోగబుద్ధిపుట్టదని యీ శ్లోకము మొదలుకొని మూఁడుశ్లోకములందు బలుకఁబడినది. కాముకులు కష్టములను గలుగఁజేయునట్టికర్మలనవలంబించుటకుఁగారణమును, దెలియఁజేయుటకునై ముందు శ్లోకము వ్రాయఁబడినది.

శ్రీ శంకరాచార్యులవారు కామ్యకర్మములను గుఱించి వేదములుపలుకు కర్మకాండమననుసరింపరాదని పలికిరి. శ్రీరామానుజాచార్యుల వేరీతిగ నభిప్రాయపడిరి.

శ్రీమధ్వాచార్యులు మాత్రము వేదమునెల్ల నిశ్చయమ్ముగు జ్ఞానార్థమే బోధించుననియును దానిలోని బాహ్యార్థమును మాత్ర మవలంబించి జనులు కామ్యకర్మములొనరించుచున్నారనిన్ని యంతరార్థముఁ దెలియఁ జాలకయున్నారనిన్ని యర్థము చేసిరి. వేదవాదరతాః. అనగా బాహ్యార్థమని తాత్పర్యపడినారు.

43. కామాత్మానః స్వర్గపరా జన్మ కర్మ ఫల ప్రదామ్॥,
క్రియా విశేష బహుళాం భోగైశ్వర్య గతిం ప్రతి॥.

అవిద్వాంసులు కామాసక్తులగుటచేత మోక్షమొకటి యున్నదనియే తలఁపక స్వర్గాది సుఖమే ముఖ్యమైన ప్రయోజనమని తలఁచి యేవాక్యములు, స్వర్గాది సుఖముననుభవించుటకును పశుపుత్రకళత్రాదిసకలసమృద్ధిగలుగుటకును, సాధనములో, యేవాక్యములచేత నుత్తమమధ్యమాధమములును కర్మఫలములును, నయి దేవజన్మము, పశ్వాదిజన్మము; మనుష్యజన్మము కలుగునో, యట్టిమాట లాడుచు మూఢులై జననమరణరూపమైన సంసారమందుఁ బ్రవర్తించుచున్నారు. ఫలాభిలాష చేతనే కర్మమును జేయవలసినదని పలుకుపూర్వమీమాంసకులు చూచుటకు మాత్రము మనోహరముగా నుండునట్టి యర్థవాదములయందలి విషయములును సత్యములని తలఁచుచున్నారు. అర్థవాదములుగ ఆ శ్రుతులు వేదాంతర్గతములు కావున నవియప్రామాణ్యములుకావు. అయితే యవిబోధించు కామ్యకర్మములు దుఃఖహేతువులగు జన్మములను వర్ణాశ్రమాద్యభిమానమే నిమిత్తముగాఁగల కర్మములును, నశించునట్టి స్వర్గపశుపుత్రాది సంపదలను తెంపులేకుండు నటుల గలుగజేయుచుండును. అవియెప్పటికిని విశ్రాంతికలుగఁజేయఁ జాలవని దెలియవలెను.

2. 44. భోగైశ్వర్య ప్రసక్తానాం తయాపహృతచేతసామ్॥
వ్యవసాయాత్మికా బుద్ధి స్సమాధౌ న విధీయతే.

అటువంటికామాసక్తులైస్వర్గాదిసుఖమే ప్రధానమని తలఁచిస్రక్చందనాది విషయసుఖానుభవమును, బ్రభుత్వమునుఁగోరి వానియందే మనస్సుగలవారై యియ్యాకర్మములను జేసినయెడలభోగైశ్వర్యాదులు గలుగునను నట్టివేదముయందలి వాక్యములను పూచినమోదుగువలె ఫలములేనివని యెఱుఁగక నమ్మి భ్ర

ంములను పూచినమోదుగువలె ఫలములేనివని యెఱుఁగక నమ్మి

ర కీతాత్పర్యమని నిశ్చయించి చెప్పఁదగిన ప్రజ్ఞలేనివారికి

నిశ్చయాత్మికమైనదియు నాత్మస్వరూపమును దెలిసికొనుటకు సాధనమైనదియునగు సాంఖ్యయోగ రూపబుద్ధి వారి యంతఃకరణముల యందెంతమాత్రమును గలుగదు గావున వారాత్మస్వరూపజ్ఞానములేని వారయి మోక్షమును బొందక సంసారమందే యెల్లప్పుడు బ్రవర్తింతురని తాత్పర్యము.

పై శ్లోకమునందు " వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ నవిధీయతే " అనియున్నది. నిశ్చయమే స్వరూపముగాఁగల సాంఖ్యయోగ రూపమైన బుద్ధి, యంతఃకరణమున జనింపదని యర్థము. ఇచట సమాధిశబ్దమునకు నంతఃకరణమని యర్థము. కొందఱు చిత్తవృత్తి నిరోధమని యర్థమని యెదరు. సకల ప్రపంచమును బరమాత్మ యందుండును గనుక పరమాత్మ సమాధియని కొందఱందురు. నేనే బ్రహ్మమని తలఁచికొని యుండుట సమాధియని మఱికొంద ఱందురు. చిత్తైకాగ్రత సమాధియని కొందఱందురు. ఏ యే సందర్భమున నే యే యర్థముఁ జెప్పవలయునో యా సందర్భోచితముగ సమాధిశబ్ద మన్వయింపవలెను. ఇచట సమాధిశబ్దమునకు నంతఃకరణమని యర్థము చేయవలెనుగాని మఱి యేయర్థమును సరిపడదు.

కామ్యకర్మములకుఁ జిత్తశుద్ధి గలిగించునంతటిశక్తియుండినను నవి ఫలాభిలాషచేతఁ జేయఁబడిన వయ్యేనేనిఁ జిత్తశుద్ధి గలిగింపఁ జాలవు. ఒకవేళఁ గలిగించునని తలఁచినను నది యాత్మజ్ఞానమునకు నుపయోగింపదు. కామాత్ములును స్వర్గపరులును నగువారు యోగబుద్ధిని, దానిఫలమునుఁ బొందఁజాలరు. " కారణాభావే కార్యాభావః " యను న్యాయానుసారముగఁ గారణమగు యోగబుద్ధిలేని వారికిఁ గార్యమగు మోక్షము కలుగనేరదు. కావున ఫలాభిలాషచేతఁ గర్మములు చేయఁగూడదనిన్ని యట్టివారికి మోక్షము కలుగనేరదనిన్ని తాత్పర్యము. ఈ విషయమును నర్జుననకుఁ జక్కఁగఁ దెలియఁజేయుటకుఁ బైమూఁడు శ్లోకములు చెప్పఁబడినవి.

అల్పజ్ఞులగువారు వేదములందుఁ జెప్పఁబడుస్వర్గాది ఫలములందా సక్తులగుటచే స్వర్గాదులకంటె నధికమయినఫలము లేదని చెప్పుదురు. కామములకు లోనగు మనస్సుకలవాడు సైతము స్వర్గమే పరమపురుషార్థమని తలంచి కోరుచుండును. స్వర్గాదిఫలముల ననుభవించినపిదప మఱల జన్మకర్మములఁ గలిగించునదియు, నానావిధ కర్మములను బ్రతిపాదించునదియు భోగైశ్వర్యములు గలిగించుటకుఁగాను బ్రవ

త్రించునదియును మోక్షరూప పరమపురుషార్థము కామించేసి యూసాంతరమణీయంబుసగు వేదవాక్యములను ప్రధానములుగఁ బలుకుచుందురు. అట్టివారి వాక్యములువిని జనులు జ్ఞానహీనులయి భోగైశ్వర్యములు పొందుచు వానియందె యాసక్తులయి యుందురు. అట్టివారి మనస్సు నందొకానొకప్పుడును మున్ను చెప్పిన వ్యవసాయాత్మక బుద్ధి పుట్టదు. భారత యుద్ధకాలములోనే యాస్తికులలో రెండు వాదములుండెను. కొందఱు వేదకర్మము లవశ్యకర్తవ్యములనిన్ని యవియే మనుజునకు సర్వసుఖములు సమకూర్చునవి యనిన్ని వానిని వదలి, యే సుఖము మనుజుఁ డార్జింప మార్గములేదనిన్ని వాదించుచుండిరి. మఱికొందఱు వేద కర్మ మార్గములు సరికావనిన్ని వేదాంత మార్గమే స్వర్గాది సుఖమునకంటె హెచ్చగు మోక్షానందము కలిగించునట్టిదనిన్ని వాదించుచుండిరి. భగవంతుఁడు తన బోధనలో వేదవాదులు చెప్పురీతి వేఱుమార్గములేదనునది తప్పనిన్ని. వేదాంతులు వాదించునదియే సరియయిన మార్గమనిన్ని, వేదకర్మములు మానసశుద్ధికిగాను నిష్కామ ప్రవర్తకులై యొనరింపవలె ననియును, కామ సంకలిత చిత్తమునఁ గర్మములొనరించినచోఁ జిత్తశుద్ధి కలుగదనిన్ని; చిత్తశుద్ధిలేనివానికి మోక్షము లేదనిన్ని మోక్షముకలుగునపుడు "పునరపి జననం పునరపిమరణం" మనురీతిగ జనన మరణాది దుఃఖములు గలుగుచుండుననిన్ని బోధించెను. ఈ విషయమునే భగవంతుఁడు మఱలఁ బలుకుచున్నవాఁడు.

ఈ శ్లోకములోని "సమాధి" శబ్దమునకు నద్వైత విశిష్టాద్వైతులు మానసమని యర్థముచేసిరి. ద్వైతులు దైవమునందు నిజమగు విశ్వాసమని యర్థము చేసినారు.

౨. ౪౫. త్రైగుణ్య విషయావేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

అర్జునా! వేదములు సత్త్వ రజస్తమములతోఁ గూడినవారికిఁ దత్తదను రూపఫలమును బ్రతిపాదించుచున్నవి. కాబట్టి త్రిగుణాతీతుఁడవయి శీతోష్ణాది ద్వంద్వములను విడిచి యెప్పుడును సత్వగుణ ప్రధానుఁడవయి యోగక్షేమముల నపేక్షింపక యుండుము. ఇటులుండిన వారికే యాత్మవిషయకజ్ఞానముగలుగును.

పరస్పర విరోధార్థములిచ్చు రెండువాక్యములున్నవి.

అవి యెవ్వియనిన:—

(1). త్రైగుణ్య విషయావేదా, నిస్త్రైగుణ్యోభవార్జున

(2). నిత్యసత్త్వస్థః.........భవ

సాత్విక రాజస తమోగుణ సహితమగు సంసారాభివృద్ధినిఁ దెలుపునవి వేదములు కావున నీవు త్రైగుణ్యములగు సాత్విక రాజస తామస గుణములనుండి నిర్గతుఁడవయి సదా సాత్వికగుణము నాశ్రయింపుమని యున్నది.

సాత్విక రాజస తామస గుణములను వదలి సదా సాత్వికగుణము నాశ్రయింపు మనుట విరుద్ధము. సమాధానమేమనన; సాత్విక రాజస సాత్విక గుణముల సమాహారము త్రైగుణ్యము. అనఁగా సంసారము వేదము సంసారాభివృద్ధి నొనరించు కర్మకాండము బోధించును. కావుననీవామార్గము నాశ్రయింపక నిస్త్రైగుణ్యుఁడవైనిత్యసత్త్వస్థుఁడగుటకు నపేక్షింపుము. అనఁగా సదా కాల ముండు నట్టి సత్త్వగుణ మెవనికిఁగలదో యట్టిబ్రహ్మము యొక్క స్థితినందుటకుఁ బ్రయత్నింపుము. భాష్యకారులు మఱికొన్ని యర్థములు చేసినారు. అన్నిఁటిలోను పైయర్థమే సమంజసముగ నున్నది. ఇందు మఱియొక సంశయము కలుగుచున్నది. వేదములెల్లను సంసారాభివృద్ధికరములగు సుఖములిచ్చు కర్మముల బోధించునవియేనా? మోక్షమార్జించువిధమును దెలుపవా? దీనికిసమాధానమేమనిన; "వేదములు త్రైగుణ్యవిషయ" ములన త్రిగుణమిశ్రితమగు సంసార విషయము విశేషముగ బోధించునని యర్థమగును గాని సదా సాత్వికగుణము బోధింపవని యర్థముకాదు. అటుల నినచో వేదములకు నిందవచ్చును. వాస్తవముగ వేదములలో ననేక ఋక్కులు జ్ఞానవిషయమును బోధించును. వానినిఁబట్టి కదా యుపనిషదాది వేదాంత గ్రంథములు పుట్టినవి.

పై శ్లోకమునందు యోగక్షేమములను రెండు శబ్దములున్నవి. యోగమనఁగాఁ దనకు లేనిదానిని సంపాదించుకొనుట. క్షేమమనఁగా నుండిన దానిని రక్షించికొనుట.

పై శ్లోకమునందుఁ ద్రిగుణములవిషయము గొప్పఁజేసి పలుకఁబడినది.

ఈత్రిగుణములెవ్వి? ఇవిపుట్టుట యెటుల? వీనిలక్షణములేమి? యనువిషయము నించుక తెలియుట యవశ్యకము. కపిలముని సాంఖ్యము రీతిగ ననాదిగఁ బ్రకృతియనువస్తు వుండును. దానినుండియే యీప్రపంచము. దానినుండియే దేహతత్త్వము లెల్ల నుద్భవించినవి. ఆప్రకృతి త్రిగుణాత్మకమైనది. తామస రాజస సాత్త్వికములే త్రిగుణములు. తామసగుణ లక్షణమేమన: చలనరాహిత్యము నిద్రాసక్తత-పనులొనర్పననసమర్థత, జ్ఞానహీనత. రాజసగుణలక్షణ మేమన: సదా కాలము సాహసపుఁబనులొనరింప యత్నించు చుండుట. సదాకాలము సుఖమనుభవింపఁ గోరుచుండుట. ఆటపాటలపై విశేషాభిలాష కలిగియుండుట.

సాత్త్విక లక్షణ మేమనిన:-జ్ఞాన మార్జింప నిచ్ఛయించు చుండుట. శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వములకు లోఁబడక యుండుట. మితాహారత్వము.

ప్రకృతియందుఁ బై గుణములెల్ల మిశ్రమములైయుండి యొక్కొకరియందు నొక్కొకగుణము పూర్వజన్మ కర్మానుసారముగఁ బ్రాధాన్యతఁ గనుచుండును. కావుననే మనుజు లిన్నివిధముల గుణ, ప్రజ్ఞ, బుద్ధి భేదములచే నున్నవారు. ఎల్లకాలము సాత్త్వికగుణ ప్రాధాన్యముఁగల మనుజుఁడు జ్ఞానవంతుఁడగును.

పై విషయమునే మఱల నించుక పెంచి వ్రాయ యత్నించెద. సత్త్వరజస్తమోగుణములు మూడును మిశ్రమయి యుండునది త్రిగుణము. ఇదియే జగత్కారణమైన యవ్యాకృతమనిన్ని మాయా తత్త్వమనిన్ని పిలువంబడును. ఇట్టి మాయా తత్త్వమునఁ బుట్టిన జగత్తు త్రైగుణ్య మనఁబడును. అట్టి జగత్తును బ్రతిపాదించి చెప్పునట్టివి వేదములు. కావుననే వేదములు త్రైగుణ్య విషయములని పలుకంబడినవి. వేదములన్నియును సాధ్యసాధన సాధకఫలస్వరూపముగాఁగల లోకమును బ్రకాశింపఁ జేయునని యర్థము. కావున వేదములను త్రిగుణాత్మకమగు లోకమును వదలి యాత్మను బొందను గోరవలెనను శ్రుతి ప్రమాణాను సారముగ "నిస్త్రైగుణ్యోభవ" యని బోధింపఁ బడినది. అనఁగా వేదములను వేదకర్మములను నా కర్మఫలములను వదలినవాఁడవగుమని యర్జునునకు భగవంతుఁడు బోధించినాఁడు. అయినను బహిర్ముఖుఁడయిన వానికి నన఼ఁగా నీవు నేనను భేదజ్ఞానముగలవానికి బ్రహ్మనిష్ఠయును మోక్షమును గలుగదు గనుక "నిర్ద్వంద్వోభవ" నామరూపములను గ్రహింపనివాఁడవగుమని తెలుపఁ బడినది. నిద్రను బొందువాఁ

డుగూడ నామరూపములు వదలును. అట్టివానికిఁ గూడ మోక్షము గలుగునాయని ప్రశ్నింపనగును. కావుననే "నిత్యసత్త్వస్థోభవ" సర్వకాలములందును బ్రహ్మ నిష్ఠుఁడవుగమ్మని యుపదేశింపఁబడినది. బ్రహ్మవేత్త యగువాఁడు బ్రహ్మవృత్తిచేతనే శరీరయాత్రను జేయవలసినదని తెలుపుటకయి "నిర్యోగక్షేమవాన్భవ" యని పలుకఁబడినది. ఈ రీతిగ భగవంతుఁ డర్జునునకు నుపదేశించి తన యుపదేశ తత్త్వమును దెలియఁజాలక యర్జునుఁడు వేదము లప్రామాణ్యములని తలఁచునేమో యని సందియించి ముందు వ్రాయఁబూనిన శ్లోకాభిప్రాయమును దెలిపెను. ఈ శ్లోకమునందలి విషయశబ్దమునకు "విషయము సంగతి" యని యద్వైతవాదము. బాహ్యార్థమని ద్వైతులు వాదించిరి.

ఈ శ్లోకార్థము, చిక్కులలో మునిఁగినదని భాష్యకారు లనేకులు తమకుఁ దోఁచినటులు శబ్దార్థములను బట్టి యిచ్చినారు. పాండిత్యలక్షణమది. నాకొక యర్థము దోఁచినది. అది యెట్టిదనః- "త్రైగుణ్య విషయావేదాః" వేదములు త్రిగుణ మిశ్రిత ఫలములిచ్చునవి. నీవు జ్ఞాన మపేక్షింతువేని "నిస్త్రైగుణ్యోభవ" ఆ త్రిగుణ మిశ్రితఫలము నపేక్షింపకు. ఏమిచేయవలెననిన.

"నిర్ద్వంద్వో నిర్యోగక్షేమ" రాజస తామస గుణద్వంద్వమును వదలుము. దానినుండి యైహిక సంబంధాశ్లేషలు తద్రక్షణలను సాంగత్యదోషములు మానుదువు. తామస రాజస గుణములు పోయినచో సత్త్వగుణ మొకటి నిలుచును. "నిత్యసత్త్వస్థ" సాత్త్విక ప్రాధాన్యగుణమే నిత్యముగఁ గలిగియుండుము. అటులుండినచో "ఆత్మవాన్" యగుదు వనఁగా మానసము నధీనమందుంచి కొనిన వాఁడగుదువు. ఈ యర్థమునందుఁ జిక్కులేమియు నుండవని నాకుఁ దోఁచినది.

2. 46. "యావా నర్థ ఉదపానే సర్వత స్సంప్లుతోదకే ।
"తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥

అంతట నిండియున్న జలాశయము నందెంత జలము కావలసియుండునో యంతజలమునే గ్రహించునటుల జ్ఞానియగు బ్రాహ్మణునకు సమస్తవేదములందు నంతే ప్రయోజనముండపలెను. దప్పిగొనినవాఁడు నిండు తటాకమునుండి తన దప్పికిఁ దగినంత జలమును గ్రహించినరీతిగ నానా విషయములు ప్రతిపాదించు

వేదమునుండి ముముక్షువగువాఁడు తనకు నుపయుక్తమగు మోక్షసాధన సార మెంతకలదో యంతమాత్రము గ్రహించి మిగతది వదలవలెను. రమ్యమగు నీరు నలు దిక్కులనిండియుండఁ జావిసీ రెవరు గోరుదురని కొందరర్థము చేసినారు. బావి నుండిగాని నిండు తటాకమునుండిగాని వచ్చిగొనిన వాఁడెంత నీరు తనదప్పినార్పను కావలయునో యంతజలమే గ్రాహ్యమనుట తెలిసినవాఁడు వేదములనుండి తన జ్ఞాన సాధనమున కెంత కావలయునో యంతమట్టుకు గ్రహించునని ఫలితార్థము. ఈ శ్లోకమునకు ననేకార్థములు వ్రాయఁబడినవి. అవి సాకు సమంజసములుగ లేవు. పై బోధనలు విని యర్జునుఁ డాత్మవిచారాయత్తచిత్తుండయి కర్మానుష్ఠానము బొత్తిగ వదలునేమోయని శంకించి యీ రీతిగ మరలఁ బలికెను.

2. 47. "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన।
"మా కర్మ ఫలహేతు ర్భూర్మాతే సంగోస్త్వ కర్మణి॥

అర్జునా! నీకుఁ గర్మములందే యధికారముండవలెను. గాని యెప్పుడయి నను నా కర్మఫల మందధికారముండరాదు. నీవు కర్మఫలమునకుఁ గారణుఁడవు కావలదు. కర్మములను మాత్రము విడవకుము. కర్మములు సేయుము. ఫలము వద లుము. కర్మలు వదలకు. ఫలముఁ గోరకు. ఈ శ్లోకార్థమే భగవద్గీతలోని కర్మ యోగమునకెల్ల బీజమంత్రముగ నున్నది.

అర్జునా! నీ విప్పుడు గురు భీష్మాది వధనుఁ గూర్చి వ్యసనము నొందు చున్నావు. గనుక పామరుఁడవై యున్నావు. అక్కారణంబున నిప్పుడు నీవు వేదోక్త కర్మములను జేయుటకే యధికారివిగాని జ్ఞాననిష్ఠ కధికారివి కావు. ఆ కర్మముల నెల్లప్పుడు ఫలమును గోరక భగవదర్పణముగానే చేయవలెను. ఫలములనుగోరి చేసినయెడల కర్మఫలమైన జన్మమునీకు సంభవింపక తప్పదు. అట్లని కర్మములను జేయకుండుటయందుఁ బ్రీతిఁగలవాఁడవుగాక ఫలమునుగోరక యక్కరతో వేదోక్త కర్మములను జేయవలెను. కావునఁ బ్రకృతమందు యుద్ధకర్మము నీకుఁ జేయఁదగిన దయి యున్నది. జ్ఞాననిష్ఠ యందర్జునునకు నధికారములేదనిన, దానియందుత్త మాధికారులెవరు? గౌణాధికారు లెవరు? అను ప్రశ్నరాగా, భగవంతుఁడీరీతిఁ బలికెను. ఎవఁడు పరిశుద్ధమైన యంతఃకరణముగల బ్రాహ్మణుఁడో, వానికి జ్ఞాన మందు ముఖ్యాధికారమనియును, నితరునికి గౌణాధికార మనియును దెలిపెను. ...బ్రహ్మవేత్తలలో నుత్తముఁడగు వానికే సర్వకర్మ సన్న్యాసమునం దధికారముగాని

యుతరులకా యధికారంబులేదు. శోక మోహాములుగల నీయందు బ్రహ్మనిష్ఠునియం దుండఁదగిన గుణములులేవు. అందువలన నీకుఁ గర్మము నందే యధికారముగాని జ్ఞాననిష్ఠయందుఁగాని సన్న్యాసమునందుఁగాని నధికారములేదు. బీజముండినపు డంకురముకలుగు విధమునఁ గర్మఫలము గోరినయెడల దుఃఖములకుఁ గారణము లగు జన్మాదులు కలుగును.

శ్రీ శంకరాచార్యులు సర్వులను గర్మాచరణములువదలి సన్న్యాసమవలంబిం పుడని బోధించినట్లుల జనులాడుదురు. అదితప్పు. స్థితప్రజ్ఞత్వము ముదిరినపుడే కర్మ సన్న్యాసమునకు వారనుజ్ఞ యిచ్చినారు. శ్రీ మధ్వాచార్యులవారు నిబేతాత్పర్య పడినారుగాని సన్న్యాసులు సైత మర్హ్మములగు కర్మము లొనర్పఁదగునని వాక్రు చ్చిరి. అర్హ్మములగు (సన్యాసులకు) కర్మములు వదటునాయని శంకరాచార్యుల వారు పలుకరు. అపరిహార్యములైన కర్మలు త్యజించుట సాధ్యమా అట్టిది యెవరైన నను బోధింతురా?

2. 48. " యోగస్థః కురు కర్మాణి, సఙ్గం త్యక్త్వా ధనఞ్జయ ।
" సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥

అర్జునా! నీవు యోగనిష్ఠుఁడవై నేనుజేయు కర్మమువలన నీశ్వరుఁడు సంతోషింప వలయునను కోరికనుగూడ వదలి చిత్తశుద్ధివలన జనించు జ్ఞానముకలు గుటయందును కలుగకపోవుట యందును సముఁడవై స్వకులోచితములైన సత్కర్మ ములను జేయుము. జ్ఞానము లభించినను లభింపక పోయినను సమబుద్ధితో నుండుట యోగమనఁబడును.

ఈ శ్లోకమునందు " తత్త్వమసి " యను వాక్యములోని " త్వ "యను నాత్మ విచారమును బోధింపఁ బడినదని మధుసూదన సరస్వతుల భాష్యము.

2. 49. " దూరేణ హ్యవరం కర్మ బుద్ధి యోగా ద్ధనంజయ ।
" బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ॥

అర్జునా! సమత్వబుద్ధితోఁ గూడికొనిన నిష్కామ కర్మముకంటె కామ్య కర్మము మిగుల తక్కువ యయినది. కావున ఫలాభిలాషను వదలి కర్మమును జేయు ము. అట్లు చేయునప్పుడు పరమార్థ జ్ఞానముతప్ప మఱియెద్దియు సంసారబంధమునుఁ బోఁగొట్టఁజాలదని తలఁచి పరమార్థజ్ఞానమునే కోరుము. స్వర్గాదిఫలములను

గోరువారు నీచులుగనుక నీవు ఫలములను గోరకుము. కార్యమొనరించువాని యుద్దేశ్యమెట్టిది? కార్యమెట్టిది? యను రెండు విషయము లాలోచించునపుడు జనులు కర్మములొనరించువాని యుద్దేశ్యమునుబట్టి చేయఁబడు కర్మము యొక్క గుణావగుణములను నెంతురు. ఉద్దేశ్యము మంచిదిగనుండి కార్యమించుక దోషయుక్తముగ నుండినను గర్తను దూషింపరు. అటుగాక యుద్దేశ్యము చెడ్డదయినపుడు కార్యము మంచిదైనను జెడ్డయుద్దేశ్యముతోఁ బని యొనర్చెనని దూషింతురు. కావున గర్మము నికృష్టమనిన్ని యుద్దేశ్యము ముఖ్యమనిన్ని యిందులభావము.

పై రెండుశ్లోకములందును యోగశబ్దార్థమునకు సుఖదుఃఖములందును లాభాలాభములందును సమబుద్ధియని యర్థము.

2\. 50. "బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృత దుష్కృతే ।
"తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలం ॥

అర్జునా! కర్మములను చేయునపుడు ఫలము సిద్ధించినను సిద్ధింపకపోయినను సంతోష వ్యసనములు లేక సమబుద్ధితో నుండువాఁడు, సుఖదుఃఖములకుఁ గారణములగు పుణ్యపాపముల నీ లోకముననే వదలుచున్నాఁడు. కాఁబట్టి నీవు కూడ ఫలముకలిగినను, కలుగకపోయినను, సంతోషవ్యసనములు పొందక సమబుద్ధి కలవాఁడవయి స్వకులోచిత కర్మమును జేయుటకుఁ బ్రవర్తింపుము. కర్మములను జేయునపుడు సమబుద్ధి కలిగియుండునట్టి యోగము మిగుల సామర్థ్యము కలది. సమత్వబుద్ధితో నీశ్వరార్పణముగఁ గర్మములు చేసినయెడలఁ జిత్తశుద్ధి కలుగుననియును, చిత్తశుద్ధిద్వారా పరమార్థజ్ఞానము కలుగుననియును, పరమార్థజ్ఞానముచేతఁ బుణ్యపాపములు రెండును పోవుననియును, దెలియుము. పుణ్యపాపములను బోఁగొట్టు శక్తి జ్ఞానమునకుఁ గలదుగాని మఱి దేనికిని లేదు. కావున జ్ఞాననిష్ఠ నవలంబింపుమనిన్ని యాజ్ఞాననిష్ఠ కుదురుటకు సమత్వబుద్ధితో నీశ్వరార్పణముగఁ గులోచిత కర్మను లొనరింపుమనిన్ని బోధింపఁబడినది.

ఈ శ్లోకమునందలి "సుకృతజహాతి" యను విషయమున ద్వైతాద్వైతులకు భేద వాదములనేకములు పుట్టినవి. సుకృత దుష్కృతములు రెండును వదలినపుడే బ్రహ్మైక్యమని యద్వైతులమతము. ద్వైతులకు మోక్షమునందైక్యత
< సుకృత ఫలానుభవము తరతమముగ నుండునని వాదము. ఇది యాక్షేప

2. 51. "కర్మజం బుద్ధియుక్తాహి ఫలం త్యక్త్వా మనీషిణః ।
"జన్మ బంధ వినిర్ముక్తాః పదం గచ్ఛన్త్యనామయమ్॥

సమత్వబుద్ధితోఁ గూడికొనిన పండితులు కర్మములవలనఁ బుట్టిన ఫలమునువదలి జన్మమనియెడు బంధములేనివారై సర్వోపద్రవ రహితమయిన యానంద పదవియనఁగా మోక్షమును బొందుదురు.

పాపములను వదలించికొనుట మానవునకు సహజమగునుగాని పుణ్యములను వదలించికొనుటకుఁ గారణమేమనినః- పుణ్యములవలనఁ గలుగునట్టి స్వర్గాది భోగము తుచ్ఛమైనది గనుక యదియును నభిలషింపఁ దగినది కాదనియును, రెంటిని విడుచుటచేత బరమ పురుషార్థము కలుగుననియును దెలుపఁబడినది. ఫలాభిలాషను వదలి, కర్మములను జేయునట్టి విద్వాంసులు బుద్ధియుక్తులై యనఁగా జ్ఞానము, గలవారై జన్మమనియెడు బంధమును వదలికొని నిరామయమగు మోక్షమును బొందుదురు. సమత్వబుద్ధిలేక యొనరింపఁబడు కర్మఫలము, వాసనారూపముగ జీవి నంటును. దీనినే సంస్కారఫలమ్మని మనవారు వాడుచుందురు.

ఇది సుకృత మనియును దుష్కృత మనియును రెండు విధములు. సుకృత ఫలము స్వర్గానుభవము. అనంతరము పునర్జన్మము. దుష్కృత ఫలము నరకానుభవము. అనంతరము పునర్జననము. జీవి యీరీతి సుకృత దుష్కృతఫలవాసనా బద్ధుఁడయి జనన మరణాది క్లేశములకుఁ జిక్కును. అయితే సమత్వ బుద్ధియోగమునఁ గర్మమూచరించినచో జీవి తనకర్మవాసనలను వదలి బంధవిముక్తుఁడయి నైజప్రకాశ రూపమున ముక్తి నందునని భావము.

2. 52. "యదాతే మోహకలిలం, బుద్ధిర్వ్యతి తరిష్యతి
"తదాగంతాసి నిర్వేదం, శ్రోతవ్యస్యశ్రుతస్యచ॥

ఎప్పుడవివేక రూపమైన కాలుష్యమును దాలంగి నీచిత్తము శుద్ధమగునో యప్పుడు నీవు వినినట్టిదియు, వినవలసినట్టిదియు నయిన విషయములెల్ల నిష్ఫలములయి యనాత్మవిచారము మానుదువు. అనఁగానన్ని విషయములందు నలంబుద్ధి కలుగును, ప్రజ్ఞాస్థైర్యరూపంబైన యోగముసిద్ధించును. మోహకాలుష్యమునుఁ గాల్చినవానికి శ్రోతవ్యమును శ్రుతమును, ద్రష్టవ్యమును దృష్టమును, జ్ఞాతవ్యమును జ్ఞాతమును, గ్రాహ్యమును గృహీతమును సర్వము మిథ్యయని తెలిసి వైరాగ్యముకుదురును.

నిర్వేదమనఁగా వైరాగ్యమని యద్వైతుల యర్థము; సంపూర్ణఫలమని ద్వైతార్థము.

2. 53. " శ్రుతి విప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
" సమాధా వచలా బుద్ధి, స్తదా యోగ మవాప్స్యసి॥

ముముక్షువుకు జ్ఞానయోగము సిద్ధించుటకు సర్వోత్తమకారణము వైరాగ్యము. ఆజ్ఞానమెటు సిద్ధించునను నదిన్ని యిందుఁ జెప్పఁబడును. చతుర్వేదముల యందునుఁ గొన్నిచోట్ల గర్మములను, నాకర్మ ఫలములును, నాకర్మముయొక్క నొప్పఁదనములును, నాకర్మోపాసనలును, నందులఫలమును, నందులమాహాత్మ్యమును, బ్రకటింపఁ బడుచున్నవి. కొన్నిచోట్ల సగుణబ్రహ్మమును, నాసగుణ బ్రహ్మము యొక్క మాహాత్మ్యమును నాసగుణ బ్రహ్మమును సేవింపఁగలుగు ఫలాధిక్యమును బ్రకటింపఁ బడుచుండును. కొన్నిచోట్ల నిర్గుణబ్రహ్మమును, నానిర్గుణబ్రహ్మ జ్ఞానమును నానిర్గుణబ్రహ్మ జ్ఞానము ఫలనఁగలుగు ఫలాధిక్యమును బ్రకటింపఁ బడుచుండును. ఇవియన్నియును ముఖ్యములా? సగుణము మాత్రము ముఖ్యమా? నిర్గుణము ముఖ్యమా? ఇందులో నేవోరెండు మాత్రము ముఖ్యములా? అని సందేహము కలుగును. కావుననట్టి సమయమునందుఁ బ్రజ్ఞచేత శాస్త్రములెల్లఁ జక్కఁగ నాలోచించి శ్రుతిస్మృతులయుక్తులచేతను, సద్గురూపదేశముచేతను, సకలవేదములు నద్వితీయ బ్రహ్మమునే చెప్పుచున్నవని తెలిసికొని సకల సంశయములను వదలుకొని యెప్పుడును బరబ్రహ్మమునందుఁ బ్రవేశపెట్టఁబడిన బుద్ధికలవాఁడగునో. అనఁగా, చలనమునకుఁ గారణములైన బాహ్యవాసనలు నశించుపోవుటచేత బుద్ధి యనునది బ్రహ్మాకారమునుబొంది విక్షేపములు లేనిదయి యుండునో యప్పుడు ప్రజ్ఞ యనునది స్థిరముగానుండును. అట్టిస్థిరప్రజ్ఞయు లక్షణముగాఁగల జ్ఞానము స్థితప్రజ్ఞ యనఁ బడును.

కర్మయోగముయొక్క పరిణామఫలము బుద్ధిస్థైర్యము. అట్టిబుద్ధియొక్క స్థిరత్వమే స్థితప్రజ్ఞత్వమని పిలువఁబడును. భగవంతుఁ డనికొనినరీతిగ నర్జునుని యుద్ధకర్మమునకుఁ బ్రోత్సాహపఱచుటకు నింతమాత్రము చాలుగనుండెను. అయితే యర్జునునకు పిదప మనుజునకుఁగలుగుస్థితియేమనిన్ని, యట్టి స్థితిలక్షణమేమనిన్ని తెలిసికొను బుద్ధిపుట్టెను. కావున నావిషయమును గుఱించి ప్రశ్నించుచున్నాఁడు.

ఇట్టిస్థితప్రజ్ఞుని లక్షణములెల్లఁ దెలియ నర్జునుఁడు భగవంతునిఁ గూర్చి యీరీతిగఁ బలుకుచున్నాఁడు.

54, స్థిత ప్రజ్ఞస్య కా భాషా, సమాధి స్థస్య కేశవ.
స్థిత ధీః కిం ప్రభాషేత, కి మాసీత వ్రజేత కిమ్॥

కృష్ణా! ఇదివఱకును జెప్పఁబడిన సమాధియం దున్నవాఁడును. నేను బ్రహ్మనైతినను నట్టి నిశ్చయజ్ఞానము గలవాఁడును, నగు పురుషుని లక్షణమెద్ది? అట్టి వాఁడు లోకులచేత నేమని పిలువఁబడును? అట్టివాఁ డేరీతిగ మాటలాడును? ఎట్లు కూర్చుండును? ఏ విధముగఁ బ్రవర్తించును?

పై రీతిగఁ బ్రశ్నింపఁబడి భగవంతుఁడు ముందు శ్లోకమునుండి యధ్యాయాంతము వఱకుఁగల శ్లోకములచే స్థితప్రజ్ఞుని లక్షణములున్ను ముముక్షువు మోక్షమును బొందుటకుఁ దగిన సాధనములున్ను బోధించుచున్నాఁడు.

2. ౫౫. “ ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థిత ప్రజ్ఞ స్తదోచ్యతే ॥

అర్జునా! ఎప్పుడు మనస్సునందలి కోర్కెల నన్నింటిని వదలికొని యాత్మ యాత్మయందే సంతోషించుచు నాత్మా రాముఁడగు చున్నాఁడో యప్పుడు నిశ్చలమైన యాత్మ జ్ఞానలక్షణముఁగల స్థితప్రజ్ఞుఁడని పలుకఁబడు చున్నవాఁడు.

ఈ శ్లోకమునందలి “ మనోగతాన్ కామాన్ ” అని మనసునందలి కోర్కెలని పలికిన కారణమేమనిన:- కామము లాత్మధర్మములని కొందఱు వాదించిరి. ఆత్మధర్మములుకావు, మనోధర్మములని తెలుపుటకునై మనసునందలి కోర్కెలని వ్రాయఁబడినది. అంతఃకరణమునం దేవిధమయిన వృత్తియు లేనివాఁడయి, యెవఁడుండునో యట్టివానిని సమాధియందున్న స్థిత ప్రజ్ఞుఁడని తెలియవలెను. వాసనారాహిత్యము స్థితప్రజ్ఞుని ముఖ్య లక్షణమని తెలియుము. మనోగతములగు పాప పుణ్య కర్మాపేక్షలు వదలుట సరికాదనిన్ని, పుణ్య కర్మాపేక్షలు ముక్తియందునైన ముండవలెనన్ని ద్వైతులవాదము. ఈ శ్లోకమునందట్టి భేదముచేయలేదు. అట్టి స్థిత ప్రజ్ఞత్వముగల వాఁడు మఱల నెట్టులుండు ననిన ముందు వ్రాయఁబడిన మూఁడుశ్లోకార్థములచే బోధింపఁబడినది.

2. 56. “ దుఃఖే ష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః ।
వీత రాగ భయ క్రోధః స్థిత ధీ ర్మునిరుచ్యతే ॥

2. 57. " య స్సర్వత్రా నభి స్నేహ స్తత్తత్ప్రాప్య శుభా శుభమ్ ।
" నా భినన్దతిన ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

2. 58. " యదా సంహరతే చా యం కూర్మోంగా నీవ సర్వశః ।
" ఇన్ద్రియా ణీన్ద్రి యార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

అర్జునా! ఎప్పుడు ప్రత్యగాత్మ యందే; తనచేతఁ దా నానందించుచు, మనమును బొందియుండు కోరికలను విడుచునో యపుడు స్థితప్రజ్ఞుఁడగును. దుఃఖములు కలిగినపుడు దిగులు చెందని వాఁడును, సుఖములు గలిగినపుడు కోరికలు లేని వాఁడును, రాగము, భయము, క్రోధము, మొదలగునవి పోయిన వాడును, మనన శీలుఁడును స్థితప్రజ్ఞుఁడగును. ఎవఁ డన్నిఁటి యందును కోరిక లేనివాఁడయి, శుభా శుభములను బొందినపుడు సంతోషమునుగాని దుఃఖమునుగాని పొందక యుండునో వానిబుద్ధి స్థిరమయినది. ఎవఁ డింద్రియ గోచరములగు వస్తువులనుండి, తాబేలు తన యవయవములను లోనికి ముడిచికొని నటుల, నింద్రియములను లోన ముడిచికొనునో యట్టివాఁడు స్థితప్రజ్ఞుఁడగును. అని పై శ్లోకముల తాత్పర్యము. అనఁగా స్వాత్మానంద రసానుభవముచేత నే సంతోషముఁ బొందినవాఁడయి యమృత రసపానముఁ జేసినవాఁడు లవణోదకము నిచ్ఛయింపనిలాగున విషయ సుఖముల నపేక్షింపఁడని భావము. విషయములు కామోదయమునకుఁ గారణములగును. కామము సంకల్పమువలనఁ గలుగుచున్నది. సంకల్పము వాసనాబలమున గలుగును. వాసనయనునది భోగసుఖములయలవాటున నుద్భవించును. కావున విషయ సుఖములన్ని యనర్థదాయకంబు లగును. వానిని వదలినచో స్థితప్రజ్ఞత్వము కలుగునని భగవంతుఁ డర్జుననకుఁ దెలుపుచు విషయేంద్రియము లెట్టివి. కామమెట్టిది. రాగద్వేషాదు లెట్టివి. వానినశింపఁజేయు విధమెద్ది. స్థితప్రజ్ఞత్వమార్జించు సాధనము లెవ్వియను విషయములర్జుననకు బోధింపనిచ్ఛయించి యీక్రిందవివరించినవిధముగఁ బలికినాఁడు.

2. 59. " విషయా వినివ ర్తన్తే నిరాహారస్య దేహినః ।
" రస వర్జం రసోప్యస్య పరం దృష్ట్వా నివర్తతే.

60. " యతతో హ్యాపి కౌన్తేయ, పురుషస్య విపశ్చితః
" ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభంమనః ॥

2, 61. " తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః॥
" వశే హి యస్యేన్ద్రియాణి తస్యప్రజ్ఞాప్రతిష్ఠితా.

61-వ శ్లోకమునందు "తత్త్వమసి" యనువాక్యములోని తత్పదార్థ వివేచన మీమిడింపఁ బడినదనిన్ని యీ విషయమే 7-12 అధ్యాయములలో విస్తరింపఁ బడినదనిన్ని మధుసూధన సరస్వతుల వారియాశయము.

విశేషము కష్టపడి యతిప్రయత్నముచే విషయమునుండి యింద్రియములను మరలించువానికి విషయ నివృత్తి కలిగినను నావిషయమందలి రాగనివృత్తి కలుగదు. ఆత్మస్వరూపమును దెలిసిన వానికి నావిషయమందలి రాగముగూడ, నివర్త్తిలును. ప్రజ్ఞావంతుఁడెంత యత్నించినను ప్రబలమగు నింద్రియములు వ్యాకులము లోఁజిక్కి వివేక మానసమును గూడబలాత్కారముగ నాకర్షించును. అక్కారణంబునసే యింద్రియములను మొదటవశపఱచికొనవలెను. ఇంద్రియములను వశపఱచుకొని సర్వప్రత్య గాత్మయగు బ్రహ్మము నేనను భావమున సమాధి నవలంబించు చుండిన యభ్యాసబలమున నెవ్వనికి వానిప్రజ్ఞ స్థిరంబగునని భావము. అట్టివాఁడే స్థితప్రజ్ఞుఁడనఁబడును. అట్టివానికే విదేహముక్తికలుగును. శబ్దాదివిషయములజయింపకున్న,

2, 62. " ధ్యాయతో విషయాన్పుంస స్సఙ్గ స్తేషూపజాయతే॥
" సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోభిజాయతే,

2, 63. " క్రోధా ద్భవతిసంమోహః స్సంమోహాత్స్మృతి విభ్రమః।
" స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధి నాశా త్ప్రణశ్యతి.

2 64. " రాగ ద్వేషవి యుక్తైస్తు, విషయా నిన్ద్రియై శ్చరన్,
" ఆత్మ వశ్యైర్విధేయాత్మా ప్రసాద మధి గచ్ఛతి.

2, 65. " ప్రసాదే సర్వదుఃఖానాం హాని రస్యోప జాయతే.
ప్రసన్న చేతసోహ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతి.

పురుషుఁడు విషయములను తలఁచిన మాత్రాన వాని యందతనికిఁ బ్రీతి పుట్టును. ప్రీతిపుట్టినమాత్రనే, కామముజనించును. ఆకామమునకు నెద్దియేని భంగము కలిగినచోఁ గ్రోధము బుట్టును. క్రోధముచే యుక్తాయుక్తజ్ఞానము చెడును. అట్టియవివేకమువలన శాస్త్రోపదిష్టమయిన స్మృతికి హానికలుగును. స్మృతిహానిచే

బుద్ధిసామర్థ్యంబు నాశమగును. కావున మోక్షాపేక్ష కలవాఁడు మనస్సును స్వాధీనపఱచుకొని, రాగద్వేషములను వదలి శారీర యాత్రకు దగినంత మాత్రమన్న పానాదులఁ గొనుచు చిత్తప్రసాద మొందవలెను. ఆరీతిగఁ జిత్తప్రసాదత్వము కలిగినయెడ సర్వదుఃఖములు నశించును. ఆత్మాకారమై బుద్ధి స్థిరముగ నిలుచును. కావున మూఢపుఁడన్ని విధములఁ జిత్త ప్రసాదత్వ మార్జింపవలెను. “ అగ్నిసంగాద్యథాలోహ, మగ్నిత్వముపగచ్ఛతి. ఆత్మసంగాత్తథా గచ్ఛత్యాత్మతా మింద్రియాదికం. అగ్నిసంగమువలన లోహ మెటులయగ్నిభావమందునో, యటులనే యాత్మసంగము వలన నింద్రియములాత్మత్వమును బొందునని యభిప్రాయము వైరీతిగఁ జిత్తస్థైర్యమును లేని వానికి,

2\. 66. “ నాస్తి బుద్ధి రయుక్తస్య నచాయుక్తస్యభావనా॥
“ న చా భావయతశ్శాంతి రశాంతస్య కుత స్సుఖమ్॥

చిత్తస్థైర్యము లేనివానికి నాత్మస్వరూప జ్ఞానము కలుగదు. ఏలయన వానికి నాత్మస్వరూపచింతనమే పుట్టదు. ఆత్మస్వరూపచింతనము లేనివానికి ననర్థనివృత్తి సంభవింపదు. అనర్థనివృత్తి కానిదే సుఖము కలుగదని తాత్పర్యము. ముముక్షువులయి యుండు యతులకునైనను సమ్యక్ జ్ఞానములేక ముక్తి సిద్ధింపదనిన్ని, సమ్యక్ జ్ఞానము సమాధియోగములేక సిద్ధింపదనిన్ని, సమాధియోగమింద్రియనిగ్రహములేక చేకూరదనిన్ని, యింద్రియ నిగ్రహము రాగాది త్యాగము లేక సంభవింపదనిన్ని, కావున ముముక్షువు ప్రారంభమున రాగాదులను వదలి యింద్రియ నిగ్రహమొనర్చి సమాధి యోగమును సాధించి, సమ్యక్ జ్ఞాన మందవలెనన్ని, విదేహ ముక్తికి నిదియ ముఖ్యసాధనమనిన్ని, పైశ్లోకముల ఫలితార్థము. ఇఁక నింద్రియములనుండి కలుగు ననర్థము లేవనిన:—

2\. 67. “ ఇంద్రియణాం హి చరతాం యన్మనోను విధీయతే ।
“ త దస్య హరతి ప్రజ్ఞాం వాయు ర్నావ మివాం భసి ॥

2\. 68. “ తస్మా ద్యస్య మహాబాహో ని గృహీతాని సర్వశః ।
“ ఇంద్రియాణీంద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

ఉపరతేంద్రియుఁడుకాని వానికి సుఖములేదు. ఎందుకనఁగా ఇంద్రియములు విషయములందు వర్తించునపుడు వానిని వెంబడించి మానసమును బోనిచ్చి

నెయెడల, నావమనస్సు జలమునందుఁ బోవు నోడను పెద్దగాలి యెదిరించి హరించునట్లు, బుద్ధిని హరించి విషయాధీనతఁ జిక్కును. కావున విషయ ధ్యానాదులు విడిచి విషయము లింద్రియములందుఁ బ్రవేశింపనటులఁజూచి నిగ్రహించి యాత్మ విషయ బుద్ధిస్థిరముగ నిలుపవలెను.

2. 69. " యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
" యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః॥

అర్జునా! ఏవిషయము భూతకోటికిఁ గనరాని రాత్రిగనుండునో యా విషయము, సంయమికిఁ బగలుంబలె గనపడుచుండును. ఏవిషయము భూతకోటికిఁ బగలుంబోలె నగపడుచుండునో యా విషయము సంయమికి రాత్రింబోలె నగపడదు.

అనఁగా భూతకోటికి బ్రహ్మ మగపడదు. సంయమికి విషయము లగపడవు. సంయమి శబ్దమునకు సన్యాసియని యద్వైతుల యర్థము. ఇంద్రియ నిగ్రహమొనర్చిన కర్మయోగియని ద్వైతార్థము.

2. 70. " ఆపూర్యమాణ మచల ప్రతిష్ఠం సముద్ర మాపః ప్రవిశంతియద్వత్ ।
" తద్వత్కామాయం ప్రవిశంతి సర్వే సశాంతి మాప్నోతి నకామకామీ ॥

అనేకములైన నదులలోని యుదకములచేత సంపూర్ణముగ నిండింపఁబడినదైనప్పటికిని, హద్దుమీఱనట్టిన్ని స్థిరమైనట్టిన్ని, యునికిగల సముద్రమునందు వర్షోదకము లేవిధముగఁ బ్రవేశించి లీనమగునో యటులనే, సకలకోర్కెల చేతను, నిండినవాఁడును సుఖదుఃఖములువచ్చినను సంతోష వ్యసనములు పొందక సర్వకాలములందును సమభావము పొందియున్నవాఁడును నయిన బ్రహ్మనిష్ఠ సమస్తములగు కోర్కెలు లీనమగుచున్నవో అట్టి బ్రహ్మనిష్ఠుఁడుచిత్తశాంతి రూపమైన ముక్తినిఁ బొందుచున్నాఁడు కాని విషయాభిలాష కలవాఁడు చిత్తశాంతి రూపమైన ముక్తినిఁ బొందఁడు. విదేహముక్తుఁడు బ్రహ్మములో నైక్యమగుస్థితి నీశ్లోకమునఁజూపబడినది. ఈ శ్లోకమద్వైతులు బ్రహ్మైకత్వము స్థాపించుచున్నదని కొందఱు భాష్యకారులు పలికినారు.

2. 71. " విహాయ కామాన్ యస్సర్వాన్, పుమాంశ్చరతినిస్పృహః
" నిర్మమో నిరహంకార, స్స శాన్తి మధిగచ్ఛతిః.

లోకములో నేమానవుఁడు సకల విషయములను వదలి, విషయము లు కావలెనని యెడు తలంపు లేనివాఁడును నేవస్తువునందును నాదియని యెడు నభిప్రాయము లేనివాఁడును, గర్వము లేనివాఁడును, నయియుండునో యట్టివాఁడు సకలదుఃఖనివృత్తిరూపమైన మోక్షమును బొందునని యభిప్రాయము.

ఈ శ్లోకములోను తత్వమసియను వాక్యములోని " త్వం " పదార్థ విషయము బోధింపఁ బడినదని మధుసూదన సరస్వతులవారి యాశయము.

2. 72. " ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి ।
" స్థిత్వా స్యామన్త కాలేపి బ్రహ్మ నిర్వాణ మృచ్ఛతి ॥

బ్రహ్మ నిర్వాణార్థము బ్రహ్మములో నైక్యమని యద్వైతుల వాదము. ద్వైతులా శబ్దము బ్రహ్మమునకు విశేషణమనిన్ని, జీవి నిశ్చల రూపమైన బ్రహ్మస్థళమును జేరుననిన్ని యర్థము చేయుచున్నారు. నిర్వాణ శబ్దము నన్వయించుటలో ద్వైతులు విశేషకష్టపడినారుగాని తృప్తికరముగ లేదు. నిర్వాణమనఁగ, నాకారము లేనట్టి యని యర్థము చేసినారు. మీ మతమురీతిగఁ బరమాత్మకు నంగాంగములు గల రూపమున్నదియే యని ప్రశ్నించినచో నారూపము విరించి బ్రహ్మ మొదలగు వారికిఁ గల రూపము కాదని వాదించినారు. ఈ విషయమున శ్రీ మధ్వాచార్యుల వారు తాత్పర్యనిర్ణయములో విశేషముగ వ్రాసినారఁట. దానినిఁ జూడక యే యభిప్రాయ మిచ్చుటకునురాదు.

అర్జునా! నేనిదివఱకుఁ జెప్పఁబడిన నిష్ఠయంతయును బ్రహ్మవిషయమైనది. ఇట్టి బ్రహ్మనిష్ఠను బొందినవాఁడు మోహమునుఁ జెందఁడు. ఈ బ్రహ్మనిష్ఠను ముసలితనమునం దవలంబించి నప్పటికిని దప్పక మోక్షము గలుగును. బ్రహ్మనిష్ఠయనఁగా సర్వ కర్మములు సన్న్యసించి బ్రహ్మరూపుఁడై యుండుటయని యర్థము. సర్వ కర్మములను సన్న్యసించిన సన్న్యాసీ మోహమందఁడు. గృహస్థుఁ డగువాఁడు ధనము మొదలగునవి నశించిపోవుటవలన తఱుచుగా మోహమును బొందును. అన్ని విషయములలోను జిత్త విక్షేపము కలవాఁడయి పరమార్థ వివేకము లేనివాఁడగును. ముక్తియన జీవ బ్రహ్మైక్య జ్ఞానమునందుట. ఈ యుపేయమగు జ్ఞాననిష్ఠను బొందుటకు నుపాయము కర్మనిష్ఠ. పై రెండుసాధనములీ యధ్యాయమున బోధింపఁ బడినవి.

పై శ్లోకమున " అర్జునా! ఇదియే బ్రాహ్మీస్థితి " యని పలుకఁ బడినది.

ఈ బ్రాహ్మీస్థితి యెట్టిదనునది తెలిసికొనుటకు, నలుబది యెనిమిదవ శ్లోకమునుండి డెబ్బది యొకటవ శ్లోకము వఱకును గల యిరువది నాలుగు శ్లోకార్థములు చక్కగఁ బఠించి మననము చేసినచోఁ దెలియనగును. స్వాధీనేంద్రియుఁడయి మనో నైర్మల్యము నంది సమత్వబుద్ధి యోగము కుదిరి, యంతర్ముఖియయి, యాత్మావలోకనానంద మున నుండువాఁడు బ్రాహ్మీస్థితి యందిన వాఁడని యర్థమగుచున్నది. ఇట్టి దశ నందు ప్రయత్నము మానవుఁడు తన యంత్యకాల సమీపముననైనను బ్రయత్నింపనగును. స్థితప్రజ్ఞావస్థలోఁగాని బ్రాహ్మీస్థితిలోఁగాని సంఘమువదలి సన్న్యాసియై యడవిఁ జేరవలెనని యీ యధ్యాయములో నెచటను భగవంతుఁ డుపదేశించినట్లగపడ లేదు. ఆహారాదులు వదలి నవిసి విషయాదులను గ్రహింపఁజేయవలెనని సైతము పలుకబడలేదు. దేహమును నారోగ్యముగ నుంచికొని, స్వార్థైకపరుఁడవుగాక, నీతి ప్రవర్తకుఁడవయి, సంఘాభివృద్ధికిఁగాను నిష్కామ ధర్మ కర్మాచరణుండవయి బ్రాహ్మీస్థితినందఁ బ్రయత్నింపుమని భగవంతుఁడు బోధించెను. భగవంతుని గీతోపదేశ ముఖ్యవిషయము కర్మాచరణమువల్లనే జ్ఞానమార్జించి మోక్షమందవలెనని యుండు నుగాని ప్రపంచ సాంఘిక కర్మములు వదల వలెనని యుండదు. భగవంతుని యుద్దేశ్య మట్టిదయి యుండినచో యర్థమొనర్చి శాత్రవ సంహారమునకు నుపక్రమింపుమని బోధించుచుండలేదు.

సభ్యులారా! అర్జునుఁడు స్వజన హింస యొనర్పఁజాలక, వ్యామోహ చిత్తుఁడయి శోకించి యుద్ధమువలదని మానికొనెను. భగవంతుఁడదికని, తానొనర్పఁబూనిన ధర్మసంస్థాపనకర్మమునకు నర్జునుఁడు సాధనముగ నుండవలెనని యెంచెను. కావున నర్జునునకుఁ బ్రారంభమున సాంఖ్య యోగమును దెలుపుచు నాత్మకు నిత్యత్వము నమృతత్వము, నచలత్వమును నిరూపించి దేహమునకు నాత్మకునుగల భేద మెఱుకపఱచెను. ఇటు సాంఖ్య బోధనచే నర్జునుని శోకమునుమాన్చి ప్రతిమానవుఁడును మోక్ష మందనుగలసాధనల క్రమ మీయధ్యాయమున సంగ్రహముగఁ దెలుపుచు నట్టి సాధనలవివరము ముందొక్కొక్క విషయ మొకయధ్యాయముగఁ బలికినాడు. అది యెటులయినది ముందు మన మెఱుంగఁగలము.

27105
2.3.73